ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 182 పేజీలు: 10+4 వెల: 6.50




ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం

మనూ, సరబ్ జోడీకి కాంస్యం



## వయనాడులో ప్రకృతి విలయం

# 120 మందిపైగా వరద సమాధి

అటు కుండపోత.. ఇటు విరిగిపడిన కొండ చరియలు

నిశిరాత్రిలో ఏం జరుగుతుందో అర్థం కాని భయంకర పరిస్థితి

వందలాది ఇళ్లు నేలమట్టం

శిథిలాల కింద కొన్ని డజన్ల మంది

ఇంకా ఆచూకీ తెలియని వారు 600 మంది

వరదల్లో కొట్టుకుపోయిన టీ, కాఫీ తోటల కార్మికులు

సహాయక చర్యల్లో నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

రాష్ట్రపతి, ప్రధాని, పలు రాష్ట్రాల సిఎంల దిగ్భ్రాంతి

**వాయనాడు, జులై 30:** పచ్చని కనుమలతో కళకళలాడే కేరళ కకా వికలం అయింది. తేయాకు, రబ్బరుతోటలతో పాటుయాలకులు ఎక్కువగా పండించే రాష్ట్రంలో కురిసిన అతిభారీ వర్షాలు ఇపుడు జనజీవనాన్ని స్తంభింపచేసాయి. వందకుపైగా దినసరి కూలీనాలీ కుటుంబాలను ఛిద్రంచేసాయి. వాయనాడు జిల్లాలోనిమెప్పాడి, ముండకై, చురల్‌మలప్రాంతాల్లో హటాత్తుగా కొండచరియలు విరిగిపడటంతో దిగువభాగంలో ఉన్న ఇళ్లన్నీ నేలమట్టం అయ్యాయి. దీనికితోడు కురుస్తున్న భారీ వర్షాలకు భారీ వరదలు సంభవించడంతోప్రాణనష్టం అధికంగా ఉంది. వరదనీటిలో కొట్టుకుపోయిన మృతదేహాల ఆచూకీని గుర్తించేందుకు వైమానిక, నావికా, సైనిక దళాల సిబ్బంది రంగంలోకి దిగారు. మరోపక్క స్థానిక ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అదేపనిలో నిమగ్నంఅయ్యాయి. >>2



మంగళవారం శ్రీశైలం పదిగేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## శ్రీశైలం 10 గేట్లు ఎత్తివేత

భారీ వరదతో సాగర్‌వైపు దూసుకుపోతున్న కృష్ణమ్మ

పొంగిపొర్లుతున్న జూరాల, తుంగభద్ర

**శ్రీశైలంప్రాజెక్టు,జులై30,ప్రభాతవార్త:**శ్రీశైల మల్లన్న శీగన గంగమ్మ తల్లి ఎగిసి పడుతుంది. జలప్రవాహం బిరబిర తిరుగూతు రిజర్వాయర్‌కు చేరుతుంది. లక్షాలాది క్యూసెక్కుల నీరు పరుగు పరుగున జలసవ్వడి చేసుకుంటూ సాగివస్తుంది. ఎగువ జలాశయాలు నిండుకుండలను తలపించడంతో ఎగువన ఉన్నా జూరాల, తుంగభద్రలు పొంగిపొర్లాయి. ఈక్రమంలోనే నీటి ప్రవాహం పెరగడంతో శ్రీశైలం డ్యాంకు నీటిని విడుదల చేసారు. అత్యదిక క్యూసెక్కుల నీరు జలశయంకు వచ్చిచేరడంతో ఇంజనీర్లు ఎట్టకేలకు రెడియల్ క్రస్ట్‌గేట్లను సోమవారంనాడు తేరచి నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరిగింది. శ్రీశైలం డ్యాం నుండి గంగమ్మ ఉప్పొంగతూ యాత్రికులను కట్టిపడేస్తుంది. కదలిపోతున్న జల దారాలతో రిజర్వాయర్ పరిసర ప్రాంతాలన్ని వర్షపు జల్లుతో తడిసి ముద్దవతున్నాయి. ఈ సుందర దృశ్యం చూసేందుకు యాత్రికులు శ్రీశైలండ్యాం వద్దకు తరలివస్తున్నారు. వడివడిగా >>2

## గిరిజన సంక్షేమమే సర్కార్ లక్ష్యం



మంగళవారం గిరిజన,మహిళ సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

వారి ప్రాంతాల్లో డోలి మోతలు ఇక వినిపించకూడదు..

గిరిజన గర్భిణులకు వసతి గృహాలు

విద్య, వైద్యసదుపాయాలు పెంచుతాం

గిరిజన, మహిళాసంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనులను సామాన్య జీవనానికి దూరంగా ఉంచే పరిస్థితులు ఇక ముందు రాష్ట్రంలో ఉండవని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. గిరిజనుల సంక్షేమానికి నిర్దేశించిన ప్రతి సంక్షేమ పథకం అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు కనిపించకూడదన్నారు. వారి అత్యంత అందుబాటులో వైద్య, ఆరోగ్య వ్యవస్థలు అందుబాటులో ఉంచుతామన్నారు. గిరిజన, మహిళా సంక్షేమ శాఖలపై సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజనులకు విద్యా. వైద్యం., సంక్షేమ పథకాలు అందించడంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయన్నారు. అవసరమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలు లేకుండా చూడాలన్నారు. నిండు గర్భిణీలను ఆస్పత్రులు తీసుకుని వెళ్ళాలంటే తగిన రవాణా లేని దుస్థితుల్లో డోలీలపై మోసుకుని తీసుకుని వచ్చే పరిస్థితులున్నాయి. ఇక అవి ఉండవన్నారు. నెలలు నిండిన గర్భిణీల కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన గర్భిణీల వసతి గృహలు మళ్ళీ ప్రారంభించాలన్నారు. తద్వారా గిరిజన మహిళలకు మేలు జరుగుతుందని చంద్రబాబు చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి ,అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి, టెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేసారని అన్నారు. అలాగే గిరిజనులకు వైద్యం కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్స్‌లను కుడా లేకుండా చేసారని పేర్కొన్నారు. అరకు కాఫీ అమ్మకాలు, మార్కెటింగ్‌పై సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాడు అరకు కాఫీని ప్రమోట్ చేసేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. తరువాత వచ్చిన ప్రభుత్వం అరకు కాఫీతో పాటు గిరిజనుల ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టి పెట్ట లేదన్నారు. ఈ విషయంలో సమగ్రమైన మార్పులు రావాలని గిరిజన ఉత్పత్తులకు జాతీయ. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు. దాన్ని ఉపయోగించుకుంటే గిరిజను జీవితాల్లో మార్పులు తేవచ్చునన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. తేనే, హర్టికల్చర్, కాఫీని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. గంజాయి అనేది గిరిజన ప్రాంతాలల్లో ఎక్కడా కనిపించకుండా చూడాలనది సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ట్రైకార్, జీసీసీ, ఐటిడిఎలు పూర్తిగా యాక్టివేట్ కావాలని సీఎం చంద్రబాబు >>2



జగన్ పిటిషన్‌పై

## విచారణ 3 వారాలు వాయిదా

ప్రతిపక్ష హోదా కేసు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కోసం ఎ ైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌ను కోరినట్లు జగన్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ మేరకు వివరాలు ఇవ్వాలని స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీ అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 175 స్ధానాలకు జరిగిన ఎన్నికల్లో 11 ఎంఎల్ఏలు వైకాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. మిగిలిన 164 స్ధానాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్ధులు గెలుపొందారు. మొత్తం అభ్యర్ధుల్లో 10శాతం స్ధానాలు సంపాదించుకున్న వారికి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తోందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. స్పీకరుసైతం ఇదే విషయాన్ని స్పష్టం చేసారు. చట్టసభల నిబంధనలను అనుసరించి వైకాంగ్రెస్‌కు ఫ్లోర్‌లీడరు అవకాశం లభిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ వైకాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ కేసును విచారించిన హైకోర్టు తదుపరి విచారణను >>2

## గంజాయిపై గట్టి నిఘా

అక్రమ రవాణా అరికట్టడానికి సిసి కెమెరాల ఏర్పాటు

ఐదు జిల్లాల్లో నియంత్రణకు చర్యలు

జిల్లా ఎస్పీలతో సమీక్ష జరిపిన హోంమంత్రి అనిత

గంజాయి వివరాలు చెప్తే బహుమతి ఇస్తాం: మంత్రి




మంగళవారం విశాఖలో జిల్లా ఎస్పీలతో సమీక్ష జరిపిన హోంమంత్రి అనిత

**విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త:** ఎక్కడ ఏం జరిగినా దాని వెనుక గంజాయి ఉందని ఎజెన్సీలో గంజా పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టాం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళవారం విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మీడియాతో మాట్లాడుతూ విశాఖ నుంచి అన్ని జిల్లా ఎస్పీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గంజాయి నివారణ మీద సమీక్ష నిర్వహించారు. గంజాయి నివారణకు అనేక చర్యలు తీసుకున్నామని వివరించారు. పోలీసు సంక్షేమం మీద సమీక్ష నిర్వహించారు. పోలీసు విభాగం ఇన్వెస్టిగేషన్ టూల్ లేవు ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉంటుందని తెలిపారు. ఈ ఐదు జిల్లాలో గంజా నియంత్రణకు కృషి చేస్తున్నాం అని , ఏజెన్సిలో గంజా పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టామని దానివలన కొంత క్రైమ్ రేటును తగ్గించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు రేపు జరుగుతున్న క్రైమ్‌లో గంజాయి ప్రధాన పాత్ర పోషిస్టున్నాదని తెలిపారు. గంజా నివారణ పై మంత్రి, గిరిజన శాఖమంత్రి, అబ్కారీ మంత్రి కలిసి ఈ ఉపసంఘం పని చేస్తుందన్నారు. గంజా వివరాలు ఇస్టే వారికి బహుమతి కూడా ఇస్తాం అని ప్రకటించాము అని తెలిపారు. అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం, మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం చాలా సీరియస్ గా అమలు అవుతోందన్నారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలు గుర్తించి వాటిని మీద పోలీసు దృష్టిపెట్టారు అన్నారు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి డ్రగ్స్ సేవించిన వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు లేవు అని తెలిపారు. గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్ధ నిర్వీర్యం చేశారని అన్నారు. ఐదేళ్లలో ఆధునాతన పరికరాలు వాహనాలు నిర్వహణ లేదు అని అన్నారు. పోలీసు వ్యవస్థ మళ్ళీ పటిష్టంగా పని చేస్తున్నారని వివరించారు. సోషల్ మీడియాలో హోంశాఖ మీద , హోం మంత్రి నాపై బురద జల్లు కార్యక్రమం చేపట్టారని ఆవేదన వ్యక్తం >>2

## ఓటాన్ అకౌంట్‌పై ఆర్డినెన్స్ జారీ

రూ.1.30లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు

ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు, రోడ్లు మరమ్మతులకు రూ.1100కోట్లు

40 విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లు ఆమోదం వచ్చే విధంగా ఆర్డినెన్స్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను మంగళవారం రాత్రి జారీ చేసింది. సీఎం చంద్రబాబు నాయుడు అన్‌లైన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆర్ధిక మంత్రి పయ్యావుల కేశవ్‌ప్రతిపాదించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం మంత్రులను ఆమోదం తీసుకుంది. సుమారు రూ.1.30లక్షల కోట్ల మేర ప్రతిపాదనతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆర్డినెన్స్‌కు జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం నాలుగునెలల కాలపరిమితి శాసనసభలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్టుకు ఈ నెల31(రేపటికి) ముగియనుండటంతో ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్సు జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం ఏపీ గవర్నర్ జస్టిస్‌అబ్దుల్ నశీర్‌కు పంపుతుంది. బహుశా ఈ రాత్రికే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు రాష్ట్ర గవర్నర్ ఆమోదం లభించే అవకాశం ఉంది. రాష్ట్ర చరిత్రలో ఒకే ఏడాది వరుసగా రెండు పర్యా >>2



ప్రజల సమస్యలు స్వయంగా వింటున్న పవన్

## డిప్యూటీ సిఎం పవన్ బిజీ,బిజీ

ప్రజాసమస్యల పరిష్కారంలో తలమునకలు

**విజయవాడ,,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీజీబీజీగా ఉంటున్నారు. ఆయనకు సమస్యలు చెప్పుకొనేందుకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన బాధితులను స్వయంగా కలిసి వారి బాధలు వినిపించారు. వైసీపీ నాయకుల కబ్జాలు, గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ఒప్పంద ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ పవన్ కళ్యాణ్ కి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యల సత్వర పరిష్కారానికి సం బంధిత విభాగాల అధికారులతో మాట్లాడుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి. కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐదుగురు స్టాఫ్ నర్సులను నియమించేలా చూడాలని కోరారు. కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించడంతో పాటు పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకులు తన తండ్రికి చెందిన ఎకరన్నర >>2


వయనాడ్‌లో ప్రకృతి విలయానికి ఒరిగిపోయిన భవనాలు


వయనాడ్‌లో మృతదేహాలను తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

# 120 మందిపైగా వరద సమాధి

>> ఇప్పటివరకూ 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ అధికారికంగా ప్రకటించింది. తొలిసారిగా అర్ధరాత్రి దాటాక ఒంటిగంట ప్రాంతంలోముండకై ప్రాంతంలో కొండచరియలు విరిగి పడ్డాయి. సమాచారం అందుకున్న సహాయ సిబ్బంది వెంటనే అక్కడకువెళ్లి బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూలువద్దకు సహాయ శిబిరానికి తరలించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఈస్కూలు సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి, దీనితో ఈశిబిరంతో పాటు పరిసరాల ఇళ్లు, దుకాణాలు కూడా భారీ వర్షాలకు బుర దనీటిలో కొట్టుకునిపోయాయి. ఇళ్లు నేలమట్టం కావడం తోపాటు అనేక వాహనాలు కొట్టుకునిపోయాయి. చురల్ మలలో కొంతభాగం తుడిచిపెట్టుకునిపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఇదిలా ఉంటే ముండకైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచ రియలు విరిగిపడ్డాయి. దీనితో వరదలు, సంబంధిత బురదలో వందలమొది కొట్టుకునిపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయ బృందాలు గాలిస్తున్నాయి. డ్రోన్లు, జాగి లాలతో అన్వేషణ సాగిస్తున్నారు. ఒకేరోజు అర్ధరాత్రి, తెల్ల వారుఝామున రెండుసార్లు విరిగిపడటంతో 400కుపైగా కుటుంబాలపై ఈ ప్రభావం పడింది. చాలామంది ఆచూకీ తెలి యడంలేదు. విపత్తుపై ఇంకా పూర్తి అంచనాకు రాలేమని అధికారులు చెపుతున్నారు. ఒక వంతెన కూలిపోవడంతో అత్తమల, చురల్‌మలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆగ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

**వరదల్లో 600 వలసకార్మికులెక్కడ?**

కేరళలోని కొండప్రాంతాల్లో సాగుచేసే తేయాకు, కాఫీ తోటల్లో పనులకోసం పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాలనుంచి ఎక్కువమంది కార్మికులు పనులకోసం వచ్చి ఇక్కడే స్థిరనివాసాలు ఏర్పాటుచేసుకుని జీవిస్తారు. స్థానిక హారిసన్ మలయాళీ ప్లాంటేషన్‌లో పనిచేయడానికి 600 మంది కార్మికులు వచ్చారు. వీరంతా ముండకై ప్రాంతంలోనే ఉంటున్నారు. కంపెనీ జనరల్‌మేనేజర్ బెనిల్‌జోన్స్ మాట్లాడుతూ మా కార్మికులతో ఇప్పటివరకూ సంప్రదించలేక పోయామని దీనికితోడు మొబైల్‌ఫోన్ నెట్‌వర్క్‌లు కూడా పనిచేయడంలేదని ఆందోలన వ్యక్తంచేసారు. ఈప్రాంతంలోని నాలుగు వీధుల్లో 65 కుటుంబాలు నివాసం ఉంటాయని, వీటిపైనే కొండచరియలు విరిగిపడ్డాయని స్థానికులు చెపుతున్నారు. ఆ మొత్తం ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ఈప్రాంతంలో మొబైల్‌నెట్‌వర్క్ కూడా పనిచేయకపోవడంతో వారిఆచూకీ కష్టం అవుతున్నట్లు చెపుతున్నారు. అలాగే వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో చాలా మృతదేహాలు మలప్పురం చలియార్‌నదిలో తేలియాడుతూ వస్తున్నట్లు స్థానికులు చెప్పారు. సంఘటన ప్రాంతానికి కొద్దిదూరంలో 11 మృతదేహాలను స్వాధీనంచేసుకున్నారు. వీరిలో ఒక మూడేళ్ల నేపాలి పాప కూడా ఉండటం అందరినీ కలిచివేసింది. అలాగే అటవీప్రాం తంలోకి ఐదు మృతదేహాలు కొట్టుకువచ్చాయి. ముండకై ప్రాంతంలో ఊహించిన పరిస్థితికంటే మరింత భయానకంగా ఉందని ఎమ్మెల్యేలు ఐసి బాలకృష్ణన్, టి.సిద్ధిఖీలు తెలిపారు.


బాధితులను తరలిస్తున్న సైనికుడు


సహాయక చర్యల్లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్


సహాయక చర్యల్లో ఆర్మీ జవాన్లు

## 3 వారాలు వాయిదా

>> మూడు వారాలకు వాయిదావేసింది.

**విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి హైకోర్టులో చుక్కెదురు:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో నిర్మించిన కాంక్రీట్ ప్రహరీ కూల్చివేత విషయంలో స్టేటస్‌కో ఇవ్వాలని నేహా హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన కోర్టు ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. అక్కడి నిర్మాణాలను నిలుపుదల చేస్తూ, అక్రమ కట్టాడాలపై చర్యలు తీసుకోవాలంటూ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులు అమలులో ఉన్నంత కాలం తాము మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమరి జస్టిస్.బి.కృష్ణమోహన్ నేతృత్వంలోని ఏక సభ్య ధర్మాసనం తెల్చి చెప్పింది.,గత ఉత్తర్వుల సవరణ కోసం అభ్యర్ధన చేసుకోవచ్చని సూచించింది. నేహరెడ్డి వ్యాజ్యంలో విశాఖ జనసేన కార్పోరేటర్ మూర్తి యాదవ్ ప్రతివాదిగా చేరేందుకు అనుమతి నిచ్చిన న్యాయస్థానం కౌంటన్ దాఖలుకు ఆదే శిస్తూ విచారణను వారం రోజులు వాయిదా వేసింది.



మంగళవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో యుఎస్ కాన్సల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ భేటీ దృశ్యం

## డి.సిఎం పవన్ తో యుఎస్ కాన్సల్ జనరల్ భేటీ

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో యూ.ఎస్. కాన్సల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందున అభినందనలు తెలియచేసి జ్ఞాపిక అందచేశారు. మంగళవారం ఉదయం మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెన్నిఫర్ లార్సన్‌నీ, ఆమె బృందాన్ని పవన్ కళ్యాణ్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన ప్రభుత్వ పాలన ఉందని, పెట్టుబడులను ప్రోత్సహించే సానుకూల దృక్పథం తమ ప్రభుత్వంలో ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారని, వారి ప్రతిభకు తగిన అవకాశాలు అందించడంలోనూ, ఉన్నత విద్యకు అమెరికా వెళ్లేవారికీ తగిన సహకారం, మార్గనిర్దేశనం అందించాలని కోరారు. పర్యావరణహితమైన కార్యక్రమాలకు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో యూ.ఎస్, కాన్సల్ పొలిటికల్, ఎకనామిక్స్ విభాగం చీఫ్ ఫ్రాంక్ టాలుటో, ఆ విభాగం ప్రతినిధులు మాలి కారే, సీబప్రసాద్ త్రిపాఠి పాల్గొన్నారు.

## ఓటాన్ అకౌంట్‌పై ఆర్డినెన్స్ జారీ

>> యాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించడం ఇదే ప్రథమం. నాలుగునెలల కాలానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సులో సుమారు 1.30లక్షల కోట్లు ప్రతిపాదనలు చేసారు. 40 విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లుకు ఆమోదం వచ్చే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జీవో జారీ చేసింది. అన్న క్యాంటీన్ల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తులు సహా కొన్ని అత్యావసర విభాగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు. రోడ్ల మరమ్మత్తులకు రూ.1100కోట్లు మేర ఖర్చు అవవుతుందని అధికారులు అంచనా వేసారు. ఆగస్టు 15 ఉంచి అన్నా క్యాంటీన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. కొన్ని కీలక పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లుకు నిధులు కేటాయించినట్లు సమాచారం. ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో రెండు నెలలు సమయం పడుతుందని ప్రభుత్వం భావి స్తోంది. అందువలన సెప్టెంబరులో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.

## డిప్యూటీ సిఎం పవన్ బిజీ,బిజీ

>>భూమిని కబ్జా చేయడంతో పాటు సగానికి పైగా అమ్మేసి సొమ్ము చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం భావరాజుపాలెం కు చెందిన కృష్ణవేణి అనే మహిళ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ భూమి తమకు వచ్చేలా న్యాయం చేయాలని కోరారు. తమ కుమారుడిని తన స్నేహితులే హత్య చేసి రోడ్డు మీద పడేశారని అయితే పోలీసులు దానిని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి క్లోజ్ చేశారని చోడవరానికి చెందిన శ్రీమతి సోమాదుల కృప అనే మహిళ తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేలా పోలీసులను ఆదేశించాలని పవన కళ్యాణ్‌ని కోరింది. విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన పలువురు మహిళలు తమకు సొంత ఇల్లు లేదని, రేషన్ కార్డు లేదని, ఒంటరి మహిళ పెన్షన్ రావడం లేదని శ్రీ పవన్ కళ్యాణ్ ని విన్నవించుకున్నారు. అంతకు ముందు విజయవాడలోని క్యాంపు కార్యాలయం దగ్గరా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలకు చెందిన శ్రీమతి నిమ్మగడ్డ అనురాధ అనే మహిళ స్థానిక పంచాయతీలోని అవకతవకలపై ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని అందించారు. సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను వివరించారు.

## గిరిజన సంక్షేమమే సర్కార్ లక్ష్యం

>> అన్నారు. ఈ సంస్థల కార్యకలపాల వేగం పెంచాలని సూచించారు. వచ్చే నెలల్లో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం గిరిజనుల కోసం అమలు చేసే సథకాలపై కసరత్తు చేసి, రాష్ట్రానికి నిధులు సాధించే ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశిం చారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములు ఆయా సంటలకు వస్తున్న ఆదాయం, అలాగే గిరిజన ఉత్పత్తుల ఇతర పనుల ద్వారా తలసరి ఆదాయంపై సమగ్ర వివరాలతో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. గిరిజన ప్రాంతాల నుంచి గంజాయి ఉత్పత్తిని, రవాణాను నియంత్రించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఉత్పత్తిదారులను, రవాణాదారులను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహస్యంగా కొందరు చేస్తున్న గంజాయిపంట సాగు ఉత్పత్తిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. టాస్క్‌ఫోర్సు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గంజాయిని పూర్తిగా నిర్మూలించాలన్నారు. గిరిజన ప్రాంతాల మహిళలకు, శిశువులకు పోషకాహారం కచ్చితంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మెరుగుపర్చడంతో పాటుగా, విద్యాసంస్థల పనితీరును మెరుగుపర్చాలన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలన్నారు. గిరిజనుల సంక్షేమానికి తాము అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడా వారి సంక్షేమం విషయంలో అలసత్వం చోటు చేసుకుంటే సహించమన్నారు. వారికి విద్యా, వైద్యం, ఆరోగ్యం విషయంలో నిర్దేశిత కార్యక్రమాలన్ని పకడ్బందిగా జరగాలన్నారు. మహిళా సంక్షేమ కార్యక్రమాలను ఒక నిర్దిష్ట ప్రణాళికతో అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా గర్భిణీలకు పోషకాహారం, మహిళల్లో కీలకంగా గమనించిన రక్తహీనత ఇతర సమస్యలను పరిష్కరించే దిశలో చర్యలుండాలన్నారు. ఎక్కడా ఆయా సంక్షేమ పథకాల విష యంలో రాజీ జరగకూడదన్నారు. గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తదితరులు ఈ సమీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంజాయిపై గట్టి నిఘా

>> చేశారు. మా ప్రభుత్వం వచ్చాక శాఖ పని తీరు మీద గత ఐదేళ్ల ప్రభుత్వ విఫల విధానం మీద నేను మాట్లాడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పోలీసులకు సం క్షేమం పై దృష్టి పెట్టాం అని , పోలీసు అంటే భయం కాదు పోలీసు అంటే భద్రత అని భరోసా రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మా కూటమి ప్రభుత్వ నేర నియంత్రణ చేస్తుందని, మహిళా భద్రత మీద మరింత పట ిష్టంగా పనిచేస్తున్నాం అని అన్నారు. తిరిగి మళ్ళీ గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందని వివరించారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తాం, గత ప్రభుత్వంలో సరేండర్ లీవ్లు ఇవ్వకుండా చేశారని ఆక్షేపిం చారు. మా కూటమి ప్రభుత్వంలో సరెండర్ లీవ్లు నిధులిస్తాం అని అన్నారు. చివరికి ఎన్నిక సమయంలో పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకునే సంప్రదాయాన్ని అలవరుచుకున్నాం అని అన్నారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం మన రాష్ట్రమే నని తెలిపారు. వైకాపా ప్రభుత్వం హాయంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టంలేక కట్టడం మానేశారని అన్నారు. సోషల్ మీడియాపై దృష్టి పెడతాం అని తెలిపారు. ఢీల్లీలో ప్రతిపక్ష నేతను దాడి జరిగిన 36మంది పేర్లు అడిగితే పారి పోయారని వివరించారు. వైకాపా ప్రభుత్వ హయంలో రఘురామకృష్ణరాజు మీదు గౌతు శిరీష మీద రాజద్రోహం కేసులు పెట్టారని గుర్తుచేశారు. ఇప్పటికి ఇంత తప్పులు మాట్లాడుతున్న ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రజలే నిర్ణయించాలని కోరారు.

## శ్రీశైలం పది గేట్లు ఎత్తివేత

>> నాగార్జునుని చెంతకు తరలి వెళ్తు సందర్శకులను చిరుజల్లులతో పలరిస్తుంది. సోమవారంనాడు ఇంజనీర్లు మూడు గేట్లను తేరచి నీటిని విడుదల చేయడం జరిగితే అదికాస్త మంగళవారం రోజుకు ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద నీరు మరింత పోటేత్తడంతో జలశయం అధికారుల క్రస్ట్‌గేట్ల సంఖ్యా ను పెంచి నీటిని దిగువకు సాగనంపుతున్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి ఒక్కొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,91,387 క్యూసెక్కుల నీరు, రెండు విధ్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 60,999 క్యూసేక్కుల నీరు మొత్తం 2,52,386 క్యూసేక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎగువ పరివాహ ప్రాంతమైన జూరాల గేట్ల ద్వారా 2,61,543 క్యూస్యేక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి గుండా 19,653 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 1,07,246 క్యూసేక్కుల నీరు, మొత్తం శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా 3,88,460 క్యూసేక్కుల నీరు వచ్చిచేరుతుంది. కాగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు డ్యాం నీటిమట్టం 883.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 207.4103 టియంసిలుగా నమొదు అయింది. లక్షాలాది క్యూసేక్కుల నీరు జలశయంకు వచ్చిచేరుతుండడంతో ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేస్తు డ్యాం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతున్నారు. డ్యాంకు వస్తున్న ఇన్‌ఫ్లో 3,88,460 క్యూసేక్కుల నీరు ఉండగా, నీటి విడుదల 2,52,386 క్యూసేక్కుల నీరు విడుదల అవుతుంది.

### వారం - వర్జ్యం

తేది : 31-07-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి మ.3.56
రోహిణి ఉ.10.12
వర్జ్యం మ.3.50-5.27
దు.ఉ.11.56-12.48
శుభసమయం : ఉ.9.15-9.50,
సా.5.40-6.10
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**వృషభం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆస్థి తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** కొత్త మిత్రుల పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. రుణాలు తీరుస్తారు.

**కన్య :** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు.

**తుల :** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 236629
2nd Prize Rs.7000/- 96766
3rd Prize Rs.3500/-
08080 38731 52774 63691 74771
78907 81870 83179 89102 89275
4th Prize Rs.200/-
0076 0104 0602 1406 2427
3684 3736 4243 6028 6112
5th Prize Rs.100/-
0721 1701 3170 4852 6130
6206 6624 7586 7655 8473
6th Prize Rs.50/-
0091 1812 3164 4529 5771 7756
0264 1868 3425 4571 5924 7982
0578 2064 3567 4720 5971 8114
0581 2069 3739 4812 5979 8260
0596 2209 3771 5025 6105 8354
0633 2342 3826 5046 6261 8550
0697 2518 3854 5050 6314 8716
0714 2563 3948 5199 6908 8800
0753 2588 3961 5255 6933 8842
0775 2825 4002 5263 6958 8850
0897 2846 4042 5300 6974 9074
0955 3061 4187 5328 7168 9453
1005 3079 4203 5443 7257 9704
1006 3081 4229 5555 7293 9799
1026 3082 4277 5600 7316 9864
1282 3098 4394 5686 7391
1567 3129 4465 5760 7581

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 529734
2nd Prize Rs.7000/- 31531
3rd Prize Rs.3500/-
01999 04291 27328 34341 41225
42713 57728 61222 63662 95740
4th Prize Rs.200/-
2039 2451 3032 3974 4218
4495 4511 7891 8419 8629
5th Prize Rs.100/-
0550 1204 1636 1952 2777
3826 4275 8258 8507 9697
6th Prize Rs.50/-
0346 1880 3614 5436 7389 8608
0489 2078 3628 5598 7465 8639
0536 2198 3629 5697 7467 8826
0543 2215 3733 5836 7502 8855
0545 2385 3762 6233 7534 8929
0615 2543 3983 6261 7578 8967
0718 2804 4015 6314 7589 9023
0762 2856 4582 6483 7621 9115
0794 2863 4598 6660 7797 9472
0843 2873 4680 6715 7841 9550
0888 2910 4682 6758 7886 9706
1021 2988 5031 7063 8000 9732
1211 3084 5105 7068 8299 9805
1612 3178 5188 7095 8312 9873
1666 3180 5239 7131 8322 9922
1677 3221 5263 7292 8498
1702 3423 5355 7350 8560

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 547796
2nd Prize Rs.7000/- 03841
3rd Prize Rs.3500/-
04974 07684 11582 24248 24707
45978 49229 81060 83915 98321
4th Prize Rs.200/-
1558 2347 4489 4915 5938
6307 6871 7240 9170 9290
5th Prize Rs.100/-
0123 1016 1488 3041 3294
5949 6895 7794 8167 8623
6th Prize Rs.50/-
0168 1838 4056 5955 7234 8331
0252 1890 4264 5979 7293 8407
0315 2278 4295 6076 7409 8593
0343 2468 4416 6270 7416 8661
0501 2514 4614 6278 7419 8869
0658 2518 4622 6342 7467 8930
0671 2552 4982 6369 7470 8947
0676 2660 5111 6508 7495 8952
1412 2665 5128 6523 7668 9416
1428 2756 5304 6716 7702 9527
1429 2928 5375 6746 7823 9534
1530 3196 5385 6818 7866 9578
1597 3586 5506 6848 8074 9631
1605 3651 5522 6890 8114 9741
1725 3786 5587 6964 8119 9966
1775 3810 5735 6968 8134
1786 4031 5770 7130 8327

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 869233
2nd Prize Rs.7000/- 86980
3rd Prize Rs.3500/-
09330 34550 34618 46183 50244
66209 67019 91812 93342 96606
4th Prize Rs.200/-
1439 2311 2331 4736 7022
8269 8777 9318 9426 9982
5th Prize Rs.100/-
1076 5007 5833 7112 7411
7533 7681 7747 8877 9322
6th Prize Rs.50/-
0133 1626 3774 5242 7408 8925
0194 1678 3979 5366 7424 8964
0290 1830 4011 5611 7431 8976
0331 2058 4020 6178 7940 9259
0487 2073 4152 6214 7952 9275
0492 2152 4258 6287 8085 9288
0496 2223 4260 6438 8105 9435
0605 2315 4482 6696 8282 9497
0652 2439 4505 6782 8319 9512
0780 2640 4507 6789 8322 9634
1095 2695 4617 6802 8385 9736
1225 2786 4934 6876 8597 9760
1356 2864 4938 7062 8603 9833
1504 3362 5017 7136 8677 9852
1521 3448 5112 7245 8835 9918
1603 3682 5143 7253 8882
1621 3684 5233 7260 8923

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 444204
2nd Prize Rs.7000/- 65993
3rd Prize Rs.3500/-
01662 07633 43261 61120 61797
71285 76346 79251 84329 94337
4th Prize Rs.200/-
0261 2109 5876 6178 6258
6730 7271 7804 7909 9058
5th Prize Rs.100/-
1104 3341 3670 4008 4496
4808 6338 7845 7911 8208

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 135171
2nd Prize Rs.7000/- 80185
3rd Prize Rs.3500/-
00498 07816 19193 23209 28871
59252 68300 69605 70216 85088
4th Prize Rs.200/-
0663 0785 0846 2405 5802
7075 7082 7884 7962 9877
5th Prize Rs.100/-
0051 0240 1447 1787 3872
4680 4791 4820 6019 6151

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/07/2024
M.R.P. ₹.2/-

6th Prize Rs.50/-
0014 1845 3854 5883 7041 8607
0274 1980 4019 5902 7049 8685
0333 2011 4046 5990 7170 8754
0488 2777 4048 6026 7197 8784
0493 2849 4344 6077 7389 8842
0620 2880 4595 6124 7391 8871
0794 2971 4623 6153 7563 8883
0818 3004 4726 6377 7568 8927
0955 3012 4806 6386 7600 8980
1039 3048 4918 6494 7604 9348
1200 3056 4930 6632 7631 9373
1293 3105 4949 6742 7661 9569
1338 3113 4983 6756 7780 9648
1483 3289 5114 6806 8207 9701
1698 3506 5330 6842 8228 9918
1733 3533 5599 6913 8321
1762 3668 5611 6926 8418

6th Prize Rs.50/-
0005 1820 3205 4506 6056 8079
0355 1837 3311 4533 6431 8107
0408 1919 3383 4687 6515 8226
0470 2051 3404 4796 6717 8309
0520 2060 3556 4801 6808 8372
0603 2062 3621 4902 6814 8393
0751 2308 3645 5026 6845 8533
0790 2345 4031 5036 6986 9024
0840 2507 4114 5074 7187 9303
0878 2610 4128 5191 7390 9397
0945 2634 4225 5422 7559 9556
1118 2646 4248 5653 7646 9561
1196 2680 4258 5752 7709 9718
1305 2774 4286 5763 7805 9773
1592 2882 4287 5783 7832 9786
1776 3143 4453 5930 7869
1784 3155 4489 5995 8014

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 754185
2nd Prize Rs.7000/- 56939
3rd Prize Rs.3500/-
23508 28910 29144 48818 53965
57708 58166 58776 62659 88686
4th Prize Rs.200/-
1769 3529 4145 6718 7039
7277 7692 8204 8343 9121
5th Prize Rs.100/-
0773 2208 2363 5676 6680
7181 8016 8180 9646 9720
6th Prize Rs.50/-
0175 1721 3388 6347 7646 8960
0205 1803 3498 6623 7687 9010
0253 1979 3676 6694 7837 9059
0494 2116 3895 6765 7853 9218
0606 2461 4621 6785 7908 9339
0613 2492 4679 6790 7932 9363
0679 2498 4680 6844 7980 9418
0766 2528 4718 7051 8025 9424
0787 2561 4739 7244 8079 9426
0815 2644 4944 7252 8347 9475
0817 2756 5181 7323 8368 9488
0943 2766 5367 7364 8556 9571
1031 2872 5508 7423 8591 9677
1057 2908 5571 7511 8647 9874
1353 3045 5601 7571 8700 9923
1612 3119 6104 7600 8797
1677 3181 6176 7619 8805

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 673942
2nd Prize Rs.7000/- 01070
3rd Prize Rs.3500/-
12414 18996 22404 60957 69190
78926 79128 80470 81217 92233
4th Prize Rs.200/-
0403 1149 1545 2116 4076
4662 4898 6560 7159 9495
5th Prize Rs.100/-
0052 0083 1333 1349 1398
2426 3673 4697 7934 8512
6th Prize Rs.50/-
0055 2106 4626 6048 7176 8644
0125 2343 4652 6063 7251 8711
0161 2380 4712 6075 7273 8930
0230 2667 4752 6171 7298 9035
0400 3252 4819 6225 7308 9085
0442 3293 4865 6228 7382 9226
0640 3333 4973 6248 7392 9315
0677 3440 5083 6257 7656 9373
0920 3698 5206 6292 7941 9547
1038 4059 5222 6341 8072 9713
1145 4151 5232 6480 8274 9809
1208 4224 5385 6773 8290 9828
1350 4364 5407 6825 8401 9841
1470 4373 5439 6907 8402 9915
1516 4472 5809 6927 8424 9962
1700 4614 5882 6992 8530
1938 4616 6011 7070 8557

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 657189
2nd Prize Rs.7000/- 57964
3rd Prize Rs.3500/-
13397 24419 35102 35439 35883
46211 68265 68776 81649 92826
4th Prize Rs.200/-
1523 2102 2903 2969 4107
4365 4392 4701 7824 9793
5th Prize Rs.100/-
0135 0322 1744 1925 3756
6378 7785 8465 9066 9977
6th Prize Rs.50/-
0084 2134 3739 5220 6310 8602
0146 2135 3769 5332 6356 8654
0167 2181 3852 5385 6357 8759
0441 2289 3890 5433 6456 8804
0500 2361 3979 5546 6685 8966
0594 2444 4114 5599 6810 8994
0617 2617 4190 5725 6903 9087
0813 2671 4199 5785 6985 9222
0953 2746 4277 5806 7236 9256
0979 2795 4356 5862 7357 9406
1038 2887 4470 5893 7668 9513
1101 2943 4513 5905 7767 9562
1133 2962 4541 6094 7910 9628
1244 3089 4628 6106 7918 9642
1435 3256 4707 6108 8059 9741
1481 3311 5048 6290 8150
1769 3714 5110 6301 8396

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 178452
2nd Prize Rs.7000/- 67603
3rd Prize Rs.3500/-
12726 23636 34928 45105 56946
89234 89339 89820 91248 91540
4th Prize Rs.200/-
0491 1297 1445 1787 2721
3531 4094 4261 5346 6763
5th Prize Rs.100/-
1866 2114 2279 3139 4560
4747 5606 6367 7995 9700
6th Prize Rs.50/-
0298 1400 2885 4810 6442 8259
0357 1413 3227 4839 6480 8277
0489 1432 3240 4913 6497 8362
0527 1458 3264 4915 6673 8606
0850 1506 3275 4947 6755 8639
0893 1514 3339 5054 7259 8840
0919 1561 3807 5101 7300 8867
0928 1624 3904 5249 7406 8943
0933 1750 4387 5252 7430 9002
0958 1784 4474 5459 7835 9282
0988 1796 4498 5460 7852 9297
1029 1805 4576 5701 7881 9501
1045 1977 4623 5969 7885 9685
1065 2117 4693 6098 7922 9723
1237 2443 4716 6138 8195 9817
1347 2586 4730 6229 8212
1370 2638 4784 6429 8216

# ఆహారపదార్థాలలో సింథటిక్ రంగులు వాడొద్దు

**- హోటళ్లలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి**
**- టిటిడి ఇఒ శ్యామలరావు ఆదేశం**



**తిరుమల, జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలలనుండి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు ఇక్కడి హోటళ్ళు, జనతాక్యాంటీన్లలో సింథటిక్ రంగులు, నిషేధిత రంగులు కలిపిన ఆహారపదార్థాలు తయారు చేయరాదని టిటిడి ఇఒ జె. శ్యామలరావు హెచ్చరించారు. ఇలాంటి వాటితో తయారుచేస్తున్న ఆహార పదార్థాల వల్ల భక్తులు పలు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, రుచికోసం కలుపుతున్న వాటిని పూర్తిగా నిషేధించాలన్నారు. తిరుమలలోని హోటళ్ళు, జనతాక్యాంటీన్ల వద్ద పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. పద్మావతి విశ్రాంతి భవనంలో మంగళవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమితో కలసి ఇఒ శ్యామలరావు పెద్ద హోటళ్ళు, జనతాక్యాంటీన్లు, పర్యాటకశాఖ నిర్వహించే హోటళ్ళపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ తిరుమలలోని అన్ని హోట ళ్లలో వ్యర్థాలను పారవేయడానికి రెండు బిన్ల వ్యవస్థ తప్పని సరి అని ఆదేశించారు. హోటళ్లలో తినుబండారాలపై ఫిర్యాదులు, సూచనలకు పెట్టెలను ఏర్పాటుచేయాలని సూచించారు. నిత్యం తిరుమలకు వస్తున్న లక్షమంది భక్తులకు పరిశుభ్రమైన వాతా వరణంలో, నాణ్యమైన ఆహారం అందిం చాలనే ఉద్దే శ్యంతో పలు చర్యలు తీసు కుంటున్నా మ న్నారు. అన్ని హోట ళ్ళలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. 12సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు టేస్ట్ ఎంహేన్సర్‌తో చేసిన పదార్థాలు తినరాదని, హోటల్ లైసెన్స్ పొందిన వాళ్ళు వాటిని ఎటువంటి సబ్‌లీజ్‌కు ఇవ్వరాదని ఆదేశించారు. పెద్ద, జనతా హోటళ్ళు తప్పనిసరిగా తమ హోటళ్ళ పేర్లను ప్రదర్శించాలని , సవరించిన ధరలను రెవెన్యూ విభాగానికి సమర్పించాలని సూచించారు. తిరుమలలోని అన్ని క్యాంటీన్‌ల వారికి ఆగస్టు 5వతేదీ తరువాత ఆహారభద్రత విభాగం శిక్షణ ఇస్తుందని, ఆ తరువాత క్యాంటీన్లు, తినుబండారాలను తనిఖీ చేస్తామన్నారు. తాగునీటి సీసాలను 20రూపాయలకు మించి అమ్మకూడదని స్పష్టం చేశారు. అన్నప్రసాదం, దాతల విభాగం, ఆరోగ్యశాఖకు సంబంధించిన కార్యకలాపాలు, సమస్యలపై ఇఒ శ్యామలరావు సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇఒలు రాజేంద్రకుమార్, సెల్వం, ఆశాజ్యోతి, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్‌కుమార్, క్యాటరింగ్ అధికారి శాస్త్రి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్‌కు హైకోర్టులో ఊరట

విజయవాడ. జూలై30,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర హైకోర్టులో మంచి ఊరట లభించింది. ఎన్నికల ప్రచారం సందర్భంలో ఆయన గ్రామవాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పలు పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేసారు. ఇటువంటి కేసును క్వాష్ చేయాలని పవన్ కల్యాణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. మంగళవారం

ఈ కేసును హైకోర్టు విచారించింది. స్టేను విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు మాత్రమే కాకుండా ఇలాంటి మరి కొన్ని కేసులను ప్రభుత్వం రివిజన్ చేస్తోందని అడ్వోకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఏపీ హైకోర్టుకు తెలిపారు. ఆయన తెలిపిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని కేసు విచారణపై స్టే విధిస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రామలింగంపై ప్రభుత్వం బదలీ వేటు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రామలింగంపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమలల్లోకి వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పార్వతికి జాయింట్ డైరెక్టర్‌గాను అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో నిబంధనలు ఉల్లంఘించారంటూ రామలింగంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు వచ్చాయి. ఆయన పర్యవేక్షణలో జరిగిన బదిలీల వ్యవహారంపై విచారణ జరపాలని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై ప్రభుత్వం శాఖాపరంగా విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే రామలింగంను బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ దశలోనే ఆయనను బదిలీ చేసింది.

# నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లుతో మద్యం సరఫరా : విజిలెన్స్ విచారణలో బయటపడ్డ మరో అవినీతి!

**విజయవాడ.జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్సైజ్‌శాఖలో గత అయిదేళ్ళలో భారీగా ఆర్థిక అరాచకత్వం జరిగినట్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అభియోగిస్తోంది. ఈ శాఖలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ శాఖలో అవినీతిపై సీఐడీ విచారణ జరిపిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రకటించారు. ఇప్పటికే ఈ శాఖలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుంది. ఈ నేపథ్యంలో నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లుతో మద్యం సరఫరా జరిగినట్లు విజిలెన్స్ అనుమానిస్తుంది. మద్యం డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచే దుకాణాలకు లిక్కరుబాటిళ్ళను తరలించినట్లు అభియోగాలు వెలువెత్తున్నాయి. ఏడాదికి 13.68 లక్షల మద్యం, బీరు బాటిళ్ళకు హోలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలోను, గోల్‌మాల్ చేసారని విజిలెన్స్ శాఖ తన విచారణలో గుర్తించింది. హోలో గ్రామ్‌పేరిట భారీ స్థాయిలో స్కామ్ జరిగిందని విజిలెన్స్ అధికారులు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్ళకు వేసే హోలో గ్రామ్ టెండర్లను అవకాశం కల్పించినట్లు విజిలెన్స్ అధికారులు చెబు తున్నారు. ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లేకుండానే ఆయా కంపెనీలకు బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి టెండర్లు ఇచ్చినట్లు స్పష్టమైందని విజిలెన్స్ శాఖ చెబుతుంది.

జీఎస్టీ లావాదేవీల సమాచారాన్ని అనుసరించి గతంలో చేసిన వ్యాపారం వివరాలు లేకుండానే టెండర్లుకు అనుమతినిచ్చేసారని వెల్లడైంది. హోలో గ్రామ్ టెండర్లుకు సంబంధించిన కీలక సమాచారాన్ని అందుబాటులో లేకుండా చేసినట్లు విచారణలో స్పష్టమైంది.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర ఆలయంలో వైభవంగా ఆడికృత్తిక



**తిరుమల, జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో కొలువైన వల్లీదేవసేన సుబ్రమణ్య స్వామికి ఆడికృత్తిక అభిషేకాలు జరిగాయి. సోమవారం ఉదయం ఆడికృత్తిక పర్వదినం సందర్భంగా కపిలేశ్వరుని ఆలయంలోని సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూధి, కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవర్లు తిరువీధి ఉత్సవంలో భక్తుల నుండి కర్పూర హారతులు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ సూపరిం టెండెంట్ కృష్ణవర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## టిక్కెట్లు కోటా తక్కువ - డిమాండ్ ఎక్కువ

**- శ్రీవాణి బ్రేక్ భక్తుల కష్టాలు**



**తిరుమల, జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల్లో స్వామివారిని దగ్గరగా వీక్షించేందుకు జారీచేస్తున్న శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ టిక్కెట్లు పరిమితం చేయడంతో భక్తుల నుండి డిమాండ్ ఎక్కువగా ఉంది. రోజువారీగా గతంలో అపరిమితంగా జారీచేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనాలు (10,500 రూపాయలు)ఇప్పుడు పరిమితంగా రోజుకు ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే మంజూరుచేస్తున్నారు. ఈ టిక్కెట్లలో 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేస్తుండగా మిగిలిన 900 టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో జారీ అవుతున్నాయి. ఈ టిక్కెట్లు ముందు వచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన కేటాయిస్తుండటంతో మధ్యాహ్నం తరువాత శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు డిమాండ్ ఏర్పడింది. శ్రీవారి ఆలయంలోపల కులశేఖరపడి వరకు స్వామివారు కొలువైన సన్నిధికి సమీపం వరకు ఈ భక్తులను అనుమతించి దర్శనం చేయిస్తుండటంతో డిమాండ్ ఎక్కువగా ఉంది. సాధారణరోజుల్లోనే తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుండగా వీరిలో 20వేలమంది సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ కలిగిన భక్తులు, 15వేల మంది దివ్యదర్శనమ్ టోకెన్ భక్తులు, ఐదువేల వరకు విఐపి బ్రేక్ ,ఆర్జితసేవలు, కల్యాణోత్సవం, చిన్నపిల్లల తల్లిదండ్రులు, వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక దర్శనాలు భక్తులు ఉంటున్నారు. మరో 1,500మందివరకు శ్రీవాణి బ్రేక్ భక్తులు ఉన్నారు. ఆఫ్‌లైన్‌లో రోజువారీగా జారీచేసే వెయ్యి టిక్కెట్లు బొటాబొటీగా సరిపోతున్నాయి. మధ్యాహ్నం 2-3గంటల తరువాత తిరుమలకు వచ్చిన భక్తులకు శ్రీవాణి టిక్కెట్లు దొరకడంలేదంటే డిమాండ్ ఏ మేరకు ఉందో అర్థమవుతుంది. ఇక్కడ అదనపు ఇఒ కార్యాలయంలో కూడా ఈ టిక్కెట్లు జారీచేసే కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. రోజువారీగా 2వేలమంది వరకు దాతలైన భక్తులు ఈ శ్రీవాణి దర్శనానికి సుముఖత చూపుతున్నారు. సామాన్యభక్తులకు సత్వర, సంతోషకర దర్శనాల పేరుతో శ్రీవాణి బ్రేక్‌టిక్కెట్ల కోత విధించిన టిటిడి అధికారులు సిఫార్సు లేఖలపై జారీచేసే విఐపి బ్రేక్‌లు సరాసరి 2వేలవరకు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

భక్తుల నుండి శ్రీవాణి బ్రేక్ దర్శనాలకు వస్తున్న డిమాండ్‌తో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు, సాఫీగా టిక్కెట్లు పొందేందుకు ప్రత్యేకంగా కౌంటర్లప్రాంతాన్ని విశాల ప్రాంగణంలోకి మార్చేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దృష్టి సారించారు. ఇదే సమయంలో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు డిమాండ్‌కు తగ్గట్లు జారీచేస్తే ఆదాయం కూడా సమకూరుతుందని పలువురు భక్తులు అభిప్రాయం వెల్లడించారు.

## టిటిడి ధర్మప్రచారానికి వేదిక కావాలి: మాజీ సిఎస్ ఎల్‌వి



**తిరుమల,జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ హిందూ ధర్మప్రచారానికి వేదిక కావాలని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం అన్నారు. దాతల నుండి విరాళాలు సేకరించడమే కాకుండా స్వామివారి ఉత్సవాలు, సంప్రదాయాలను చక్కగా నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమలలో శ్రీవారి కైంకర్యాలు, భక్తులకు సదుపాయాలను టిటిడి ఇఒ, అదనపు ఇఒ జాగ్రత్తగా అమలుచేసి, అందించాలన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జాతీయ మూట్ కోర్టు కాంపిటీషన్‌లో... ప్రతిభ చాటిన ఎస్వీయూ న్యాయ విద్యార్థులు

**తిరుపతి విద్య, జులై 30 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐదవ సంవత్సరాల న్యాయ విభాగం విద్యార్థులు హైదరాబాద్‌లోని అంబేద్కర్ లా కళాశాలలో నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరియల్ జాతీయ స్థాయి మూట్ కోర్టు కాంపిటీషన్‌లో ఉన్నతమైన ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 16 టీంలు పాల్గొనగా అందులో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐదు సంవత్సరాల న్యాయ విభాగం విద్యార్థులు యుయు దివాకర్, వియు జ్యోతి కుమార్, కె. ఉమా ఆశ్రిత అందులో పాల్గొని ఉత్తమ మెమోరియల్ అవార్డు గెలుపొందారు. అందుకు గాను ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సుధా సర్టిఫికేట్, ఐదు వేల నగదు బహుమతితో విద్యార్థులను సత్కరించారు. ఈ ప్రతిభ కనబరచిన విద్యార్థులను విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, న్యాయ విభాగం డీన్ ఆచార్య, విఆర్‌సి కృష్ణయ్య, అధ్యాపకులు అభినందించారు.

# కుప్పానికి విచ్చేసిన రాజస్థాన్ రైతులు, అధికారులు

**- ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం !**



వ్యవసాయ పొలాలు పరిశీలిస్తున్న రాజస్థాన్ బృందం

**కుప్పంశ్రాంతిపురంర్రామకుప్పం, జూలై 30 ప్రభాతవార్త** రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన అటల్ భూజల్ యోజన పథకంకు సంబంధించిన ఏడుమంది వ్యవసాయ అధికారులు, ఆరు మంది రైతులు కుప్పానికి విచ్చేశారు. ఈ బృందం ఆగస్టు 3వతేది వరకు చిత్తూరు జిల్లాలో పర్యటించనుంది. ఈ బృందం కుప్పం ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం చేసేందుకు విచ్చేసింది. మంగళవారం కుప్పం మున్సిపల్ పరిధి చీగలపల్లిలో రైతు కృష్ణమూర్తి సాగు చేస్తున్న కూరగాయలు, వేరుసెనగ సాగు, సమీకృత వ్యవసాయం ఎటిఎంలను పరిశీలించారు. డ్వాక్రా మహిళలు, క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రకృతి వ్యవసాయంపై అడిగి తెలుసుకున్నారు. అలాగే శాంతిపురం మండలం జంగాలపల్లిలో సత్యనారాయణ అనే రైతు పొలంలో ఎ గ్రేడ్ మోడల్ కూరగాయల సాగు విధానం, కనమలదొడ్డిలో అమృతమ్మ పొలంలో ఉద్యానవన పంటలసాగు, ముత్తమ్మ పొలంలో అరటిపంటలో కూరగాయలు, ఆకుకూరల సాగు విధానం అడిగి తెలుసుకున్నారు. రామకుప్పం మండలం అంకిరెడ్లపల్లిలో మల్బరీ పంటలో అంతరపంటలుగా 42 రకాల కూరగాయలు, పళ్ల మొక్కల నమూనాలను పరిశీలించారు. పిడిఎంఎస్, ఎన్‌పిఎం షాప్, కేటిల్ షెడ్ వాటి ఉపయోగాలు,

వరిలో డ్రమ్ సీడర్ విధానాలను పరిశీలించారు. కార్యక్రమాల్లో స్టేట్ టి.ఎల్ శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, ఎన్ఎఫ్ఒ గురు ప్రసాద్, పరిశోధకురాలు పుష్ప, రాష్ట్ర అధికారిణి కల్పన, రైతులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభివృద్ధితోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి : కేశన శంకరరావు



సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్‌ను కలసిన బిసి సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు

**సచివాలయం,జూలై 30,ప్రభాతవార్త :** దేశ జనాభాలో 54శాతం పైబడి ఉన్న,ఉత్పత్తి కులాలైన,బలహీన వర్గాల సంక్షేమం-అభివృద్ధి సక్రమంగా జరిగితేనే, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడుతుం దని,ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అన్నారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను కేశన,తన బిసి నాయక బృందంతో మర్యాద పూర్వకంగా ఆయన కార్యాల యంలో కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గా లకు చెందిన ఒక బిసి వ్యక్తి,రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ అధినేతగా ఎంపిక కావడం సమాజానికి గర్వ కారణమన్నారు. చీఫ్ సెక్రటరీగా ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరి సమస్యలపై వచ్చే విజ్ఞప్తులను సక్రమంగా పరి ష్కరించేలా, ప్రజలందరి ప్రశం సలు పొందేలా,రాష్ట్ర ఉద్యోగి స్వామ్యాన్ని తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. ఇంకా వారు మాట్లా డుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ యాక్టును, కొందరు స్వార్ధపూరిత పెత్తందారీ రాజకీయ శకు _లు కుట్రలు, కుతంత్రాలతో దుర్వినియోగం చేస్తూ,బలహీన వర్గాలకు చెందిన బిసిలపైనే గత పదేళ్ళుగా ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ దురాగతాలపై దృష్టి పెట్టి,ఆ విధంగా అన్యాయానికి గురువుతున్న బిసీల నాదుకోవాలని కోరారు. ఎసీ స్,ఎస్టీల వలెనే బీసిలకు కూడా రక్షణ చట్టాన్ని ప్రభుత్వం రూపొందించేలా సహకరించాలని కోరారు. ఎసీ స్, ఎస్టీల వలెనే,బిసీ ఉద్యోగులకు కూడా ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలయ్యేలా కృషి చేయాలని కోరారు. అలాగే ఎసీ స్,ఎస్టీల వలనే బిసిలకు సబ్‌ప్లాన్ ఏర్పరచి,బిసీల జనాభా దామాషా మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ద్వారా పథకాల అమలుకు కృషిచేయాలన్నారు.

బిసి ఉద్యోగులపై అనవసరపు వేధింపులు ఆపించాలని, అవినీతి రహిత పాలనకు కృషి చేయాలన్నారు. తప్పక బీసీల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేయడం ద్వారా సామాజిక న్యాయానికి తోడ్పాటు నందిస్తానని సిఎస్ తెలిపారు. ఇంకా సిఎస్‌ను అభినందించి

ఘనంగా సనా ్మనించిన బిసి నాయకుల్లో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాస్, అక్కినపల్లి బాలయ్య, గేదెల సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

# దాయ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం

**- ఇప్పటి వరకు 372 మంది బాధితులుగా గుర్తింపు**

**పలమనేరు, జూలై 30 ప్రభాతవార్త:** పలమనేరులో జరిగిన దాయ్ యాప్ మోసాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజులలో పలమనేరుకు చెందిన 372 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో మొదటి రోజు 224 మంది, రెండవ రోజు 148 మంది ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మెప్మా పిడి రాదమ్మ మాట్లాడుతూ పలమనేరులో మెప్మా సిబ్బంది రాజేష్ సూచనలతో ఆర్‌పిలు వారి నుండి గ్రూపు మహిళలు ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు 224 మంది రూ.46,085, 404లు కోల్పోయినట్లు ఫిర్యాదు చేశారని, రెండవ రోజు 148 మంది రూ.1.99కోట్లు కోల్పోయినట్లు ఫిర్యాదు చేశారని మొత్తం రూ.6.6 కోట్లు బాధితులు ఈ ద్వారా కోల్పోయారని తెలిపారు.

# నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు తరలివస్తున్న ప్రజలు



**మంగళగిరి,జూలై 30,ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కారం కాక వైసీపీ ఐదేళ్ళ పాలనలో కష్టాలు,కన్నీళ్ళతో కాలం వెళ్ళదీసిన బాధితులకు విద్య,ఐటి,ఎలక్ట్రానిక్ స్ శాఖల మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" భరోసా ఇస్తుంది. ప్రజల విన్నపాలకు తక్షణమే స్పందిస్తున్న యువనేత పలు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామంటూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ప్రజల వినతులపై వారానికోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే మంత్రి వెల్లడించారు. దీంతో తమ సమస్యలను,కష్టాలను విన్నవించేందుకు ప్రజాదరా ్బర్‌కు వేలాదిగా తరలి వస్తున్నారు. ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలసి తమ కష్టాలను చెప్పుకుంటున్నారు. 20వ రోజు ప్రజాదరా ్బర్ కార్యక్రమానికి వేకువజాము నుంచే బారులు తీరారు. ప్రతిఒక్కరిని నేరుగా కలసిన మంత్రి వారి నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి చర్యలుతీసుకోవాని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిద్ధాపురానికి చెందిన ఇరుగుదిండ్ల నాగమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గ్రామంలో దశాబ్దాలుగా తన భర్త పేరుపై ఉన్న 5.73 ఎకరాల డి-పట్టా భూమిని వైసీపీ నేతలు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. తప్పుడు దస్తావేజులతో నకిలీ పాసు పుస్తకాలు, రెవెన్యూ రికార్డులు సృష్టించారని తెలిపారు. కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. సదరు ఫిర్యాదుపై స్పందించిన మంత్రి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుండ్లకొండ గ్రామానికి చెందిన వడ్డే తిరుపాలు మంత్రి లోకేష్‌ను కలిశారు. 2014-19 మధ్య గ్రామంలో అంగన్‌వాడీ పాఠశాల భవనం,సిసి రోడ్డు,ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్లు నిర్మించానని తెలిపారు. వైకాపా ప్రభుత ్వంలో బిల్లులు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని,ప్రజా ప్రభుత్వం లో బిల్లులు మంజూరయ్యేలా చర్యలీ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. కానిస్టేబుళ్ళుగా పనిచేస్తున్న తమకు 11వవేతన సవరణ ద్వారా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఏపిఎస్‌ఆర్టీసి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు. ఆర్ ్టసీని ప్రభుత్వంలో విలీనం చేసినతర్వాత కానిస్టేబుళ్ళ వేతనం తగ్గిందని యువనేత దృష్టికి తీసుకొచ్చారు. పరిశీలించి తగన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# గుంతకల్లు-కాచిగూడ ప్యాసింజర్ సహా తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లు మరో నెలరోజులపాటు రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 30 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం కారిడార్ పనులు కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను మరోనెల రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. రాయలసీమ జిల్లాల మీదుగా గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07671 ప్రత్యేక పాసింజర్ రైలును ఆగస్టు 01 నుంచి 31 వరకు రద్దు చేశారు. బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275 ప్రత్యేక ప్యాసింజర్‌తోపాటు, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్07670 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను ఆగస్టు 02 నుంచి సెప్టెంబర్ 01 వరకు రద్దు చేశారు. అలాగే కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్07596, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఆగస్టు 01 నుంచి 31 వరకు రద్దు చేశామన్నారు. నిజామాబాద్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07593, మేడ్చల్-లింగంపల్లి-మేడ్చల్‌ల మధ్య తిరిగే నెంబర్ 47222/25, మేడ్చల్- సికింద్రాబాద్-మేడ్చల్‌ల మధ్య తిరిగే నెంబర్ 47235/36, 47237/38, 47242/45 సర్వీసులను కూడా ఆగస్టు 01 నుంచి 31 వరకు రద్దు చేశామన్నారు.

**నర్సాపూర్-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీ ఏర్పాటు :** నర్సాపూర్-ధర్మవరం-నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17247/48 ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల రద్దీ కారణంగా వెయిటింగ్ సంఖ్య అధజకంగా ఉ న్నందున ఆగస్టు మాసంలో ఈ రైలుకు అదనంగా మరో ఏసి మొదటి-కమ్-ఏసి సెకెండ్ క్లాస్ బోగీని ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

నర్సాపూర్ నుంచి ధర్మవరంల మధ్య తిరిగే నెంబర్ 17247 ఎక్స్‌ప్రెస్‌కు ఆగస్టు 01 నుంచి 31 వరకు, తిరిగు ప్రయాణంలో ధర్మవరం నుంచి నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17248 ఎక్స్ ప్రెస్‌కు ఆగస్టు 02 నుంచి సెప్టెంబర్ 01 వరకు అదనంగా మరో ఏసీ మొదటి ఏసి సెకండ్ క్లాస్ బోగీని ఏర్పాటు చేశామన్నారు.

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# మాటలకందని విషాదం

నిత్యం పచ్చని తోటలతో అలరారే తీరప్రాంత రాష్ట్రం ఇపుడు ప్రకృతి ఆగ్రహంతో విలవిల్లాడిపోయింది. ప్రకృతి కోపానికి ఇళ్లకు ఇళ్లు నేలమట్టం అయిపోయాయి. వందలాది మంది ఆచూకీ కూడా గల్లంతయింది. మృతుల సంఖ్య ఎంతమందో ఇప్పటికీ ప్రకటించలేని దుస్థితి. అయినవారిని వదిలేసి జీవనోపాధికోసం సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన కార్మికుల బతుకులు దుర్భరంగా ముగిసిపోయాయి. ప్రకృతి ఒడిలోకి వారంతా ఒదిగిపోయారనే సమాచారం కలిచివేస్తోంది. వరద ఉధృతిలో కొట్టుకునిపోయిన అభాగ్యుల మృతదేహాల్లో కొన్ని భాగాలు కూడాలేవు. వారిని దరికి చేర్చిన రక్షణ సిబ్బందిసైతం కంటతడిపెడుతున్న దృశ్యాలు ఇపుడు కేరళ రాష్ట్రంలో కోకొల్లలు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు, మరోపక్క నదులకు పొంగి ప్రవహిస్తున్న వరదలు ఇవన్నీ ఒక్కసారిగా కేరళను చుట్టుముట్టాయి. భారీ వర్షాలకు వాయనాడు జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడటంతో కిందిభాగంలో నివసిస్తున్న తేయాకు తోటల కార్మికుల ఇళ్లపై పడి భీభత్సం సృష్టించాయి. దీనితో ఇళ్లు నేలమట్టం కావడమే కాకుండా వారంతా వరదనీటిలో కొట్టుకుని పోవడంతో ఒకరూ ఇద్దరూ కాదు ఇప్పటివరకూ 600 మంది కార్మికుల ఆచూకీ గల్లంతయింది. వారికోసం ఇపుడు కేంద్రరాష్ట్ర సహాయక బృందాలు అనితర సాధ్యమైన రీతిలో సహాయక చర్యలు, గాలింపు చర్యలుచేపట్టినా వారి ఆచూకీగుర్తించడం కష్టంగానే మారిపోయింది. మొదటిసారి ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. తెల్లవారుఝామున మళ్లీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీనితో సహాయకశిబిరంతోపాటు పరిసరాల్లోని దుకాణాలు కూడా బురదలో కొట్టుకునిపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని ఆర్తనాదాలు చేస్తున్నారు. మరికొందరయితే ఛాతివరకూ బురదలో కూరుకునిపోయి సాయం కోసం పొలికేకలు పెడుతున్నారు. వరుసగా మూడు పర్యాయాలు కొండచరియలు విరిగిపడటం కేవలం భారీ వర్షాల కారణంగానే అని తెలుస్తోంది. ఏటవాలు కొండప్రాంతాల్లో తేయాకు, కాఫీ తోటలను పెంచుతుంటారు. కేరళలోని ఈమూడు జిల్లాల్లో తేయాకు, కాఫీ యాలకుల తోటల్లో పనిచేసేందుకు పశ్చిమబెంగాల్, ఒడిశా, అస్సోం ప్రాంతాలనుంచి వందలమంది కార్మికులు కేరళకు వస్తుంటారు. వారక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుంటారు. వారికి టీఎస్టేట్స్, టీగార్డెన్స్ యాజమాన్యాలు కూడా తగినంతగా ఏర్పాట్లు చేస్తుంటాయి. దేశంలో ఎక్కడైనా ఈ ఏర్పాట్లు సహజమే. ఈ ప్రమాదంతో ఇపుడు టీతోటల కార్మికుల జీవనం అస్తవ్యస్తం అయింది. ఇపుడు కేరళలో భారీ ఎత్తున జరిగిన ఈ విపత్తు వందలమంది ప్రాణాలను బలితీసుకుంది. అధికారిక లెక్కలప్రకారమే 108 మంది చనిపోయినట్లు తేలింది. ఈ సంఖ్య రాను రాను మరింతగా పెరుగుతోంది. నౌకాదళం, కేంద్ర, రాష్ట్రా ల విపత్తు సహాయక బృందాలు ఈప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టాయి. కానీ నివాసితుల ఆచూకీ మాత్రం తెలియరావడంలేదు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావికా దళాలు ఉమ్మడి కార్యాచరణ అమలవుతున్నా బాధిత కుటుంబాలకు జరిగిన ఘోరం ఎవ్వరూ పూడ్చలేనిది. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ విపత్కర సమయంలో కేరళకు వెన్నుదన్నుగా నిలవాల్సిన పరిస్థితి. తీరప్రాంత రాష్ట్రం కావడం, తరచూ తుఫాన్లు, ఉప్పెనలకు గురవుతుండటం సహజంగానే జరుగుతూ వస్తోంది. కానీ ఈసారి కురిసిన భారీ వర్షాలు, నదులకు సంభవించిన వరదలు టీ ఎస్టేట్ కార్మికుల ప్రాణాలను బలితీసుకున్నాయనే చెప్పాలి. తీరప్రాంతంలోని అతిచిన్న రాష్ట్రంగా ఉన్న కేరళలో తరచూ వరదలు సంభవిస్తూనే ఉన్నాయి. మళయాళ కేలండర్ ప్రకారం 1099సంవత్సరంలో కూడా ఇలాంటి వరదలే వచ్చాయి. 1924 సంఘటనను అతిపెద్ద భారీ వరదగా భావిస్తారు. కుండపోత వర్షాలకు ఒకప్పటి కరింతిరి కొండ పూర్తిగా కోతకు గురయింది. మున్నార్‌పట్టణం ఆనాడు పూర్తిగా నీటిలోమునిగిపోయింది. ఆనాటి వరదల్లో 483 మంది చనిపోయారు. 15 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు. శతాబ్దకాలంలో ఇదే అత్యంత తీవ్రస్థాయి ప్రకృతి వైపరీత్యంగా ఇప్పటికీ వాతావరణ నిపుణులు చెపుతున్నారు. నాడు కేంద్ర జలపరిశోధన సంస్థ, ఐఐఎస్ సంస్థల సంయుక్త అధ్యయనంలో కేరళలోని డ్యామ్‌లలో నీటిమట్టాలను సరైన రీతిలో నిర్వహించకపోవడంవల్లనే భారీ వరదలకు కారణం అయిందని ఆనాడు నివేదిక ఇచ్చాయి. కేరళ రాష్ట్రంలోని సరిహద్దుప్రాంతాల్లో 80కిపైగా ఉన్న డ్యామ్‌ల నిర్వహణ పర్యవేక్షణ కూడా లోపభూయిష్టంగా ఉంటున్నందువల్లనే తీవ్రస్థాయి తుఫాన్లు, భారీ వర్షాల కారణంగా సంభవించే వరదలకుప్రజలు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారన్న అధ్యయన నివేదికలు కూడా లేకపోలేదు. ఏది ఏమయినా ప్రస్తుతం సంభవించిన ప్రకృతి విలయం, జననష్టం కేరళ సర్కారుకు విషమ సమస్యగానే పేర్కొనాలి. వీటినుంచి బయటపడేందుకు అటు కేంద్రంతోపాటు ఇటు రాష్ట్రాలు కూడా ఇతోధిక సాయం అందించి ధనవస్తురూపేణాను, మానవ వనరుల సేవల్లోను ఉదారంగా ముందుకు వస్తే కొంతలోకొంత కేరళకు ఊరట కలిగించనట్లవుతుంది. అలాగే కొండప్రాంతాల్లో నివసించే వారికి ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారికి ప్రభుత్వమే ఆవాసాలు నిర్మించాలిలేదా సంబంధిత యాజమాన్యాలతో చర్చించి వారికి జీవన రక్షణ ఏర్పాట్లు చేయకపోతే ఇలాంటిప్రకృతి విపత్తుల్లో వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే కూలినాలి చేసుకోవాల్సి ఉంటుంది. ఆ దిశగా కేంద్ర రాష్ట్రాలు కార్యాచరణకు దిగాల్సిన తరుణం ఇదే. •

పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి సంపాదించుకోవచ్చు. కానీ పోగొట్టుకున్న కాలాన్ని తిరిగి సంపాదించలేం. కనుక ధనం కన్నా కాలం విలువైనది.



సైరన్

పోటీని ఎప్పుడూ తక్కువ అంచనా వేయకూడదు. పోరాటం లేకపోతే అభివృద్ధి ఉండదు.



ఫ్రెడరిక్ డగ్లస్

## ప్రజావాక్కు



### జగన్ తీరు సరికాదు!

ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పులేకపోవడం విచారకరం. ఓటమికి తన పథకాల ద్వారా లబ్ధి పొందినవారు ఓట్లు వేయకుండా ద్రోహం చేశారని ఆక్రోశం వెళ్లగక్కారు. ఆపైన ప్రతిపక్ష హోదా కావాలంటూ కోర్టుకి వెళ్లారు. ఇది చాలదన్నట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముప్పై ఐదు రోజుల్లో ముప్పై ఆరు హత్యలు జరిగాయని ఆరోపణలతో ఢిల్లీ వెళ్లి ధర్నా నిర్వహించారు. జాతీయ మీడియా వారు హత్యకు గురైన వారి వివరాలు అడిగితే మొహంచాటేశారు. ఒక ప్రజాప్రతినిధిగాఏదైనా అన్యాయం జరిగినా, తప్పు జరిగినా అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాలి. అందుకు భిన్నంగా కుంటిసాకులతో అసంబద్ధ విన్యాసాలతో ప్రజల్లో చులకన అవడమే కాకుండా రాష్ట్రానికి కూడా నష్టం జరుగుతుంది. నిజానికి ఆయన వైఖరి పార్టీ కార్యకర్తలకే మింగుడు పడటం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆధార్ కార్డు అప్‌డేట్‌లో జాప్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం చాలా సంతోషకరం. చిన్న పిల్లలయినా బాలికలు వారి ఆధార్ కార్డు అప్‌డేట్ 2024 ఫిబ్రవరిలో మీసేవ కేంద్రంలో చేయించిన కూడా నేటికీ ఆధార్ కార్డులు అప్‌డేట్ కావడంలో ఆలస్యం అవుతుంది. దరఖాస్తుదారులు నిత్యం మీసేవ కేంద్రాలకు వెళ్లి అడుగుతున్నారు. కనుక సంబంధిత అధికారులు ఆధార్ కార్డు అప్‌డేట్ చేసి దరఖాస్తుదారులకు పంపించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ఏకధాటిగా పడుతున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు వంకలుడ్యామ్‌లు నిండి అలుగులు పారుతున్నాయి. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో సంబంధితఅధికారులు అప్రమత్తతో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. మారుమూల ప్రాంతాలలోవాగుల ఉధృత ప్రవహాన్ని గమనిస్తూ వచ్చిపోయే వారు జాగ్రత్తగా ఉండాలి. వారికిప్రభుత్వం రవాణాసౌకర్యం కల్పించే విధంగా చూడాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ వర్షాలకు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

### నదుల అనుసంధానమే మేలు

వానాకాలంలో నదులలో నీటి ప్రవాహం ఎక్కువైతే వాటిని సముద్రంలోకి వదిలివేయడం, వేసవికాలంలో నీటి కరవు ప్రతీ సంవత్సరంలో అందరికీ అనుభవమే. దేశంలోని నదులన్నీ అనుసంధానం చేస్తేవేసవిలో నీటిఎద్దడిని లేకుండా చేయవచ్చని, పొలాలకు నీటిని అన్ని కాలాలకు సరఫరా చేయవచ్చని ఆనాటి కేంద్రమంత్రి ప్రముఖ సివిల్ ఇంజినీర్ కె.ఎల్ రావు ఒక ప్లాన్ తయారు చేసి అప్పటి ప్రధానికి నివేదించారు. దీని మొత్తం ఖర్చు కేవలం కొన్ని వేల కోట్ల రూపాయలు మాత్రమే. ఏ కారణంచేతనో ఈప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడయినా నదుల మీద ఎత్తయిన ఆనకట్టలు కట్టి చుట్టుపక్కల గ్రామాలకుముంపు లేకుండా చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గతంలో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశారు. దేశంలోని నదులను అనుసంధానం చేస్తే అనేక ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు సమకూరుతాయి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిబంధనలకు దూరంగా సెల్లార్లు

నగరాలు, పట్టణాలలోని వాణిజ్య సముదాయాలు, కార్పొరేట్ వైద్యశాలలు, బహుళ అంతస్తుల భవనాల్లో నిర్మిస్తున్న సెల్లార్లు నిబంధనలకు దూరంగా ఉంటున్నాయి. కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వీటిని ఉపయోగించుకోవాల్సి ఉండగా సెల్లార్లలో నిర్మాణాలు చేపట్టి ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. కొన్ని సెల్లార్లలో దుకాణాలు, స్టోర్‌రూములు, మెడికల్ ల్యాబ్‌లు, క్యాంటీన్లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ ఢిల్లీలోని ఓ సెల్లార్‌లో నిర్వహిస్తున్న సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ గ్రంథాలయంలోకి వర్షపు నీరు చేరి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. కార్పొరేట్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### తనదాకా వస్తేకాని..

దేశవ్యాప్తంగా బిజెపి ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. రాష్ట్రాలలో పనిచేస్తున్నప్రతిపక్షపార్టీ ప్రభుత్వాలను కూలగొడుతోంది. తెలంగాణలో బిఆర్‌ఎస్‌తో దోస్తీ చేస్తూ ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా కూలగొట్టాలని ఆపార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవంక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కి బొటాబొటి మెజార్టీ మాత్రమే దక్కింది. పరిస్థితి ఇలానే ఉంటె ఆ రెండు పార్టీల పని సులువు అవుతుంది. ఆలస్యం అయ్యేకొద్దీ పార్టీకి నష్టం ప్రభుత్వ పతనం అనివార్యమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నిరుద్యోగ పెనుభూతాన్ని తరిమేయలేరా?

**ఏ నిరుద్యోగి యాచకుడు కాదు? ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యత. సంపన్నుల సంపదపై అదనపు పన్నుతోనే నిరుద్యోగాన్ని సమూలంగా నిర్మూలించవచ్చు. యువశక్తిని నిర్లక్ష్యం చేస్తే సమాజంలో విపత్కర పరిస్థితులకు దారితీస్తుంది. ప్రభుత్వా లు మారినప్పుడల్లా ఉద్యోగాల భర్తీ అంటూ హడావుడి చేసి, ఆశలు రేపి ఆ తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు మారాలి. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనిస్తూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సంపన్నుల సంపదపై అదనపు పన్ను విధించి నిరుద్యోగ పెనుభూతాన్ని దేశం నుండి తరిమివేయాలి.**



మేకిరి దామోదర్

భారతదేశ జనాభాలో 35యేళ్ల లోపు యువత 65శాతం ఉన్నారు. ఈ యువ భారతానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నైపుణ్య మానవ వనరులుగా మలచడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని ఫలితంగా నిరుద్యోగం, ఉపాధి లేమి, నైపుణ్యలేమి కలిగిన యువత రేటు దేశంలో నానాటికీ పెరిగిపోతుంది. మనదేశ నిరుద్యోగుల్లో 83 శాతం నిరుద్యోగ యువతదే అని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇటీవలే ప్రకటించిన నివేదికలో తెలిపింది. దేశంలో యేటా కోటి మందికిపైగా కొత్తగా చదువుల పట్టాలు పుచ్చుకుంటున్నారు. వారికి సరైన ఉపాధి, ఉద్యోగాలు మాత్రం ప్రభుత్వాలు కల్పించలేకపోతున్నాయి. ఈ నిజానికి మసిపూసి పాలకులు కొన్నాళ్లుగా మనదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందనే ప్రకటనలతో ఘనంగా ఊదరగొడుతున్నారు. ప్రజల వ్యక్తిగత ఆదాయం పెరగకుండా ఉపాధి కల్పించకుండా, నిరుద్యోగ సమస్యలు తీర్చకుండా జిడిపి ఎంత వృద్ధి చెందితే ఏమిటి ప్రయోజనం? వాస్తవంగా యువతకు సరైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు చూపగలిగితేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందినట్లు, జిడిపి మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నిండేలా ఉపాధి, ఉద్యోగ అవకాశాలతోపాటు నైపుణ్యసహిత అభివృద్ధి విధానాలను టైమ్ బాండ్ ప్రోగ్రాంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుకు పూనుకోవాలి. అప్పుడే అసమానతలు లేని సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేసిన వారవుతారు. మనదేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ పెనుభూతాన్ని తరిమి వేస్తామన్నారు. అధికారం కోసం ఎన్నికలకు ముందు హామీల వల విసిరి నిరుద్యోగుల ఓట్లతో అధికారాన్ని చేపట్టాక గత ప్రభుత్వాలు ఆ ఊసే లేకుండా కాలం వెళ్లదీశారు. పైగా నిర్లజ్జగా సర్కారు ఉద్యోగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదు. మరోవైపు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా ధారాదత్తం చేస్తున్నారు. దీనితో ఆ సంస్థలు ఉపాధి, ఉద్యోగ కల్పనలో వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, అమానుషంగా నిరుద్యోగ యువత జ్ఞాన దోపిడీకి, శ్రమ దోపిడీకి పాల్పడుతున్నది. వ్యాపారీకరణలో భాగంగా లాభార్జనే ధ్యేయంగా సమాన అవకాశాలు, సామాజిక స్పృహ కొరవడడంతో నిరుద్యోగ యువత ఆశలు, ఆశయాలు ఆవిరైపోతున్నాయి. విద్యార్హతలకు తగిన ఉద్యోగంలేక, స్వయం ఉపాధిలో కూడా ప్రభుత్వాల సహకారం అందక ఆర్థికసమస్యలు, పేదరికం లాంటి ఎన్నోకారణాలు ఉన్నప్పటికీ, బతుకుగడవడం కోసం ఏదో చిరుఉద్యోగాలతో జీవనం గడుపుతున్నారు. ఉన్నత చదువులైన డిగ్రీలు, పీజీలు చదివినా సరైన ఉద్యోగ అవకాశాలు లేకకొందరు వ్యవసాయంచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నారు. ఎన్నోఏళ్లుగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంపాదించిన సంపాదనంతా ధారబోసి చది



వించిన చదువు (పిజి, డిగ్రీ)లు తిండి పెట్టలేకపోతున్నాయనే ఆవేదనలో నిరుద్యోగ యువత అరకొర ఆదాయంతో బతుకుబండి లాగడమే దుర్భరంగా మారింది. మరోవైపు పాలకుల హామీలు గాలి మాటలు, నీటి మూటలు కావడంతో నైరాశ్యం చెందినయువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తుంటిమి. అయినా అధికార గద్దె ఎక్కడానికి ఓట్లు దండుకున్న పాలకులకు కనికరం లేదు. అంతే కాదు ప్రభుత్వాలు మారుతున్నా వీరి ప్రధాన డిమాండ్ 'నిరుద్యోగ సమస్య'ను చిత్తశుద్ధితో నిర్మూలించలేకపోతున్నారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఇ ఈ) నుండి వచ్చిన డేటా ప్రకారం భారతదేశంలో నిరుద్యోగ రేటు జూన్ 2004లో 8 నెలలు గరిష్టస్థాయి 9.2 శాతానికి పెరిగింది. ఇది అంతకుముందు నెలలో ఏడు శాతంగా ఉండింది. శ్రామికశక్తిలో ఉన్నవారిలో నిరుద్యోగం, చురుకుగా పనిని కోరుకునే వ్యక్తుల నిష్పత్తిని నిరుద్యోగ రేటు ప్రతిబింబిస్తుంది. జూన్ 2023లో 15.1 శాతంతో పోలిస్తే జూన్ 2024లో స్త్రీ నిరుద్యోగిత రేటు జాతీయ సగటు కంటే 18.5 శాతానికి చేరుకుంది. పురుషుల నిరుద్యోగ రేటు 7.8 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలు నిరుద్యోగంలో గణనీయమైన పెరుగుదలను చవిచూశాయి. జూన్ 2023లో 8.8 శాతం నుండి జూన్ 2024లో ఈ రేటు 9.3 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాలలో చిన్న పెరుగుదల కనిపిస్తుంది. నిరుద్యోగిత రేటు మేలో 8.6 శాతం నుండి జూన్ 2024కి వచ్చేసరికి 8.9 శాతానికి పెరిగింది. ఉపాధి కల్పనను ఓ హక్కుగా ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించినప్పటికీ అందుకు అయ్యే ఖర్చు జిడిపిలో మూడు శాతానికి మించదు. ప్రజలకు ఉపాధి కల్పన హక్కును కల్పించేలా పార్లమెంట్లో చట్టం చేయాల్సిఉంటుంది. ప్రపం చంలో 90 శాతం వ్యాపారం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారానే జరుగుతుంది. ఈ పరిశ్రమలే 70 శాతంవరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో సగం ఈ రంగాల ద్వారానే వస్తుంది. మనదేశం కూడా ఈ రంగాలను ప్రోత్సహిస్తూ, వాటిద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలి. ఇది పాలకుల చిత్త శుద్ధిపైనే ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండడం అతడు లేదా ఆమె చేసే తప్పు కాదు. ముమ్మాటికి ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థదే ఆ తప్పు. ఆ వ్యవస్థకు నిరుద్యోగ నిర్మూలన చేత కాదనేది నిర్ధారణ అవుతుంది. ఉద్యోగ, ఉపాధి కల్పన ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి. రాజ్యాంగపరమైన గ్యారంటీ ఇవ్వాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డట్టే ఉద్యోగ, ఉపాధి కల్పన హక్కుకు కూడా గ్యారంటీ కల్పించాలి. ఏ నిరుద్యోగి యాచకుడు కాదు? ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యత. సంపన్నుల సంపదపై అదనపు పన్నుతోనే నిరుద్యోగాన్ని సమూలంగా నిర్మూలించవచ్చు. యువశక్తిని నిర్లక్ష్యం చేస్తే సమాజంలో విపత్కర పరిస్థితులకు దారితీస్తుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగాల భర్తీ అంటూ హడావుడి చేసి, ఆశలు రేపి ఆ తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు మారాలి. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనిస్తూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సంపన్నుల సంపదపై అదనపు పన్ను విధించి నిరుద్యోగ పెనుభూతాన్ని దేశం నుండి తరిమివేయాలి. •

# 'కిల్లింగ్ హంటర్లు'గా కోచింగ్ సెంటర్లు!

ఐ.ప్రసాదరావు

దేశంలో సుమారు 1960 దాటిన తర్వాత నిరుద్యోగం పెరుగుతూ, గత దశాబ్దకాలంగా ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తారాస్థాయికి చేరుకుంది. ప్రతీ సంవత్సరం లక్షల మంది విద్యార్థులు పలు రకాల చదువులు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల కోసం, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాల కోసం తగిన తర్ఫీదు, శిక్షణ, నైపుణ్యాలు సాధించడానికి దేశవ్యాప్తంగా ఉన్న అనేక కోచింగ్ సెంటర్లలో చేరుతున్నారు. న్యూఢిల్లీ, సూరత్, కోట, హైదరాబాద్, నంద్యాల, అవనిగడ్డ, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలు పట్టణాల్లో పేరు పొందిన కోచింగ్ సెంటర్లో వేల సంఖ్యలో చేరుతున్నారు. మంచి ఉద్యోగం సంపాదించి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి అనే ఉద్దేశ్యంతో సౌకర్యాలు లేకపోయినా అనేక కోచింగ్ సెంటర్లో చేరి లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు. ఇది ఇప్పుడు అందరినీ కలవరం పెడుతున్న సమస్య. ఉద్యోగమా, ప్రాణ రక్షణా? ఏది ముఖ్యం అంటూ మనలను వేధిస్తున్న ప్రశ్న. ఎవరిని అడిగినా ప్రాణమే కదా ముఖ్యం అని అంటారు. మరి ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు, వివిధ పాలక అజమాయిషీ సంస్థలు, యాజమాన్యం విద్యార్థుల రక్షణకు ఇస్తున్న గ్యారంటీ ఏమిటి? తేల్చవలసిన సమయం ఆసన్నమైంది. గతంలో సూరత్‌లో జరిగిన ప్రమాదం మరవకముందే, నేడు న్యూఢిల్లీలోని ఒక కోచింగ్ సెంటర్‌లో జరిగినప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మరణించడం దేశం మొత్తాన్ని ఆందోళనకు గురి చేసింది. తర్ఫీదు కోసం వెళ్లిన విద్యార్థులు తనువు చాలించుట ఎంతో బాధాకరం. దీనికి బాధ్యులెవరు? ముమ్మాటికీ పాలక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. ప్రభుత్వాలు అధికారులు అన్నింటికన్నా యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలి. లక్షలు, వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ సెంటర్లు కనీసం విద్యార్థులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదు. ఇరుకైన తరగతి గదుల్లో వందలకొద్దీ విద్యార్థులను కూర్చోబెట్టి బోధిస్తున్నారు. అపార్ట్మెంట్‌లో బాగాపై అంతస్తులో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ఇరుకైనా మార్గాలు, మెట్లు, ఏదైనా ఫైర్ యాక్సిడెంట్స్, షార్ట్ సర్క్యూట్‌వంటి ప్రమాదాలు జరిగితే ఏమిటి భద్రత? ఎవరు బాధ్యులు? ఈ విషయాలన్నీ ఇకనైనా ప్రభుత్వాలు, పాలక సంస్థలు దృష్టిసారించాలి. కోచింగ్ సెంటర్లు నిబంధనలు పాటిస్తున్నారా? ఫైర్ సేఫ్టీ మెజర్స్ తీసుకుంటున్నారా? తరగతి గదుల్లో గాలి వెలుతురు వస్తుందా? గది సామర్థ్యానికి అనుగుణంగా విద్యార్థులు ఉన్నారా? టాయ్లెట్ ఫెసిలిటీస్ ఎలా ఉన్నాయో పరిశీలన చేయాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. బిల్డింగ్ కోడ్ అనుసరించి నియమ నిబంధనలు పాటించేటట్లు చూడాలి. ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలు వృద్ధిలోకి రావాలని, తలతాకట్టుపెట్టి మరీ చదువులు కోచింగ్‌లు ఇప్పిస్తున్నారు. ఉద్యోగం మాట ఎలాఉన్నా ఊపిరి తీసేవిధంగా విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఉంటే ఎలా? ప్రభుత్వాలు, అధికారులు ఏమి తనిఖీ చేస్తున్నారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్నారు తప్పా, ప్రమాదాలు జరగకుండా ఏంచర్యలు తీసుకోవాలో ఆలోచన చేయడం లేదు. దేశంలో దాదాపు ప్రతీనగరం, పట్టణంలోపలు రకాల కోచింగ్ సెంటర్లు, విద్యాసంస్థలు నడుస్తున్నాయి. వీటిపై నిఘా, నియంత్రణ ఉంచాలి. బేసిమెంట్, సెల్లార్, పార్కింగ్ ప్రాంతాల్లో కూడా కోచింగ్ సెంటర్లు, లైబ్రరీలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా అపార్ట్మెంట్ గదుల్లో, ఇరుకు గదుల్లో, చిన్నచిన్న ఇల్లులో ఈకోచింగ్ సెంటర్లు, విద్యాసంస్థలు, హాస్టల్స్, వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. వీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అదేవిధంగా కంప్యూటర్, లాప్‌టాప్ వంటి వాటికి సామర్థ్యానికి మించి కరెంటు కనెక్షన్లు ఇస్తున్నారు. మెయిన్‌టెనెన్స్ సరిగా చేయడంలేదు. మరి ఏమైనా ప్రమాదం జరిగితే ఏమిటిపరిస్థితి. ఇకనైనా గతంలో సూరత్, నేడుఢిల్లీలో జరిగిన ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వాలు, స్థానిక పరిపాలనా సంస్థలు, యాజమాన్యం, అధికారులు, విద్యాశాఖ, విద్యుత్‌శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వివిధ చదువులు చదివే విద్యార్థులకు, ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకునే వారికి పూర్తిభద్రత, రక్షణ కల్పించాలి. ఫీజుల కన్నా ప్రాణాలు విలువైనవి అని గ్రహించాలి. •

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నది. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో 'డిజాస్టర్' అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవకారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం, కరవు 189శాతం, మహమ్మారులు 15 శాతం, భూకంపాలు, సునామీలు 8 శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11శాతం, అగ్నిపర్వతాలు ఒక శాతం, కీటకదాడులు 1 శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తు వల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్టు ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తినష్టం అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20 యేళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 యేళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్‌లో యేటా 10 బిలియన్ల డాలర్ల నష్టం జరుగుతోంది. మనదేశంలో భూమి వరదలకు 12 శాతం (8శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టుల ప్రకారందేశంలోని 29రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవవైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్రతీర



ప్రాంతం విస్తరించిఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ) ఆంధ్రప్రదేశ్ (7.కి.మీ) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీర ప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పైకోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటుతెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలైన తుఫానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమారంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈరంగం కొన్నినష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హారికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. 2009నాటి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ జీ.వో 23 ప్రకారం పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి ఐదువేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి నాలుగువేల రూపాయలు, బట్టల కోసంరూ.1500, పాత్రల కోసం రూ. 1500, బియ్యం 20 కిలోలు, కిరోసిన్ ఐదు లీటర్లు ఇస్తారు. పర్యావరణ పరిరక్షణచట్టం (1986)కు అనుబంధంగా తీర ప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్)నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమైంది. విదేశీ నౌకానియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడిపడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలుగా విభజించారు. ఆయాప్రాంతాల్లో వివిధ నిర్మాణం చేపట్టడానికి నియంత్రణలు విధించారు. అయితే పలు ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగాఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితేనోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991మధ్యకాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనలు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడఅడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్రప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళప్రయోజక షెల్టర్ల దశాబ్దాలక్రితం నాటి తుఫాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపర్చాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హానికలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరంచేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వవ్యవస్థల స్పందనబట్టి బాధితప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యంకలిగించాలి. •

జమ్మూలో ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్లలో

# 28 మంది మృత్యువాత

## లోక్‌సభలో హోమ్‌శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ వెల్లడి



**న్యూఢిల్లీ, జులై 30:** జమ్మూకశ్మీర్‌లో ఈ యేడాది జులై 21 వరకూ 11 ఉగ్రదాడుల ఘటనలు, 24 ఎన్‌కౌంటర్లు చోటుచేసుకున్నాయని, భద్రతా సిబ్బంది, పౌరులు సహా 28 మంది మృతి చెందారని కేంద్ర హోంమంత్రిత్వశాఖ మంగళవారం లోక్‌సభలో తెలిపింది. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు తగ్గుముఖం పట్టాయని హోమ్‌శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఈ యేడాది జులై 21వ తేదీ వరకు 14 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మృతి చెందారని, గత యేడాది 46 ఉగ్రవాద ఘటనలు, 48 ఎన్‌కౌంటర్లలో 30 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. 2018 జమ్మూకశ్మీర్ రాష్ట్రంగా ఉన్నప్పుడు 229 టెర్రరిస్ట్-ఇనీషియేటెడ్ ఇన్సిడెంట్లు, 189 ఎన్‌కౌంటర్లు, కౌంటర్ టెర్రర్ ఆపరేషన్లలో 146 మంది (91 మంది భద్రతా సిబ్బంది, 55 మంది పౌరులు) మరణించారని చెప్పారు. అదే యేడాది 1328 రాళ్ల రువ్వుడు ఘటనలు, 52 ఆర్గనైజ్డ్ హర్తాళ్లు జరిగాయని మంత్రి వివరించారు.

**ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్':** ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చినప్పటి నుంచి ఉగ్రవాద ఘటనలు జమ్మూ కశ్మీర్‌లో తగ్గుముఖం పట్టాయని నిత్యానంద రాయ్ చెప్పారు. శాంతి, సుస్థిరతల కోసం భద్రతా చర్యలు పటిష్ట మయ్యాయని వివరించారు. ఉగ్ర నిధులపై విరు చుకుప డటం, టెర్రరిస్టులు, వారి అసోసియేట్లకు చెం దిన ఆస్తులు జప్తు, సంఘ వ్యతిరేక సంస్థలపై నిషేధం, చొరబాట్ల నిరోధానికి బహుళ అంచెల వ్యూహం అమలు, అధునాతన భద్రతా సామగ్రి సమకూర్చడంవంటి చర్యలను ప్రభుత్వం తీసుకుందనితద్వారా జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని తుడిచివేసేందుకు కీలక చర్యలు తీసుకుందని వివరించారు.

# ప్రచారంలో కమలా హారిస్ దూకుడు

## 3.60 లక్షల మంది వలంటీర్ల మద్దతు



**వాషింగ్టన్, జులై 30:** అమెరికా అధ్యక్ష పోటీకి సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు డెమోక్రాట్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే భారీ మొత్తంలో విరాళాలు వెల్లువెత్తుతుండగా.. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది వలంటీర్లు చేరడం విశేషం. దేశ అధ్యక్షుడు జోబైడెన్ రేసు నుంచి వైదొలగిన తర్వాత.. కమలా హారిస్‌కు డెమోక్రటిక్ పార్టీ నుంచి పోటీకి మార్గం సుగమమైంది. దీంతో షికాగోలో వచ్చే నెల జరగనున్న పార్టీ జాతీయ సమావేశంలో ఆమె అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ క్రమంలో పార్టీలో ఆమెకు మద్దతు కూడా పెరుగుతోంది. ప్రచారం ప్రారంభించిన వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను ఆమె బృందం సేకరించడం గమనార్హం. వీటిలో ఎక్కువ మొత్తం కొత్త మద్దతుదారుల నుంచే అందినట్లు తెలుస్తోంది. 'కమలా హారిస్ ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రోజురోజుకు విశేష ఆదరణ లభిస్తోంది. ఒక వారంలోనే 200 మిలియన్ల డాలర్ల విరాళాలు సేకరించాం. అయితే.. ఇందులో మూడిం రెండు వంతుల విరాళాలు కొత్త మద్దతుదారుల నుంచే అందాయి. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది భాగమయ్యారు' అని హారిస్ ఫర్ ప్రెసిడెంట్ బాటిల్‌గ్రౌండ్ స్టేట్స్ డైరెక్టర్ డాన్ కన్నినెన్ వెల్లడించారు. కాగా.. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు 100 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ తీవ్రంగా యత్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.

# 'పెన్షన్ జాప్యం'పై సుప్రీం కోర్టు ఆగ్రహం

## కేంద్ర ప్రభుత్వానికి రూ.2 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ, జులై 30:** భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో యేళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ. 2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం నవంబరు 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

పదవీవిరమణ పొందిన అధికారుల పింఛనుకు సంబంధించి నెలకొన్న సమస్యలపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవన ఖన్నా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసం విచారించింది. ఈ క్రమంలో యేళ్ల తరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబరు 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10 శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. కేంద్రం తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టి వాదిస్తూ.. 'క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి' అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

# ఇంకా జాడ తెలియని 12మంది విద్యార్థులు

## ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఉదంతంపై ఎంపి పప్పు యాదవ్



**న్యూఢిల్లీ, జులై 30:** ఓల్డ్ రాజింద్రనగర్‌లోని ఐఎఎస్ కోచింగ్ సెంటర్‌లోని సెల్లార్‌ను వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో లోక్‌సభ ఎంపి పప్పుయాదవ్ మంగళవారం నాడు కీలక వ్యాఖ్యలు చేశారు. కోచింగ్ సెంటర్‌లోని 10 నుంచి 12 మంది విద్యార్థుల జాడ ఇప్పటికీ తెలియకుండా ఉందని అన్నారు. కోచింగ్ సెంటర్‌లో మృతి చెందిన విద్యార్థులు ముగ్గురు మాత్రమే కాదు. ఆరుగురు మిస్సింగ్ విద్యార్థుల లిస్ట్ కూడా ఉంది. అయితే కనీసం 10 నుంచి 12 మంది ఆచూకీ గల్లంతయినట్లు అనుకుంటున్నాను. వాస్తవాలను దాచి పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి అని యాదవ్ పేర్కొన్నారు. దేశంలో కోచింగ్ సంస్థల విషయంలో ఎలాంటి దూరదృష్టి లేదని, ఎలాంటి గైడ్‌లైన్స్ లేవని పప్పుయాదవ్ అన్నారు. కోచింగ్ సంస్థలను నియంత్రించేందుకు ప్రభుత్వం చట్టం తేవాలని సూచించారు. విద్యార్థులకు ఎక్కడా భద్రత లేదని, వంచనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. కోటలో 900 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, బీహార్ నుంచే అత్యధికంగా 60 శాతం విద్యార్థులు చదువులకోసం బెంగళూరు, కోట, ఢిల్లీ వెళుతున్నారని, యూపిఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే వారిలో ఎక్కువ మంది బీహార్ విద్యార్థులే ఉంటున్నారని చెప్పారు. బీహార్ ప్రజలు ఇతర రాష్ట్రాల్లో తమ పిల్లల చదువులకు రూ.40,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం మాత్రం వారి భద్రతపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాగా మరోవైపు యుపిఎస్సీ ఆశావహుల మరణంపై ఢిల్లీ ఓల్డ్ రాజేంద్రనగర్‌లో విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు. భారీ వర్షాలతో కోచింగ్ సెంటర్‌లోని సెల్లార్‌లోకి వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఇతమిథంగా మృతుల సంఖ్య వెల్లడించాలని నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ కోచింగ్ సెంటర్లపై కొరడా : మేయర్ షెల్లీ ఒబెరాయ్



**న్యూఢిల్లీ, జులై 30:** ఢిల్లీలో పలు కోచింగ్ సెంటర్లను అక్రమంగా బేస్‌మెంట్స్‌లో నడిపిస్తున్నారని మేయర్ షెల్లీ ఒబెరాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ చట్టాలను కోచింగ్ సెంటర్ నిర్వాహకులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని ఆమె ఆరోపించారు. అక్రమంగా నడుస్తున్న అన్ని కోచింగ్ సెంటర్లపై తాము కఠిన చర్యలు చేపడతామని షెల్లీ ఒబెరాయ్ హెచ్చరించారు. ఈ కోచింగ్ సెంటర్ల నిర్వాకానికి బాధ్యులైన అధికారులపైనా చర్యలు ఉంటాయని చెప్పారు. సంస్కృతి అకాడమీ బేస్‌మెంట్‌లో చట్టవిరుద్ధంగా కోచింగ్ సెంటర్ నడుస్తోందని, ఇది ఎంసిడి నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. ఎంసిడి ఇలాంటి నిర్మాణాలపై కొరఢా ఝుళిపిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఢిల్లీ అంతటా అక్రమ కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కాగా, ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన ఈ ఘటనపై ఉవ్వెత్తున నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇక ఈ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజ్యసభలో మాట్లాడారు. కోచింగ్ సెంటర్‌లో జరిగిన దురదృష్టకర ఘటనలో ముగ్గురు యుపిఎస్సీ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం ఉందని, జవాబుదారీతనం నెలకొనేలా చూస్తే ఇలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటం తమ బాధ్యతని మంత్రి వివరించారు.

మనీలాండరింగ్ కేసులో మాజీ మంత్రికి ఊరట..

## నవాబ్ మాలిక్‌కు బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు



**ముంబయి, జులై 30:** మనీలాండరింగ్ కేసులో ఎన్సీపి నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి నవాబ్ మాలిక్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆయనకు బెయిల్‌ను మంజూరు చేసింది. కిడ్నీ వ్యాధితో పాటు పలు సమస్యలతో బాధపడుతున్నానంటూ మాలిక్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. రెగ్యులర్ బెయిల్‌పై హైకోర్టు ఆదేశాలు ఇచ్చే వరకు ఉపశమనం కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఆరోగ్య సమస్యలతో బాంబే హైకోర్టు బెయిల్‌ను నిరాకరించడంతో ఈ నెల 31న నవాబ్ మాలిక్ సుప్రీంకోర్టు తలుపుతట్టారు. బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించి బెయిల్‌ను మంజూరు చేసింది.

గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీం, అతని సహచరులతో సంబంధాల కేసులో ఫిబ్రవరి 2022లో నవాబ్ మాలిక్‌ను ఇడి అరెస్టు చేసింది. గత ఎనిమిది నెలలుగా మాలిక్ ఆరోగ్యం క్షీణిస్తోందని దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలతో బాధపతున్నారని న్యాయవాది అమిత్ దేశాయ్ హైకోర్టులో వాదనలు వినిపించారు. అయితే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా కిడ్నీ సరిగా పని చేయడం లేదని సూచించే వైద్య నివేదికలు అందించలేదని హైకోర్టు పేర్కొంది.



## సహకార సొసైటీల్లో మహిళలకు 33% రిజర్వేషన్

### దేశంలోని మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్

**డెహ్రాడూన్,జులై 30:** ఉత్తరాఖండ్‌ప్రభుత్వం సహకార వ్యవస్థలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదించింది. భారత్‌లో మొట్టమొదటి రాష్ట్రంగా నారీశక్తి బిల్లును అమలుచేస్తోంది ఉత్తరాఖండ్. గతంలోకూడా ఉమ్మడి పౌరస్మృతి బిల్లును అమలుచేసిన మొట్టమొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ ప్రచారంలోకి వచ్చినసంగతి తెలిసిందే. సీఎం పుష్కరసింగ్ ధామి కేబినెట్ సహకార మంత్రి డా.ధన్‌సింగ్ రావత్ అమలుచేసిన ఈప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించింది. సహకార బ్యాంకులు,సొసైటీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధమేనని రావత్ తెలిపారు. మహిళా సాధికారతలో ఇదొక చరిత్రాత్మక మైలురాయి వంటిదని మంత్రి రావత్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనితో రాష్ట్రంలోని వివిధ సహకార సొసైటీలు, జిల్లా సహకార బ్యాంకులు, బహుళ ప్రయోజనకారి సహకార సొసైటీలు, రాష్ట్రస్థాయి సహకార సొసైటీల్లో మహిళలకు కేటాయించేందుకు ఈ రిజర్వేషన్లు అమలుకు వస్తాయన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనుప్రోత్స హించాలన్నదే తమ అభిమతమని రాష్ట్రమంత్రి అన్నారు. సహకార రంగంలో కూడా వారి నాయకత్వాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ రిజర్వేషన్లు అమలుచేయడం ద్వారా దేశంలోనే మొదటి రాష్ట్రంగా ఉత్తరా ఖండ్ నిలిచిందని ధన్‌సింగ్ రావత్ తెలిపారు. సహకార సొసైటీల్లో పురుషుల గుత్తాధిపత్యాన్ని ఈ రిజర్వేషన్‌తో కట్టడిచేసినట్లవుతుందన్నారు.

# దేశ బడ్జెట్‌ను మూడురెట్లు పెంచాం..

### కొత్తకొత్త ఆవిష్కరణలతో ప్రగతిపథంలోకి భారత్

### సిఐఐ సదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జులై 30:** కొత్తకొత్త ఆవిష్కరణలతో భారత్ కొత్త ప్రగతిపథంలోకి వెళుతోందని, ఈ ఆవిష్కరణల్లో కొత్త ఒరవడి సృష్టించేందుకు దేశం నిర్మాణాత్మక ప్రగతి మార్గంలో దూసుకుపోతోందని ప్రధానిమోడీ అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కొంటూ పారిశ్రామికంగా ముందడుగు వేస్తున్నామని చెప్పారు. పదేళ్లకాలంలో దేశ బడ్జెట్‌ను మూడింతలుచేసామని వెల్లడించారు. భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన బడ్జెట్ అనంతర సదస్సులో మంగళవారం మోడీ మాట్లాడారు. తనమూడోదఫా పాలనలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ఎనిమిదిశాతం వృద్ధిరేటుతో భారత్ దూసుకుపోతోందని అన్నారు. ఈతరుణంలో మనదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారేరోజు ఎంతో దూరంలో లేదని, ప్రపంచ వృద్ధిలో మన దేశ వాటా 16శాతంగా ఉందని గత పదేళ్లల్లో మూలధన వ్యయం ఐదురెట్లుపెరిగి 11.11 లక్షలకోట్లకుచేరిందని చెప్పారు. ఇపుడు భారత్‌లో 1.40 లక్షల స్టార్టప్ కంపెనీలున్నాయని, ముద్రాపథకం కింద రుణాలు తీసుకుని ఎనిమిది కోట్లమంది వ్యాపారాలుచేస్తున్నట్లు తెలిపారు. పదేళ్లలో సుమారు 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశామని సులభతర జీవనం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనపై మా ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించిందని మోడీ తెలిపారు. మహమ్మారి సమయంలో మనం వృద్ధి గురించి చర్చలు జరిపేవారమని, త్వరలోనే భారత్ అభివృద్ధిపథంలో నడుస్తుందని తాను ఆనాడే చెప్పానన్నారు. ఇపుడు అదే నమోదవుతున్నదని గుర్తుచేసారు. కరోనాతో పోరాటం తర్వాత కూడా భారత్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లామనిమోడీ మాట్లాడారు. జులై 23న పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌నుప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దానిపై పరిశ్రమ వర్గాలనుంచి సానుకూల అభిప్రాయం వ్యక్తం అయింది. సామాన్యుడి ప్రయోజనాలపై దృష్టిపెడుతూనే ఆర్థికలోటును పూడ్చేందుకు ప్రయత్నాలుచేసారని భారత పారిశ్రామిక సంఘాల సమాఖ్య సిఐఐ అభిప్రాయం వ్యక్తంచేసింది.



# భార్యను అడవిలో ఇనుపగొలుసులతో బంధించిన భర్త

### మాజీ భర్తకోసం పోలీసులు విస్తృత గాలింపు



**ముంబయి,జులై 30:** తన అమెరికా భార్యను అడవుల్లోకి తీసుకెళ్లి ఇనుపగొలుసులు వేసి చెట్టుకు కట్టేసి వెళ్లిపోయిన భర్తపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేసారు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఉన్న అడవిలో ఆమె చెట్టుకు కట్టేసి ఉండగా ఒక గొర్రెల కాపరి గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీనితో పోలీసులు వెంటనే అప్రమత్తం అయి అడవికి వెళ్లి ఆమెను విడిపించారు. ఆమెకు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె ఇచ్చిన ఫిర్యాదునుచూస్తే పోలీసులే నివ్వెరపోయారు. సింధుదుర్గ్ జిల్లాలోని సోనుర్లి గ్రామం సమీపంలో ఉన్న అడవిలో ఆమె భర్త ఈ 50 ఏళ్ల అమెరికా భార్యను వదిలించుకోవాలనే లక్ష్యంతోనే ఇలాచేసినట్లు తేలింది. ఆమె అరుపులను అటుగా వెళుతున్న గొర్రెల కాపరి విని పోలీసులకు ఫిరానయదుచేసాడు. ఆమెను గొలుసులతో కట్టేసి ఉంచారని చెప్పడంతో హుటాహుటిన ఆప్రాం తానికి వెళ్లిన పోలీసులు ఆమె ఆధార్‌కార్డ్‌ను అమెరికా పాస్‌పోర్టును గుర్తించి ఆధార్‌కార్డుపై తమిళనాడు చిరునామాను కూడా గుర్తించారు. ఆమెను లలితా కాయిగా ఆధార్ కార్డులో పేరు ఉన్నట్లు చూసారు. ఆమె వీసా కాలపరిమితి తీరిపోయింది. గత పదేళ్లుగా ఆమె భారత్‌లోనే నివసిస్తోందని పోలీసులు తెలిపారు. సమీపం లోనే ఉన్న గోవాకు చికిత్సకోసం పోలీసులు ఆమెను తరలించారు. మానసిక సమస్యలతో ఆమె బాధపడుతోందని వైద్యులు తెలిపారు. ఆమెవద్ద వైద్యులు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్లను కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. ఆసుపత్రిలో ఆమె రాసిచ్చిననోట్ అధికంగా ఆమె మాజీ భర్తపై హత్యాయత్నం కేసును నమోదు చేసారు. ఆమె వ్యక్తిగతభద్రతకు ముప్పుతెచ్చిన అభియోగాలుకూడా ఆమెపై నమోదయ్యాయి. అక్రమంగా ఆమెను అడవిలో కట్టేసిన సంఘటనపైనా భారతీయ న్యాయసంహిత (బిఎన్‌ఎస్) ఆధారంగా కేసులు నమోదుచేసినట్లు సింధుదుర్గ్ ఎస్పీ సౌరభ్ అగర్వాల్‌కేసులు నమోదుచేసారు. మహిళా వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదుచేయాల్సి ఉంది. మాజీ భర్తకోసం పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. అయితే ఆమె చెపుతున్నట్లు ఆమె మాజీభర్త ఆమెను గొలుసులతో కట్టేశాడని చేస్తున్న ఫిర్యాదుపైనా పరిశీలనచేస్తామని చెప్పా రు. ఆమె రాసిన లేఖలోని ప్రతి అంశంపైనా దర్యాప్తుచేస్తామని తెలిపారు. ఆమెవద్ద ఉన్న వైద్యుల చీటీలను రికవరీచేసిన పోలీసులు ప్రస్తుతం ఆమె మానసిక ఆనారోగ్యంపై చికిత్స పొందుతున్నట్లు తేలిందని ఎస్పీ చెప్పారు. ఆమెకు స్కిజోఫ్రీనియా వ్యాధి ఉన్నట్లు పోలీ సులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం పోలీసు బృందాలు తమిళనాడు, గోవాల్లో ఆమె భర్తను పట్టుకునేందుకు విస్తృత

# బెంగాల్ స్పీకర్‌పై బిజెపి అవిశ్వాసం నోటీసు




**కోల్‌కత్తా, జులై 30:** పశ్చిమబెంగాల్ స్పీకర్ బిమన్ బంధోపాధ్యాయ్‌పై బిజెపి శాసనసభా పక్షం ఎమ్మెల్యేలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈమేరకు 50 మంది బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ కార్యదర్శి సుకుమార్ రాయ్‌కు మంగళవారం మధ్యాహ్నం నోటీసును అందచేసారు. శాసనసభలో బిజెపి పక్ష నాయకుడు సువేందు అధికారి సుకుమార్‌రాయ్ కార్యాలయానికి వెళ్లి ఈ తీర్మానం ప్రతిపాదనను అందచేసారు. గత ఏడాది కూడా బిజెపి శాసనసభా పక్షం ఇదే తరహా అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్‌పై ప్రతిపాదించింది. అంతేకాకుండా ఈ అవిశ్వాసంపై చర్చకు పట్టుబట్టింది. అయితే ఆనాడు స్పీకర్ ఈ తీర్మానం ప్రతిపాదనను అనుమతించారు. ఇపుడు తాజాగా మళ్లీ అవిశ్వాసం ప్రతిపాదన వచ్చింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం మొత్తం 18 పాయింట్లను స్పష్టంచేస్తూ బందోపాధ్యాయ్ స్పీకర్‌గా సభనుంచి ఎందుకు తొలగించరాదో తెలపాలంటూ ఈ ప్రతిపాదనల్లో స్పష్టంచేసారు. ప్రతిపక్షం ప్రతిపాదించిన ఈ తీర్మానం అయినాకూడా స్పీకర్ డిస్మిస్ చేస్తున్నారని, ప్రజాప్రయోజనాలున్న వాటికిసైతం స్పీకర్ టిఎంసికి వంతపాడుతూ డిస్మిస్‌చేసు న్నారు. అసెంబ్లీ కార్యదర్శికి ఇచ్చిన తర్వాత అధికారి మ ఆట్లాడుతూ స్పీకర్ రాజ్యాంగ నిబంధనలను అన్ని కోణాల్లోను ఉల్లంఘిస్తున్నారని, ఒక స్పష్టమైన రాజకీయ పార్టీకి అనుగుణంగా ఆయన వ్యవహరిస్తూ స్పీకర్ కుర్చీని కూడా అవమానిస్తున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగపదవిలో ఉన్న స్పీకర్ నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ప్రతిపక్ష వాణిని నిరంతరం తొక్కిపెట్టేందుకే ఆయన ప్రయత్నించారని ఆరోపించారు. కీలకమైన అంశాల్లో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. అందువల్లనే తాము అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం ఈ ప్రతిపాదనను అవహేళన చేసింది. తన నాయకత్వం కాపాడుకునేందుకే ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి ఇలాంటి కారుచౌక ట్రిక్కులకు పాల్ప డుతున్నారని పార్టీ ప్రతిష్టను కాపాడుకోవడం కోసం ఇలా అలవికాని చర్యలకు పాల్పడుతున్నట్లు టిఎంసి నాయకులు ప్రతివిమర్శలుచేసారు.

# ట్రంప్ ఫొటోపై ఫేస్‌బుక్ క్షమాపణలు!




**వాషింగ్టన్, జులై 30:** ట్రంప్‌పై కాల్పులు జరిగిన సమయంలో తీసిన ఒరిజనల్ ఫొటోను తమ సిస్టమ్ పొరపాటుగా ఫొటోగా గుర్తించినట్లు ఫేస్‌బుక్ పేర్కొంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం సమయంలో ఆయన పిడికిలి బిగించి ఉన్న ఫొటోను నకిలీగా గుర్తించడంపై ఫేస్‌బుక్ క్షమాపణలు తెలిపింది. ఫ్యాక్ట్ చెక్‌లో భాగంగా ట్రంప్ ఫొటోలను పరిశీలిస్తున్న సమయంలో ఒరిజినల్ పొటోను సిస్టమ్ ఫేక్‌గా గుర్తించిందని ఫేస్‌బుక్ వెల్ల డించింది. ఈ విషయంపై మెటా పబ్లిక్ ఆఫైర్స్ డైరెక్టర్ డాని లివర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ట్రంప్ ఫొటోలను ప్యాక్ట్ చెక్ చేస్తున్న సమయంలో అతడి చుట్టూ ఉన్న రహస్య ఏజెంట్లు నవ్వుతున్నట్లు ఉన్న ఓ పొటోను ఫేక్‌గా గుర్తించిన సిస్టమ్.. ఒరిజనల్ పొటో కూడా ఫేక్ అని తప్పుడు లేబులింగ్ ఇచ్చింది. సిస్టమ్‌లో సాంకేతిక సమస్యల కారణంగా ఒక్సోరా ఇలా జరుగుతుంది. పొరపాటును గుర్తించి సరిదిద్దుకున్నాం. క్షమాపణలు తెలియ జేస్తున్నాం అని డాని లివర్ రాసుకొచ్చారు. ఇటీవల పెన్సిల్వేనియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

అయితే ఆ సమయంలో తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయ పడలేదు. పైకి లేచి ఫైట్..ఫైట్ అంటూ నినా దాలు చేశారు. దీనికి సంబంధించిన పొటోలు, సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రంప్ పిడికిలి బిగించిన నినదిస్తున్న ఫొటో, వీడి యోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రంప్ పిడికిలి బిగించి నినదిస్తున్న పొటో అసోసియేటెడ్ ప్రెస్ ఫొటోగ్రాఫర్ ఇవాన్ వుక్కీ తీశారు. ఆ ఘటన తర్వాత ట్రంప్‌కు విజయావకాశాలు భారీగా పెరిగినట్లు పోల్‌స్టర్ తన నివేదికలో వెల్లడించింది.

# జార్ఖండ్‌లో రైలు ప్రమాదం: ముగ్గురు మృతి, 20 మందికిగాయాలు

**రాంచి, జులై 30:** తాజాగా జార్ఖండ్‌లోని ముంబయి -హౌరా -ముంబ మెయిల్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, 20మందికిపైగా గాయపడ్డారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వరుస రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయంటూ మోడీ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. సరిగ్గా అలాంటి వేళ జమ్మునుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో పంజాబ్‌లోని కాసుబేగ్ రైల్వే స్టేషన్‌లో రైలును నిలిపివేశారు. అనంతరం ప్రయాణికులను దింపి వేసి రైలులో ముమ్మర తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా బాంబు స్క్వాడ్, అగ్నిమాపక దళంతోపాటు వైద్య బృందాలు సైతం కాసు బేగ్ రైల్వేసేషన్‌కు చేరుకున్నాయి. పంజాబ్ లోని ఫిరోజ్‌పూర్ స్టేషన్ దాటిన అనంతరం జోధ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బాంబు పెట్టినట్లు పోలీసులకు ఆగంతుకుడు ఫోన్ చేశాడు. దీంతో ఫిరోజ్‌పూర్‌కు 10కిలోమీటర్ల దూరంలో కాసుబేగ్ రైల్వే స్టేషన్ వద్ద ఈ ఎక్స్‌ప్రెస్ రైలును నిలిపి వేశారు. ఈ సందర్భంగా ఫిరోజక్ష్‌పూర్ జిల్లా ఎస్పీ రణధీర్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఎస్పీ రణధీర్ మాట్లాడుతూ పరిస్థితి పూర్తిగా అదుపులోను ఉందన్నారు. అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.



# బెట్టింగ్ ముఠాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



కూనవరం, జూలై 30, (ప్రభాతవార్త) : ఆన్‌లైన్‌లో బెట్టింగ్ గేమ్ నిర్వహిస్తున్న 5గురు సభ్యుల ముఠాను అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ పోలీస్ట్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ క్రిస్టోఫర్ మాట్లాడారు. తమకు రాబడిన సమాచారం మేరకు పట్టణంలోని ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అంబికా లాడ్జపై నిర్వహించిన దాడుల్లో బెట్టింగ్ ముఠాను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ దాడిలో నిందితుల వద్ద నుండి 5 ల్యాప్‌టాప్‌లు, 75 మొబైల్ ఫోన్లు, 15 సిమ్ కార్డులు, 19 బ్యాంక్ చెక్‌బుక్‌లు, 25 ఏటిఎం కార్డులు, వైఫై రూటర్‌ను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. నిందితుల్లో అమలాపురం మండలం భట్లపాలెంకు చెందిన మోటూరి దొర సత్య సూర్య మణికంఠ (నాని), మోటూరి మధు పవన్ (సతీష్), కృష్ణాజిల్లా కైకలూరుకు చెందిన భలే ప్రవీణ్‌బాబు,

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని గునుపూడికి చెందిన పంజా సాయి నరసింహ (నాని), గురజాపు సూర్యప్రభు (సూర్య) ఉన్నారని వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని సిఐ తెలిపారు.

# అంగరంగ వైభవంగా కార్తికేయుని రథోత్సవం



శ్రీకాళహస్తిలో రథోత్సవంను నిర్వహిస్తున్న ఆలయ అధికారులు సిబ్బంది

శ్రీకాళహస్తి,జూలై 30 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా వెలసిన కుమార స్వామితిప్ప, ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో జరుగుతున్న మహోత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం 'రథోత్సవం'ను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు చక్కగా ముస్తాబు చేసారు. బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ రథంలో ప్రతిష్టించారు. ముందుగా ఆలంకార మండపంలో ఆలయ ఇఒ ఎస్‌వియస్ఎన్ మూర్తి, ఆలయాధికారులు హారతులిచ్చి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఉత్సవాల నిర్వహణలో సమయపాలనకు సంబంధించి ఆలయ ఇఒ సూచనలతో సిబ్బంది ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు, వారి సిబ్బంది, చిన్నఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యలు సమయపాలనతో గ్రామోత్సవాలను నిర్వహించారు. దాంతో భక్తులు స్వామి అమ్మవార్లను వాహనాలపై దర్శనం చేసుకుంటున్నారు.

**కన్నుల పండువగా రథోత్సవం:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి, అనుబంధంగా కుమార స్వామి కొండపై వవెలసిన సుబ్రమణ్యం స్వామి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. కృత్తిక ఘడియలు మంగళవారం మధ్యాహ్నం వరకు ఉండటంతో రథోత్సవానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ట్రాపిక్‌కు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎఎస్ఐ రియాజ్‌భాషా వారి సిబ్బంది పర్యవేక్షించారు.

**ఇన్‌చార్జిల సమయపాలన:** ఉత్సవాల ఇన్‌చార్జిగా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఆయన సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను సమయపాలనతో నిర్వహించారు. ఆలయం నుంచి ఉత్సవర్లను సమయపాలనతో బయటకు తీసుకురావటానికి ఎఇఒ లోకేష్‌రెడ్డి కృషి అభినందనీయం. ఆలయ ఇన్స్‌పెక్టర్స్ హరియాదవ్,సుదర్శనం నాయుడు నాగభూషణం లకి బాధ్యతలు అప్పగించారు. వారు ఉత్సవాల్ని సమయం ప్రకారం తీసుకు రావటంలో కృషి చేశారు. అలంకార గురుకుల్స్ తో సమన్వయంతో ప్రణాళిక రూపకల్పన చేసుకున్నారు. బోయిలతో పనులు చేయించటంలో ఆయన సఫలీకృతులయ్యారు. రథోత్సవం సందర్బంగా రథాన్ని చక్కగా పూలతో అలంకరించారు. పచ్చతోరణం నిత్య కళ్యాణం అన్నట్లు రథానికి మామిడి తోరణాలు,అరటి చెట్లతో ముస్తాబు చేసి తేరువీధి, నెహ్రూవీధి, సినిమా వీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారువీధుల్లో ఊరేగింపు జరిపారు.

# టిడిపి కార్యాలయంలో రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్

విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ తన వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు ప్రజలు పోటెత్తుతున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే ప్రజలు తరలివచ్చి క్యూలో నిల్చున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న ప్రజల సమస్యలను, కష్టాలను ఓపిగ్గా వింటున్న లోకేశ్ వారి కన్నీళ్లు తుడుస్తూ తానున్నానంటూ భరోసా ఇస్తున్నారు. ఎవరూ అధైర్య పడొద్దని, అందరికీ అండగా ఉంటానిని హామీ ఇస్తున్నారు. ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో నిర్వహించిన ఈ ప్రజా దర్బార్‌లో లోకేశ్ ప్రతి ఒక్కరినీ స్వయంగా కలుస్తూ వినతులు స్వీకరించారు. వారి సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం ఆయా శాఖల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరి నియోజకవర్గం పెద్ద కొండూరుకు చెందిన పి.మాచమ్మ లోకేశ్‌తో తమ సమస్యను చెప్పుకొచ్చారు. గ్రామంలో తనకున్న 60 సెంట్ల భూమి ప్రభుత్వ భూమిగా నమోదైందని తెలిపారు. అడంగల్ లో రికార్డు సవరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మార్కెట్ యార్డులో స్వీపర్ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని జి.వీరమ్మ అనే మహిళ కోరారు. ఆమె విజ్ఞప్తి ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గం శృంగారపురానికి చెందిన మొవ్వా చంద్రశేఖర్ రావు, పొట్లూరి గౌతమ్, కావూరి నరసింహారావు నారా లోకేశ్‌ను కలిశారు. విశాఖ మధురవాడలో నేషనల్ హైవే-5, బీచ్ రోడ్డు విస్తరణలో తమ భూములు కోల్పోయామని, తగిన నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్ధాపురానికి చెందిన ఇరుగుదిండ్ల నాగమ్మ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. గ్రామంలో దశాబ్దాలుగా తన భర్త పేరుపై ఉన్న 5.73 ఎకరాల డి-పట్టా భూమిని వైసీపీ నేతలు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. తప్పుడు దస్తావేజులతో నకిలీ పాసు పుస్తకాలు, రెవెన్యూ రికార్డులు సృష్టించారని తెలిపారు. కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. సదరు ఫిర్యాదుపై స్పందించిన మంత్రి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుండటంతో లోకేష్ వద్దకు జనం భారీగానే వస్తున్నారు. ఉండవల్లి నివాసగృహంలోను, టీడీపీ కేంద్ర కార్యాలయంలోను,.సచివాలయంలోని మంత్రి చాంబర్ వద్ద ప్రజలు లోకేష్‌కు తమ బాధలు చెప్పుకునేందుకు భారీగానే తరలివస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుగుణంగా రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖాల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల దగ్గర నుంచి మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు.వాటి పరిష్కారానికి సంబంధించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వన్యప్రాణులను అక్రమ రవాణా చేసినా.. అటవీ శాఖ ఉద్యోగులపై దాడి చేసినా కఠిన చర్యలు

### పల్నాడు కలెక్టర్, ఎస్పీలతో డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్



విజయవాడ, జూలై30 ,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో వన్య ప్రాణులను, జంతువులను వేటాడి, అక్రమ రవాణా చేసే వారిపై ఉపేక్షించవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యావరణ, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కల్యాణ్ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలోని విజయపురి సౌత్ రేంజ్ అటవీ పరిధిలో వన్యప్రాణి అలుగు ను వేటాడి అక్రమ రవాణా చేసే ముఠాను అదుపులోకి తీసుకొనేటప్పుడు అటవీ శాఖ ఉద్యోగులపై దాడి ఘటనపై మంగళవారం ఉదయం ఆరా తీశారు. వన్యప్రాణులను, అటవీ సంపదకు నష్టం కలిగించినా, అక్రమ రవాణా చేసినా, ఉద్యోగులపై దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం అరణ్య భవన్‌లో నిర్వహించిన గ్లోబల్ టైగర్‌డే కార్యక్రమంలో తను చదువుకొనే రోజుల్లో ఒంగోలులో అలుగును కొందరు వ్యక్తులు కొట్టి చంపడం జరిగిందనే విషయాన్ని ప్రస్తావించానని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మరోసారి ప్రస్తావించారు. విజయపురి సౌత్ అధికారులపై దాడి ఘటనపై పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫోన్లో మాట్లాడారు. ఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు.

ఉద్యోగులపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత పరిసరాల్లోని ప్రజలకు అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.

## కేరళకు ఉదారంగా విరాళాలు

### బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి సిఎంఆర్‌ఎఫ్‌కు విరాళాలు

### రెండురోజుల సంతాప దినాలు

న్యూఢిల్లీ, జులై 30: కేరళలో సంభవించిన ప్రకృతి విపత్తుల్లో మృతులకుటుంబాలను ఆదుకోవడమే కాకుండా సహాయక చర్యలకు కేంద్రంతోపాటు ఇరుగుపొరుగు రాష్ట్రాలు కూడా తమవంతుగా ఉదార సాయం ప్రకటిస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోడీకేరళ సీఎం పినరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. వాయనాడులో సంభవించిన ప్రకృతి విపత్తుకు నా మనసు కకావికలం అయిందని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం చెపుతున్నానని మోడీ చెప్పారు. అంతేకాకుండా గాయాలతోచికిత్స పొందుతున్నవారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు. కేంద్రంనుంచి అవసరమైన అన్ని విధాల సాయం కేరళకు అందిస్తామని ఈ సందర్భంగా ప్రధాని కేరళ సీఎంకు అభయం ఇచ్చారు. కాగాప్రధాని కార్యాలయం మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున పరిహారం, 50 వేలవంతున గాయపడిన వారికి ఆర్థిక సాయం ప్రకటించింది.

## బిసి సంక్షేమంపై దృష్టి పెట్టనున్న సర్కార్

### గతేడాది కంటే నిధుల పెంపు

### గురుకులాలకు రూ. 1045 కోట్ల కేటాయింపు

### అసెంబ్లీలో పద్దు ప్రవేశపెట్టిన సర్కార్

హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో వెనుకబడి తరగతుల వారి అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు అర్థం అవుతోంది. బీసీ సంక్షేమ శాఖకి గతం కంటే ఎక్కువ నిధులను కేటాయించారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ కులాలకి ఇవ్వాల్సిన రుణాలను ఈ ఏడాది ఇవ్వాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 390 ప్రీమెట్రిక్ హాస్టల్స్ ఉండగా.. మరో 310 పోస్టు మెట్రిక్‌న హాస్టల్స్ ఉన్నాయి. వాటిలో చదువుతున్న విద్యార్థులకి 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహణ పద్దుకింద రూ. 178.37 కోట్లను .. ప్రగతి పద్దు కింద రూ. 154.10 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న 7 లక్షల మంది బీసీ విద్యార్థులకి స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం రూ. 1909.32 కోట్లను కేటాయించారు. బీసీ విద్యార్థుల్లో విదేశాలకి వెళ్లి ఉన్నత విద్యను చదువుకోవాలనుకునే వారికి ప్రభుత్వం ఇస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యానిధి కింద రూ. 80 కోట్లను కేటాయించారు. 300 మంది విద్యార్థులకి అవకాశం కల్పించనున్నారు. బీసీ గురుకులాలల్లోని 327 బీసీ గురుకులాలకి ఈ ఏడాది రూ. 1045 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న 10 బీసీ కార్పొరేషన్లు, ఒక ఎంబీసీ కార్పొరేషన్, 11 ఫెడరేషన్లు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ప్రత్యేక సంక్షేమ బోర్డుకి నిధులను కేటాయించారు. ఈ ఏడాది వీటన్నింటికీ కలిపి రూ. 2359.04 కోట్లను కేటాయించారు. వెనుకబడిన తరగతుల కుటుంబాలలో ఆర్థిక నిస్సహాయతను అధిగమించడానికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకంను కొనసాగిస్తోంది.

# అభివృద్ధి పథకాల అమలు, పర్యవేక్షణలో పంచాయతీలది కీలకపాత్ర

### అసెంబ్లీలో రూ. 9,341.56 కోట్ల పద్దు ప్రతిపాదించిన మంత్రి సీతక్క

హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త: ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ సంస్థల సొంత వనరులను పెంచుకోవడంతో పాటు వారి ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా ప్రజల సంక్షేమాన్ని చూడటమే కాకుండా ప్రభుత్వం అభివృద్ధి పథకాల అమలు, పర్యవేక్షణలో స్థాల స్థాయిలో పంచాయతీరాజ్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మంగళవారం 2024-25 సంవత్సరానికి సంబంధించి గ్రాంట్స్ కోసం డిమాండ్‌లను మంత్రి సీతక్క శాసనసభలో ప్రవేశపెట్టారు. అందులో భాగంగా పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రూ.9,341.56 కోట్లను ప్రతిపాదించారు. పంచాయతీలలో కీలక పాత్రను పరిగణనలోకి తీసుకుని, స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవాన్ని మెరుగుపరిచేందుకు, స్థాల స్థాయిలో ప్రజలకు వారి సేవలను మెరుగపరిచేందుకు ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాన్ని విడుదల చేస్తుందన్నారు. జిల్లా పరిషత్‌లకు రూ.1274.76లక్షలు, మండల పరిషత్‌లకు కేటాయించనున్నారు.



రూ.5409.30లక్షలు, పంచాయతీలకు రూ.8516.33 లక్షలను కేటాయించారు.

15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ కింద గ్రామ పంచాయతీలకు, మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజా ప్రజాపరిషత్‌లకు 85శాతం, 10శాతం, 5శాతం నిష్పత్తిలో కేటాయించబడతాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా రూ.151400.00 లక్షలు కేటాయించబడతాయన్నారు. జిల్లా పరిషత్‌లకు రూ.5713.00 లక్షలు, మండల పరిషత్‌లకు రూ.11426.00లక్షలు, గ్రామపంచాయతీలకు రూ.91733.23లక్షలు కేటాయించనున్నారు. రాష్ట్రంలోని పంచాయతీలను బలోపేతం చేసేందుకు కేంద్ర ఫైనాన్స్ గ్రాంట్‌లతో సమానంగా గ్రామపంచాయతీలకు ప్రభుత్వం గ్రాంట్లను కేటాయిస్తోంది. ఈ గ్రాంట్లు పంచాయతీల ద్వారా పారిశుధ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో చేపట్టే కార్యకలాపాలకు వినియోగించబతాయి. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.151400.00లక్షలలో జనరల్ కాంపోనెంట్‌కు రూ.114261.00లక్షలు కేటాయించారు. జిల్లా పరిషత్‌కుల మొత్తం 250000లక్షలకు, మండల పరిషత్‌లకు రూ.25000 లక్షలు కేటాయించారు.

కాగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సాధారణ ఎన్నికలు నిర్వహించాలి. 2వ సాధారణ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా తయారీని చేపట్టాలి. ఎన్నికల నిర్వహణ కోసం బడ్జెట్‌లో రూ.10కోట్లు కేటాయించారు.

ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద రూ.1500 లక్షలు కేంద్రవాటాటా కేటాయించబడింది. మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీల కార్యాచరణ ప్రణాళికలో ఆమోదించబడిన కార్యకలాపాలకు ఈ మొత్తం ఉపయోగించ బడుతుంది. గ్రామపంచాయతీల ద్వారా చేపట్టే కార్యకలాపాలు, కార్యక్రమాలను పర్యవేక్షించడానికి అమలు చేసేందుకు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ అభివృద్ధి చేస్తున్నట్లు దీని కోసం రూ.2కోటన లరూపాయలను కేటాయించారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతీ ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. ట్రిబ్యునల్ స్థాపన, పరిపాలన కోసం రూ.93లక్షలు కేటాయించారు. అదేవిధంగా రూ.5లక్షల కంటే తక్కువ గ్రాంట్ పొందుతున్న గ్రామపంచాయతీలకు ప్రభుత్వం సహాయం చేస్తోంది. ప్రతి గ్రామ పంచాయతీకి సంవత్సరానికి కనీసం రూ.5లక్ష గ్రాంట్ ఉండేలా చూస్తోంది. అందుకోసం బడ్జెట్‌లో రూ.300లక్షలు కేటాయించినట్లు పద్దులో పేర్కొన్నారు.

## వయనాడుపై పార్లమెంటులో చర్చకు లేవనెత్తిన విపక్ష ఎంపిలు

న్యూఢిల్లీ, జులై 30: వాయనాడు జిల్లాలో నెలకొన్న విషాదం పార్లమెంటులో చర్చకు వచ్చింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ వాయనాడులో నేడుపలుమార్లు కొండచరియలు విరిగిపడ్డాయని, ఇప్పటివరకూ వందమందికిపైగా ప్రాణాలు కోల్పోయారని అన్నారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ముండకై గ్రామంలో నష్టాన్ని అంచనావేయాల్సి ఉంది. రక్షణ మంత్రి, కేరళ ముఖ్యమంత్రితో తాను మాట్లాడాలని, బాధితులకు తక్షణమే పరిహారంపెంచి పంపిణీ చేయాలని అన్నారు. అదేవిధంగా ఇతర విపక్ష సభ్యులు కూడా కేరళను ఉదారంగా ఆదుకోవాలని డిమాండ్‌చేసారు. వాయనాడు, పశ్చిమ కనుమల్లో కొన్నేళ్లుగా ఇలా కొండచరియలు విరిగిపడుతున్నాయని, ఇలాంటి సంఘటనలు దేశంలో పెరిగిపోయాయయని రాహుల్ గాంధీ అన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకులను విచారిస్తాం

### పశ్చిమ మండల డిసిపి వెల్లడి

హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలను విచారిం చేందుకు పోలీసులు నిర్ణయించారు. దీనిపై పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు. ఈ కేసులో నింది తులుగా వున్న వారు ఎంతటి వారినైనా వదిలేది లేదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలు గురు నిందితులను అరెస్టు చేశామని, మరో ఇద్దరు అమెరికాలో తల దాచుకు న్నారని, వీరిని భారత్‌కు రప్పించే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో కీచక టీచర్!



ఉపాధ్యాయుడు రాందాస్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

### విద్యార్థినులపై ప్రభుత్వ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

### చెప్పదెబ్బలతో అతడికి దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

### గతేడాదీ ఇదే తంతు..హెచ్చరించి వదిలేసిన ఉన్నతాధికారులు

### ఉపాధ్యాయుడి అరెస్టు.. పోక్సో చట్టం కింద కేసు నమోదు

### ఘటనపై గిరిజన విద్యాశాఖ విచారణకు ఆదేశం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పాఠాలు చెప్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థినుల పట్ల శాపంలా మారుతున్నారు. గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో ఫిజిక్స్ చెప్పే ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులను శారీరకంగా, మానసికంగా వేధించడంతోపాటు అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతున్న తీరుపై విద్యార్థినులు నెల రోజులుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఈ వేధింపులు తాము ఇక తాళలేమని స్వయంగా తల్లిదండ్రులకు మంగళవారం ఫోన్‌చేసి చెప్పడంతో పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు తరగతిలో నుంచి ఉపాధ్యాయుడిని ఈడ్చుకొచ్చి మరీ చెప్పదెబ్బలతో, పిడిగుద్దులతో దేహశుద్ధి చేశారు. ఈ క్రమంలో పాఠశాలలో జరుగుతున్న సంఘటనను చూస్తున్న విద్యార్థినులు ఒక్కసారిగా అరవడంతో ఆ ప్రాంతమంతా వసతిగృహంలో ఏం జరుగుతుందోనని ఆం దోళన చెందారు. సదరు కీచక ఉపాధ్యాయుడు గతేడాది సైతం విద్యార్థినుల పట్ల ఇదే తీరుతో వ్యవహరించడంతో హెచ్ఎం పీవో, డీడీ దృష్టికి తీసుకెళ్లగా మొదటి తప్పుగా భావించి క్షమించి వదిలేశారు. అయినా ఉపాధ్యాయుడు తన వంకరబుద్ధిని మార్చుకోకపోగా మళ్లీ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, మార్కులు తక్కువగా వచ్చాయని వికృత చేష్టలు ప్రదర్శించేవాడని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అంతేకాదు ఆ ఉపాధ్యాయుడిని వెంటనే విధుల్లోనుంచి తొలగించడంతోపాటు కఠినచర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులుడిమాండ్ చేస్తున్నారు.

**మరోసారి తప్పు చేయను.. క్షమించి వదిలేయండి**

విద్యార్థినుల తల్లిదండ్రుల చేతుల్లో దేహశుద్ధి చేయించుకున్న సదరు ఉపాధ్యాయుడు యూనిట్ టెస్టులో మార్కులు తక్కువ వచ్చాయని కొట్టానని నేనేం తప్పు చేయలేదని అంటూనే.. నన్ను క్షమించండి తప్పు చేశాను మరోసారి తప్పు దొర్లకుండా చూసుకుంటాను అంటూ ఏటీడీవో రాధమ్మ, హెచ్ఎం పద్మావతి ముందే అన్నాడు. అంతేకాదు మరోసారి తప్పు చేయనని లిఖిత పూర్వకంగా రాసివ్వడం పట్ల హెచ్ఎం పద్మావతి మాట్లాడుతూ గతంలోనూ ఇతడి వ్యవహారంపై ఉన్నతాధికారులు పీవో, డీడీకి ఫిర్యాదు చేశానన్నారు. మానవవతా దృక్పథంతో మొదటి సారి తప్పుగా భావించి వదిలేశారన్నారు. ఈ విషయంపై ఏటీడీవో రాధ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు నివేదిక అందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సమాచారం అందుకున్న ఇల్లెందు ఎస్ఐ నాగుల్ మీరాఖాన్ సదరు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సిఐ బత్తుల సత్య నారాయణ తెలిపారు. బుధవారం రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

### అరేబియా సముద్రంలో అధిక వేడి వల్లే

# వయనాడ్ విషాదం



తిరువనంతపురం, జులై 30: కేరళలో భారీ వర్షాలు సృష్టించిన విలయంపై వాతావరణ నిపుణులు కూడా తమతమ నివేదికలు చెపుతున్నారు. ఈ భారీ విషాదానికి కారణం అరేబియా సముద్రం వేడెక్కడం కూడా ఒక కారణమనినిపుణులు చెపుతున్నారు. స్వల్పవ్యవధిలోనే దట్టమైన మేఘాలు ఏర్పడటం తద్వారా అతిభారీ వర్షాలకు కారణమయ్యాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెపుతున్నారు. రాష్ట్రంలో భారీవర్షాల నేపథ్యంలో వరుస కొండచరియలతో కేరళ వణికిపోయింది. అనేక జిల్లాల్లో 24 గంటల వ్యవధిలో పది సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది కొట్టాయం, తదితర జిల్లాల్లో ఎనిమిదిసెంటీమీటర్లు వర్షపాతం నమోదయినట్లు అదికారులు వెల్లడించారు. గత రెండు వారాలుగా కొంకణ్ ప్రాంతంలోరుతుపవనాలు చురుకుగా ఉండటం, ఉపరితల ద్రోణికారణంగా కాసరగడ్ కన్నూరు, వాయనాడు, కోయ్‌కోడ్, మలప్పురం జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదవుతున్నట్లు కోచ్చి వర్సిటీ రాడార్‌పరిశోధన కేంద్రం డైరెక్టర్ అభిలాష్ వెల్లడించారు. రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలతో నేల మొత్తం తేమగా మారింది. అదే సమయంలో వేడి గాలులకారణంగా అరేబియా తీరంలో దట్టమైనమేఘాల వ్యవస్థ ఏర్పడింద.ఇ సుదీర్ఘ సమయం పాటు ఉరుములు మెరుపులతో కూడినీ మేఘాల కారణంగా వాయనాడు కొలికోడ్, మలప్పురం కన్నూర్‌లలో భారీ వర్షాలు కురిశాయి. దీనితో కొండచరియలు విరిగిపడ్డాయని అన్నారు. 2019లో రాష్ట్రంలో వరదలకు కారణమైన దట్టమైన మేఘాల మాదిరిగానే ఇవికూడా ఉన్నట్లు ఆయన అన్నారు. అరేబియా సముద్ర తీరంలో ఈ తరహా దట్టమైన మేఘాల దోరణిని శాస్త్రవేత్తలు ముందుగానే గుర్తించారని అభిలాష్ అన్నారు. ఆగ్నేయ అరేబియా వేడెక్కుతోందని, కేరళ సహా ఈ ప్రాంతం ఉష్ణప్రబావిత అస్థిరప్రాంతంగా మారిందని అన్నారు. ఇలా వాతావరణంలో అస్థిరతకారణంగానే దట్టమైన మేఘాలు ఏర్పడటానికి కారణమన్నారు. ఈ రకమైన వర్షపాతం గతంలో ఉత్తర కొంకణ్ ప్రాంతంలో సాధారణంగా కనిపించలేదన్నారు.

# అసెంబ్లీలో స్కిల్ యూనివర్సిటీ బిల్లు

**ప్రవేశపెట్టిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయాలని భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లును మంగళవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బిల్లును ప్రవేశ పెట్టారు. ప్రతిష్ఠాత్మక తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు(యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ బిల్-2024) బిల్లును మంగళవారం అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు. విద్యార్థులకి నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగావకాశాలు కల్పించే సమున్నత లక్ష్యంతో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఉపాధి అవకాశాలున్న రంగాలకు సంబంధించిన వివిధ కోర్సులను ఈ యూనివర్సిటీలో నిర్వహించనుంది. ప్రతి ఏటా 20వేల మంది విద్యార్థులకి శిక్షణ ఇచ్చేలా యూనివర్సిటీని తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సాంకేతిక విశ్వవిద్యాలయం ఉన్నప్పటికీ.. కేవలం స్కిల్స్‌లో ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసమే స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి.

# ప్రజావాణికి 455 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) జులై 30, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు జంటనగరాల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి వివిధ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందజేసారు. వీటిలో రెవెన్యూ సమస్యలపై 94 దరఖాస్తులు, పౌరసరఫరాలశాఖకు సంబంధించి 77 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 45 దరఖాస్తులు, హౌసింగ్‌కు సంబంధించి 44 దరఖాస్తులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 40, ఇతర శాఖలకు సంబంధించి 155 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తుదారులను కలుసుకుని వారి నుంచి సమస్యలు తెల్సుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వీలైనంత వేగంగా పరిష్కరించనున్నట్లు వారికి హామీ ఇచ్చారు.

# సీతారామ కల్వర్టులో పడి విద్యార్థి మృతి



తోలెం వరుణ్ (ఫైల్)

**దమ్మపేట రూరల్, జులై 30, ప్రభాతవార్త :** పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా గిరిజన విద్యార్థి (7) కల్వర్టులో పడి మృతి చెందాడు. ఆర్లపెంట లో మంగళవారం తోలెం వరుణ్ (7) రెండవ తరగతి విద్యార్థి కల్వర్టులో పడి మృతి చెందాడు. తల్లిదండ్రులు మల్లేష్, కుమారి దంపతులు తమ ఇద్దరు కుమారులను పాఠశాలకు పంపించి పొలం పనులకు వెళ్లారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. వరుణ్ మండల పరిదిలోని ఆర్లపెంట ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుచున్నాడు. మధ్యాహ్నం పాఠశాలలోని పంపుల వద్ద అన్నం ప్లేట్లు నీటితో శుభ్రం చేసుకుంటూ విద్యార్థులు దుస్తులు తడుపుకున్నారు. తడిసిన దుస్తులతో వచ్చిన విద్యార్థులను టీచర్ మందలించి ఇంటికివెళ్లి పొడి దుస్తులు వేసుకొని రమ్మన్నారు. అయితే విద్యార్థులు కల్వర్టు వద్దకు ఆడుకోవడానికి వెళ్లి ఎంతసేపటికీ తిరిగి రాలేదు.పక్కనే ఉన్న మరో విద్యార్థి కేకలు వేస్తుండ టాన్ని అటుగా వెళుతున్న గ్రామస్థులు గమనించి నీటిలో పడిఉన్న బాలుడిని పైకి తీశారు. అప్పటికే నీరు మింగిన విద్యార్థి వరుణ్‌ను పట్వారిగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# కర్నూల్‌లో శవమై తేలిన పెద్దధన్వాడకు చెందిన శేషిరెడ్డి

**బైక్‌పై మృతదేహాన్ని తీసుకెళ్లడాన్ని గుర్తించిన గ్రామస్తులు**

**అన్నదమ్ముల మధ్య భూముల పంచాయితీ**

**విచారణ చేపట్టిన ఎపి పోలీసులు**



శేషిరెడ్డిని హత్యచేసి శవాన్ని బైక్‌పై తీసుకెళుతున్న దుండగులు.

**గద్వాల ప్రతినిధి, జులై 30, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో అన్న దమ్ముల మధ్య నెలకొన్న ఆస్తి వివాదం హత్యకు దారి తీసిందా.. కొన్నేండ్లుగా జరుగుతున్న భూముల పంచాయితీలే ఓ నిండు ప్రాణం బలిగొన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాజోళి మండలం మండలంలోని పెద్దధన్వాడ గ్రామానికి చెందిన చిన్న శేషిరెడ్డి (50) సోమవారం హత్యకు గురికావడం మండలంలో కలకలం రేపింది. శేషిరెడ్డి, ఆయన సోదరులు చిన్న నాగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య ఆస్తి పంపకాల విషయంలో 20 ఏళ్లుగా వివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో చిన్నశేషిరెడ్డి రెండునెలల క్రితం అన్న దమ్ములపై దాడికి పాల్పడినట్లు అతనిపై రాజోలి ఠాణాలో కేసులు నమోదయ్యాయి. మళ్లీ కొన్ని రోజులుగా గొడవలు తీవ్రమయ్యాయి. ఇదిలా ఉండగా కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలోని కొత్తకోటలో సోమవారం ఉదయం విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో చిన్న శేషిరెడ్డి శవమై తేలడంతో పెద్దధన్వాడ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇద్దరు వ్యక్తులు మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి అక్కడ పడేసినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో కోడుమూరు సీఐ మన్సూరుద్దీన్, సి. బెళగలహ్ ఎస్సై తిమ్మారెడ్డి కొత్తకోట గ్రామాన్ని సందర్శించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కర్నూలు జిల్లా పోలీసులకు సహకారంగా రాజోలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వడ్డేపల్లి, రాజోలి, అయిజ ప్రాంతాల్లో హత్య జరిగిన ప్రాంతంలో అన్వేషిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఇదిలా ఉండగా ఆస్తి తగాదాల విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవలు జరిగి, హత్యలకు దారి తీస్తుందడంతో గ్రామాల్లో ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శేషిరెడ్డి శవం లభించడంతో అక్కడి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజోలి పోలీసులు తెలిపారు.

# జియోమెట్రిక్ అభివృద్ధి దిశలో రోడ్డు ప్రమాదాల నివారణ

**4039 కి.మీ రోడ్డు పునరుద్ధరణ పనులకు రూ.1825.70 కోట్ల ప్రతిపాదనలు**

**సింగిల్ రోడ్లు డబుల్‌లైన్‌గా మార్పు**

**శాసనసభలో రోడ్లు భవనాల ఫలితాల బడ్జెట్ వెల్లడి**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** జియోమెట్రిక్స్ అభివృద్ధి దిశలో రోడ్డు ప్రమాదాల నివారణ చేపట్టడంతో పాటు ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్ల విస్తరణ, నూతనంగా పరిపాలన వసతులకోసం భవనాల నిర్మాణం కోసం బడ్జెట్‌లో సూచించిన రూ. 5787,49,38,000 లకు మించిన సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని మంగళవారం శాసనభలో రోడ్లుభవనాల ఫలితాల బడ్జెట్ వెల్లడించింది. సంస్థాగత వ్యయం కింద మరమ్మతులు నిర్వహణ 3643కి.మిపొడవులో ప్రాధాన్యత రోడ్లలో నియతకాలిక పునరుద్ధరణ పనులు ప్రస్తుం జరుగుతుండగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4039కి.మి. నిడివి కలిగిన రూ. 1825.70 కోట్లు ప్రతిపాదించారు.

మూడు వేల కి.మి నిడివికలిగిన రోడ్లు నవీరణచేయాలని 35 వంతెనలు ఈ ఆర్థిక సంవత్స రంలో నిర్మించాలని లక్ష్యంగా ఫలితాల బడ్జెట్‌లో ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు. నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్ఠిలోఉంచుకొని ఎండిఆర్/ ఎస్‌హెచ్‌లు కొత్త వంతెనలుపాటు సింగిల్ రోడ్లు డబుల్ రోడ్లుగా విస్తరణ చేయాలని నిర్ణయించారు.ఇరుకైన వంతెనలు వెడల్పుచేయడం, బలహీనమైన వంతెనల స్థానంలో కొత్త వంతెనల నిర్మాణం వంటి కార్యక్రమాలను కూడా చేపట్టడానికి రూ.2726కోట్ల వ్యయంతో 1421.20కిమి పొడవున విస్తరణ పనులు చేస్తున్నారు. 55 వంతెనల నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయి. ఇంకా మిగిలిపోయినవి కొత్తగా బలహీనమైన వంతెనలు, ఇరుకురోడ్లు సింగిల్‌రోడ్ల విస్తరణ చేపట్టడానికి రూ.1440 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాలని ప్రతిపాదించారు. గోదావరి కృష్ణానదలు వాటి ఉపనదులపై కొత్తవంతెలను నిర్మాణం చేయనున్నారు.

2024-25లో పది వంతెనలు సుమారు 250 కి.మినిడివితో నిర్మించనున్నారు. ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రూ. 533.69కోట్లతో 628కి.మి రోడ్లు అదేవిధంగా రూ.200కోట్లతో మూడు వంతెనలు చేపడుతారు. జిల్లా హెడ్‌క్వార్టర్ నుంచి మండల హెడ్‌క్వార్టర్ వరకు డబుల్ రోడ్లను నిర్మాణం కోసం 207కోట్ల పనులు జరుగుతున్నాయి.ఇంకా కొత్తగా150కోట్ల రూపాయలతో పనులు చేపడుతారు. నాలుగు రేడియల్ రోడ్లకోసం 260 కోట్లు ఖర్చు చేయబోతున్నారు 27కిమి నిడివి వీటివి ఉంటాయి. రోడ్డు భద్రతా ప్రమాదాలు తగ్గించడానికి 49.85కోట్లతో బ్లాక్‌స్పాట్స్ తొలగిస్తారు. రూ.30కోట్లతో ప్రమాద రహితంగా వంతెనలు తీర్చిదిద్దుతారు.



# బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో నిర్వీర్యమైన విద్యారంగం

**దేవాదుల ప్యాకేజీ 6 పనుల అంచనాలను సవరించాలి**

**అసెంబ్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త :** గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయించి విద్యారంగాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా తాను నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడి పాఠశాలల దుస్థితి చూసి చలించిపోయానన్నారు. చాలా వరకు పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవనీ, వేర్లు బాగుంటేనే చెట్టు బాగుంటుందనే సామెత ఉందనీ, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించనప్పుడు ఉత్తమ ఫలితాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేయడం హర్షణీయమనీ, ఈ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల, ఉన్నత, సాంకేతిక విద్యకు కలిపి రూ.21 వేల కోట్లను కేటాయించడం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. మన దగ్గర ఆస్తి ఉన్నా లేకపోయినా... విద్యనే మనకున్న ఆస్తి అని అంటారనీ, అలాంటి విద్యారంగాన్ని గత పాలకులు పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. అలాగే, పాలకుర్తి నియోజకవర్గంలో దేవాదుల ప్యాకేజీ 6 నిర్లక్ష్యానికి గురైందనీ, వెంటనే కాంట్రాక్టర్‌ను మార్చడంతో పాటు గత అంచనాలను సైతం సవరించాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కాలువల్లో పిచ్చి చెట్లు మొలిచి నిరుపయోగంగా తయారయ్యారనీ, తమ సొంత డబ్బుతో దాదాపు 30 కి.మీల మేర కాలువల్లో పిచ్చి చెట్లను తొలగించడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ గతంలో ప్రస్తుతం చేసింది కాంగ్రెస్ పార్టీయేననీ, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని ఈ సందర్భంగా యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.

# సమగ్ర శిక్షలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి

**చలో అసెంబ్లీ ప్రదర్శన.. ముట్టడిలో పాల్గొన్న వారి అరెస్టు**

**నిరసనలు, ప్రదర్శనలు, ఉద్రిక్తతలు, తోపులాటలు**



ఉద్యోగులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైఫాబాద్,) జులై 30, ప్రభాతవార్త:** విద్యా శాఖ-సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు బెసిక్ పే (ఎంటిఎస్) ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం 'చలో అసెంబ్లీ ప్రదర్శన- ముట్టడి' నిర్వహించడానికి వచ్చిన వందలాది మంది ఉద్యోగులపై పోలీసుల అరెస్టుల పరంపర కొనసాగించారు. తెలం గాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులు ఈ చలో అసెంబ్లీ ప్రదర్శన-ముట్టడిలో పాల్గొన్నారు. అసెంబ్లీకి నలు దిక్కుల నుంచి వచ్చిన ఉద్యోగులను వచ్చిన వారిని వచ్చినట్లుగా నిజాం కాలేజీ, బషీర్‌బాగ్ చౌరస్తాలోని వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద, అసెంబ్లీ గేటు వద్ద, ఖాన్ లతీఫ్‌ఖాన్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద, హాకా భవన్ సమీపంలో తదితర ప్రాంతాలలో పోలీసులు అరెస్టులు కొనసాగిం చారు. అరెస్టుల సందర్భంగా పోలీసులకు, ఉద్యోగులకు మధ్య వాగ్వివాదం, తోపులాటలు, తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగాయి. అరెస్టు చేసిన వారిని గోషామహల్ స్టేడియం, అలియా ప్రభుత్వ పాఠశాలలో ప్రాంగణంలోకి పంపించి గేట్లు మూసివేశారు. కొంత మందిని పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. అయినప్పటికి ఉద్యోగులు అక్కడ కూడా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దుండిగల్ యాదగిరి, జి.ఝాన్సీ సౌజన్య తదితరులు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం 2023లోని సెప్టెంబరు మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నప్పుడు అప్పటి టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పర్మినెంట్ చేస్తామని, అప్పటి వరకు బెసిక్ పే చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఉద్యోగులంతా అంకితాభావంతో పనిచేశారని, విద్యా రంగ అభివృద్ధిలో కీలక పాత్రను పోషించారని, ఉద్యోగులను పర్మనెంట్ చేయడానికి అన్ని అర్హతులు తమకు న్నాయని వారు చెప్పారు. తమ డిమాండ్లను అమలు చేసేంతవరకు ఆందోళనలు కొనసాగి స్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జలగం సుమన్, సహదేవ్, నరేందర్, మల్లేష్, యాదగిరి, షేక్ మహబూబ్‌పాషా, రమేష్, మంజుల, సావిత్రి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఈసారైనా మహిళా వర్సిటీ సవరణ బిల్లు పెడతారా?

**యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ 2022లో జిఒ ఇచ్చిన సర్కార్**

**రెండేళ్లుగా అడ్మిషన్లు**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత 8 సంవత్సరాలకు ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం(ఉమెన్స్ యూని వర్సిటీ)కి సంబంధించి.. జీవోను జారీ చేశారు కానీ.. అందుకు సంబంధించిన బిల్లును మాత్రం అసెంబ్లీలో ప్రవేశ పెట్టలేదు. దీంతో యూనివర్సిటీ ఏర్పాటై రెండేళ్ల దాటినా ఇప్పటి వరకు అందుకు సంబంధించిన బైఫర్‌కేషన్ కాలేదు. పైగా యూనివర్సిటీకి ఇప్పటి వరకు ఈసీ లేకుండా.. కేవలం తాత్కాలికంగా ఇన్‌చార్జ్‌వీసీని కొనసాగిస్తున్నారు. మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ 2022 ఏప్రిల్ 22న గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అదే ఏడాది అంటే 2022-23లో పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24లో అంటే గత విద్యా సంవత్సరంలో వారి పీజీ కోర్సు పూర్తయింది. వారి వార్షిక పరీక్షలు ఈ ఏడాది జులైలో పూర్తికాగా.. వారి ఫలితాలు ఇంకా వెలువడాల్సి ఉంది. ఇప్పటి వరకు యూనివర్సిటీ సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టకపోవడంతో.. ఇప్పటికీ మహిళా విశ్వవిద్యాలయానికి సంబంధించి పూర్తిస్థాయి ఏర్పాట్లు జరగలేదు. అందుకే యూనివర్సిటీకి ఈసీని నియమించలేదు.. రెగ్యులర్ వీసీని నియమించలేదు.

యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ జీవో ఇచ్చి రెండేళ్ల మూడు నెలల కాలం పూర్తయింది. కానీ ఇప్పటి వరకు కూడా సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టలేదు. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున కనీసం ఇప్పుడైనా మహిళా విశ్వవిద్యాలయం సవరణ బిల్లును ప్రవేశ పెడతారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**2022లో జీవో నంబర్ 12 జారీ..**

రాష్ట్రంలో మహళా విశ్వవిద్యాలయం(ఉమెన్స్ యూనివర్సిటీ)ను ఏర్పాటు చేస్తున్నట్టు ఏప్రిల్ 22, 2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 12ను జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని కోఠిలో కొనసాగుతున్న అటానమస్ మహిళా కళాశాలను మహిళా యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. జీవో జారీ చేసిన సమయంలో 2022-23 విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లను తీసుకోనున్నట్టు జీవోలో ప్రకటించారు. దీంతో 2022-23 విద్యా సంవత్సరంలోనే పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నారు. ప్రస్తుతం వారు పీజీ ద్వితీయ సంవత్సరం పూర్తి చేశారు. ఈ ఏడాది కూడా అడ్మిషన్లను తీసుకోనున్నారు. కానీ ఇప్పటి వరకు కూడా మహిళా యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్టు అసెంబ్లీలో యూనివర్సిటీ సవరణ బిల్లును ప్రవేశ పెట్టలేదు. కానీ రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని .. అందుకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో పెట్టి చట్టం చేశారు. చట్టం చేసిన తరువాత కొన్ని ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చారు.



ఆర్మీ జవాన్ల ఫైరింగ్ రేంజ్ నుంచి

# గంధంగూడలో బుల్లెట్ తాకి గాయపడిన మహిళ

**వచ్చినట్లు అనుమానం**

**హైదరాబాద్ (నార్సింగి), జులై 30, ప్రభాతవార్త :** గంధంగూడాలో బుల్లెట్ తగిలి ఓ మహిళకు గాయాలైన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టిస్తుంది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ హరి కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ విద్యానగర్ ఫేజ్-2 ప్రాంతానికి చెందిన కదమంచి వెంకటేష్ భార్య పద్మ(34) గృహిణి. ఈమె తన ఇంటి వద్ద మంగళవారం ఉదయం 11:30.గంటల సమయంలో బట్టలు ఉతుకుతుండగా ఓ బుల్లెట్ దూసుకు వచ్చి ఎడమ కాలి పిక్క వద్ద తాకుతూ గేటు వద్ద పడిపోయింది. క్షణాల్లోనే ఆమె కాలి నుంచి రక్తస్రావం అవ్వడంతో గమనించగా కండ కోసుకుపోయింది. గేటు వద్ద పడ్డ బుల్లెట్‌ను తీసుకొని నార్సింగి పోలీసులకు ఫోన్‌లోనే సమాచారం అందించింది. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణరెడ్డి తెలిపారు. బాధితురాలికి గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో వైద్యం చేయించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉంది. కానీ కాలికి తగులకుండా తలకు తగిలితే నా పరిస్థితి ఏమిటని ఆమె భయపడిపోతుంది. గంధంగూడాలో ఈ నెల 13న ఓ అపార్టుమెంట్‌లోని ఐదో అంతస్థు బెడ్‌రూం అద్దాలు పగులగొట్టుకొని వచ్చి బుల్లెట్ పడింది. అదృష్టవశాత్తు ఆరోజు ఎవరికి గాయం కాలేదు. కానీ 30న మహిళ కాలికి బుల్లెట్ తగిలి గాయమైంది. ఈ రెండు సంఘటనలతో గంధంగూడ వాసులు భయాందోళన చెందుతు న్నారు. వీరుంటున్న ప్రాంతానికి సమీపంలోనే ఆర్మీ జవాన్ల ఫైరింగ్ ప్రాక్టీస్ కేంద్రం ఉందని, దాని నుంచే వరుసగా బుల్లెట్లు దూసుకు వస్తు న్నాయని స్థానికులు, పోలీసులు అనుమాని స్తున్నారు.

# జిఎస్‌టి కుంభకోణాన్ని సిబిఐకి బదలీ చేయాలి

**కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా బట్టబయలు అయిన జిఎస్‌టి కుంభకోణాన్ని సిబిఐకి బదిలీ చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు. ఈ మేరకు మంగళవారం లేఖ రాశారు. తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖ విభాగంలో రూ.1000కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నిర్ధారిస్తూ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ స్కాంలో ఏ 5గా రాష్ట్ర మాజీ సిఎస్ సోమేష్‌కుమార్ పేరును పేర్కొన్నారు. తాజాగా ఈ కేసును సిడిఐకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్, ప్రభుత్వ మాజీ సిఎస్ సోమేష్‌కుమార్‌లు కలిసి పన్ను ఎగవేతదారులకు సహకరించినట్లు, అంతర్గత ఆడిట్‌లో అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే సిఐడి నుంచి సిబిఐకి కేసు అప్పగించాలని రాజాసింగ్ అమిత్ షాను కోరారు.

# రేపటి నుంచి డిఇఇసెట్-2024 సర్టిఫికెట్ వెరిఫికేషన్

**ఆగస్టు 8 వరకు కొనసాగింపు**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐ.ఈడీ), డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించిన డీఈఈ సెట్-2024లో అర్హత సాధించిన వారికి రేపటి(ఆగస్టు 10 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఆగస్టు 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు డీఈఈసెట్-2024 కన్వీనర్ శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల్లోని డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పరీక్షను జులై 10న నిర్వహించిన సంగతి తెలిసిందే. 2024-26 బ్యాచ్‌కి సంబంధించి అడ్మిషన్లు తీసుకోవడానికి డీఈఈ సెట్-2024ని నిర్వహించారు. తెలుగు మీడియంలో 8189 మంది పరీక్షకి హాజరు కాగా.. 6644 మంది అర్హత సాధించారు. ఇంగ్లీష్ మీడియం వారు 6280 మంది హాజరు కాగా .. వారిలో 5024 మంది అర్హత సాధించారు. ఉర్దూ మీడియానికి 681 మంది పరీక్షకి హాజరైతే 364 మంది అర్హత సాధిం చారు. అర్హత సాధించిన విద్యార్థులు ఆగస్టు 1 నుంచి 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తున్నారు.

# రాష్ట్రంలో క్రీడారంగాన్ని ప్రోత్సహించాలి

**కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త :** తెలంగాణలో క్రీడారంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారనే అయితే ప్రోత్సాహం లేని కారణంగా వారి ప్రతిభ వెలుగులోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించిందని విమర్శించారు. రాష్ట్రంలో క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్స హిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకొస్తారన్నారు. 2004 నుంచి 2014 వరకు కేంద్ర, రాష్ట్ర ఎన్నో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలను నిర్వహించాయనీ, ఈ కారణంగా ఎంతోమంది ప్రతిభావంతమైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచిన నిక్కత్ జరీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.2 కోట్లు నగదు బహుమతి ఇవ్వడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# తులం బంగారం హామీ ఎక్కడ?

**అసెంబ్లీలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త :** ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించ లేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఏ ఒక్క పథకం అమలయ్యేలా లేదని వ్యాఖ్యానించారు. శాసనసభలో వ్యవసాయం, పౌరసరఫరాలు, రిజిస్ట్రేషన్లు, అటవీ తదితర పద్దులపై మంగళవారం జరిగిన చర్చలో మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తులం బంగారం ఇస్తామని దాని ఊసేలేదన్నారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటి అమలుకు మాత్రం బడ్జెట్‌లో నిధులు కేటాయింపు లేవని అభ్యంతరం వ్యక్తం చేశారు. దళిత బంధు కింద 12 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పి నిధులు కేటాయించకుండా మోసం చేసిందని ఆరోపించారు. అలాగే విద్యా జ్యోతి తదితర పథకాలకు నిధులు లేకుండా చేసిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాపోయారు. ఎస్సీ, ఎస్టీలకు మంత్రి లేకపోవడం చూస్తే వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి తెలుస్తోందన్నారు.

# నేడు ఎప్‌సెట్ రెండోవిడత సీట్ల కేటాయింపు

**ఫైనల్ ఫేజ్ ముగిశాకే కాలేజీల్లో చేరాలి**

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడత కౌన్సెలింగ్‌కి సంబంధించిన సీట్ల కేటాయింపును నేడు(బుధవారం) చేపట్టనున్నారు. అయితే సీటు పొందిన వారు వెంటనే సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సిన అవసరం లేదని.. ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు తరువాత సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని అధికారులు ప్రకటించారు. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 28తో ముగిసింది. ఈ నెల 27తోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తి కాగా.. అందుకు సంబంధించి సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరారు. రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 78,694 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటా యిం చారు. అయితే మొదటి విడతలో కేటాయించిన సీట్లలో 22,753 మంది వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయలేదు. ఆ సీట్లతోపాటు మొదటి విడతలో కేటాయించగా మిగిలి ఉన్న సీట్లకి కలిపి రెండో విడతలో వెబ్ ఆప్షన్లకి అవ కాశం కల్పించనున్నారు. అదనంగా మరో 7024 వరకు ప్రభుత్వం కన్వర్షన్ సీట్లకి అనుమతి ఇవ్వగా కొత్తగా అనుమతి వచ్చిన సీట్లతో కలిపి.. మొత్తం 29,777 సీట్లకు రెండోవిడత కౌన్సెలింగ్‌లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు.

# 'భవనమ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలని అందించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవికసతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలో బాలా చారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్



థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్‌బి చౌదరి, వాకాడ అంజన్‌కుమార్, వీరేంద్రసీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పకే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆగస్ట్ 9న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సప్తగిరి మాట్లాడుతూ, సూపర్ గుడ్ ఫిల్మ్స్ సంస్థ 95వ సినిమాగా ఇంతమంది కమెడియన్స్‌ని పెట్టుకొని తొలిసారి వారి నిర్మాణంలో హారర్ కామెడీ సినిమా చేశారు. సూపర్ గుడ్‌ఫిల్మ్స్‌లో పనిచేయాలనే కోరిక ఈ సినిమాతో నెరవేరింది. మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడు బాలాచారి కూరెళ్లకు థాంక్‌యు. ఆర్‌బి చౌదరి చాలా సపోర్ట్ చేశారు. చరణ్‌అర్జున్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాతో గొప్ప విజయం మాకు, సంస్థకు, డైరెక్టర్ రావాలని కోరుకుంటున్నారు. ఆగస్ట్ 9న సినిమా వస్తోంది. ప్రేక్షకులందతా థియేటర్‌లో సినిమా చూసి మమ్మల్ని సపోర్ట్‌చేసి గొప్ప విజయాన్ని ఇవ్వాలని కోరుతున్నాను అన్నారు. హీరో షకలక శంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, సూపర్ గుడ్ ఫిల్మ్‌లో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇందులో కామెడీ యాక్షన్‌సాంగ్స్ అన్నీ వున్నాయి. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న హారర్ కామెడీ ఇది. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. సినిమాలో పనిచేసివారందరికీ పేరు పేరున ధన్యవాదాలు. హీరోయిన్ మాళవిక సతీషన్ మాట్లాడుతూ, ఇది హారర్ కామెడీ ఫ్యామిలీ డ్రామా వున్న మంచి ఎంటర్‌టైనర్. సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్‌యూ. ఆగస్ట్ 9న కలుద్దాం అన్నారు. డైరెక్టర్ బాలాచారి కూరెళ్ల మాట్లాడుతూ, ఆర్‌బి చౌదరి ఇప్పుడు భవనమ్ సినిమా ఇచ్చారు. వారిని జీవితంలో మర్చిపోలేను. ఈ సినిమాలో పనిచేసిన అందరికీథాంక్‌యూ. నటీనటులు అద్భుతంగా చేశారు. ఆర్‌బి చౌదరి, వాకాడ అంజన్‌కుమార్‌కి ధన్యవాదాలు, సినిమా చాలా బావుంటుంది. అందరినీ ఎంటర్‌లైన్ చేస్తుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్ మాట్లాడుతూ, ఆర్‌బిచౌదరికి, వాకాడ అప్పారావుకు ధన్యవాదాలు. బాలాచారి అద్భుతమైన మ్యూజిక్ చేయించుకున్నారు. ఈ పాటలకు చాలా రెస్పాన్స్ వచ్చింది. సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుంది అన్నారు. సినిమా యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ ఈవెంట్‌గా జరిగింది. తారాగణం: సప్తగిరి, ధనరాజ్, షకలకశంకర్, తాగుబోతు రమేష్, బిత్తిరిసత్తి, అజయ్, ప్రభాకర్ (బాహుబలి), గెటప్ శ్రీను.

# 'అలనాటి రామచంద్రుడు'లో బ్యూటీఫుల్ క్యారెక్టర్ చేశా

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటిస్తున్న లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆగస్ట్ 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మోక్ష విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.

**మీ నేపథ్యం గురించి?**

– నేను బెంగాలీ అమ్మాయిని. కోల్‌కతా నుంచి వచ్చాను. తెలుగులో నా మొదటి సినిమా లక్కీ లక్ష్మణ్. అలనాటి రామచంద్రుడు నా రెండో సినిమా. గత రెండేళ్లుగా తెలుగు, మలయాళం, తమిళ పరిశ్రమల్లో పనిచేస్తున్నాను. అలనాటి రామచంద్రుడు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.

**అలనాటి రామచంద్రుడులో మీ పాత్ర ఎలా వుండబోతుంది?**

ఇందులో నా క్యారెక్టర్ పేరు ధరణి. ఇదొక కమర్షియల్ పోయిటిక్ మూవీ. ట్రైలర్ చూస్తే బ్యూటీఫుల్ పోయిట్రీ వుంటుంది. నా క్యారెక్టర్ చాలాహైపర్, అల్లరిగా వుంటుంది. చాలా బ్యూటీఫుల్ క్యారెక్టరైజేషన్, ప్రతి అమ్మాయి రిలేట్ చేసుకునేలా వుంటుంది. ఈ సినిమాలో నాకు మంచి డైలాగులు వున్నాయి.

**అలనాటి రామ చంద్రుడులో మీకు ఛాలెంజింగ్‌గా అనిపించిన అంశం ఏమిటి?**

– ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశాం. షూటింగ్‌లో చాలా ఛాలెన్స్ ఎదుర్కొన్నాం. వింటర్‌లో మైనస్ డిగ్రీలో షూటింగ్ చేశాం. ఈ కథలో నేచర్ ఒక ఫీలాసఫీగా వుంటుంది. ఈ నేచర్ క్యాప్చర్ చేయడం సవాల్‌గా అనిపించింది.

**హీరో కృష్ణవంశీతో వర్క్ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?**

కృష్ణవంశీ తన క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు. తన పెర్ఫార్మెన్స్ నేచురల్‌గా వుంటుంది.

**డైరెక్టర్ ఆకాష్ రెడ్డి గురించి?**

డైరెక్టర్ చాలా మంచి విజన్‌తో ఈ సినిమా చేశారు. చాలా హానెస్ట్‌గా కష్టపడి తీసిన సినిమా ఇది.

**అలనాటి రామచంద్రుడు టైటిల్ గురించి?**

– ఇందులో హీరో క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా సరిపోయే టైటిల్ ఇది. ఇందులో తనది స్వార్థం లేని ప్రేమ. ప్రజెంట్ జనరేషన్‌లో శ్రీరాముని క్యారెక్టర్‌తో హీరో క్యారెక్టర్‌ని కో రిలేట్ చేసుకునేలా వుంటుంది.. ఇదొక క్లాసిక్ యూనివర్సల్ లవ్ స్టోరీ.

**ప్రొడక్షన్ హౌస్ గురించి?**

ఒక పెద్ద సినిమా లానే చేశారు. వారికి హ్యాట్సాఫ్ చెప్పాలి. చాలా విజనరీ ప్రొడ్యూసర్స్.

**మ్యూజిక్ గురించి?**


– అలనాటి రామచంద్రుడు మ్యూజిక్ అద్భుతంగా వుంటుంది. నేపథ్యసంగీతం అన్‌బిలివబుల్ అనిపిస్తుంది. సరికొత్త మ్యూజిక్‌ని ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తారు.

**తెలుగు సినిమాలు చూస్తుంటారా? మీ ఫేవరేట్ హీరో ఎవరు?**

సినిమాలు చూశాను. అందరూ ఇష్టమే. నాని అంటే ఇష్టం.

**ఎలాంటి క్యారెక్టర్ చేయాలని వుంది?** ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చేక్యారెక్టర్స్ చేయాలని వుంది.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్?** రామం రాఘవం సినిమా చేస్తున్నాను.


హీరోయిన్ మోక్ష

# 'కన్నప్ప' నుంచి మధుబాల లుక్ రిలీజ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా. మోహన్‌బాబు, మోహన్‌లాల్, శరత్‌కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, మధుబాల వంటి వారు నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ అక్షయ్‌కుమార్ ఈ సినిమాలో భాగమవుతున్నారు. ఇక ఈ సినిమా నుంచి బయటకొస్తున్న ఒక్కో అప్‌డేట్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కన్నప్ప సినిమా నుంచి మధుబాల లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. చెంచుల వీరత్వాన్ని తెలిపేలా ఉన్న ఈ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు పోస్టర్‌పై రాసిన పదాలు వీరనారి తెగువను తెలుపుతున్నాయి. తాజాగా వదిలిన ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. మూవీ నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప మీద అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అనేకమంది పాన్ ఇండియా స్టార్స్ ఉండటం వల్ల అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ మీద పడింది. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మల్చుతున్నారు. కన్నప్ప అంచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరికీ స్ఫూర్తినిస్తూ ఉంది. ఎంతో అంకిత భావంతో విష్ణు మంచు ఈ పాత్రను పోషిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. త్వరలోనే పూర్తిచేసి ప్రమోషన్ కార్యక్రమాలను పెంచనున్నారు.



# 'రాజా సాబ్' పాన్ ఇండియా గ్లింప్స్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ 'రాజా సాబ్' పాన్ ఇండియా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ అందరినీ థ్రిల్ చేస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్‌లో ఛార్మింగ్‌గా కనిపించారు. 'రాజా సాబ్' సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో 'రాజా సాబ్' సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తున్నారు. 'రాజా సాబ్' సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న తెలుగుతో పాటు తమిళ మలయాళ, కన్నడ, హిందీలో విడుదల చేయబోతున్నట్లు పాన్ ఇండియా గ్లింప్స్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు. బ్యాక్ టు బ్యాక్ బస్టర్ మూవీస్‌తో సక్సెస్‌కు కేరాఫ్‌గా మారిన ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 'రాజా సాబ్' సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తోంది. 'రాజా సాబ్' సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది. 'రాజా సాబ్' షూటింగ్ 40 పర్సెంట్ పూర్తయింది. ఆగస్టు 2వ తేదీ నుంచి మరో భారీ షెడ్యూల్ ప్రారంభించబోతున్నారు. డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ప్రభాస్‌ను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయబోతున్నారు డైరెక్టర్ మారుతి. నటీనటులు: ప్రభాస్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ: కార్తీక్‌పళని, మ్యూజిక్: తమన్, ఫైట్‌మాస్టర్: రామ్‌లక్ష్మణ్, కింగ్‌సోలొమన్, వీఎఫ్ఎక్స్: ఆర్.సి. కమల్‌కన్నన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ఎస్‌కేఎన్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా, వంశీకాకా, కో ప్రొడ్యూసర్: వివేక్‌కూచిభొట్ల, ప్రొడ్యూసర్: టీజీ విశ్వప్రసాద్, రచన, దర్శకత్వం: మారుతి తదితరులు.

# 'పరదా' ఫస్ట్ లుక్

'సినిమా బండి' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రం 'పరదా'తో మరో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నారు. లేడీఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శన రాజేంద్రన్, ప్రముఖ నటి సంగీత లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ ఫస్ట్‌లుక్, కాన్సెప్ట్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రత్నమ్మగా సంగీత క్యారెక్టర్‌ని పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. హోమ్లీగా కనిపించిన సంగీత ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటుంది. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలు ఆనంద మీడియా ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కొన్ని గ్రామాలలోని అద్భుతమైన ప్రదేశాలలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంది. గోపీసుందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మృదుల్ సుజిత్‌సేన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధరేంద్ర కాకరాల ఎడిటర్. తారాగణం: అనుపమపరమేశ్వరన్, దర్శనరాజేంద్రన్, సంగీత. సాంకేతిక విభాగం: బ్యానర్: ఆనందమీడియా, దర్శకత్వం: ప్రవీణ్ కాండ్రేగుల, నిర్మాతలు: విజయ్‌డొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్‌మక్కువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కొప్పు, సంగీతం: గోపీ సుందర్, సాహిత్యం: వనమాలి, రచయితలు: పూజితశ్రీకాంతి, ప్రహాస్‌బొప్పూడి, స్క్రిప్ట్ డాక్టర్: కృష్ణప్రత్యూష, డీవోపీ: మృదుల్ సుజిత్‌సేన్, ఎడిటర్: ధరేంద్ర కాకరాల, సౌండ్ డిజైన్: వరుణ్‌వేణుగోపాల్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్‌కళింగ, కాస్ట్యూమ్ డిజైనర్: పూజిత తాడికొండ, పీఆర్వో: వంశీ- శేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: అనిల్ అండ్ భాను.






# ఆగస్టు 2న 'బడ్డీ'

అల్లుశిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ' గాయత్రిభరద్వాజ్, ప్రిషా రాజేశ్‌సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కే ఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహా జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న 'బడ్డీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో 'బడ్డీ' సినిమా టికెట్ రేట్లను తగ్గిస్తున్నట్లు మేకర్స్ ఈ రోజు ప్రకటించారు. సింగిల్ స్క్రీన్స్‌లో 99 రూపాయలు, మల్టీప్లెక్స్‌లో 125 రూపాయిలు మాత్రమే టికెట్ రేట్స్ ఉండబోతున్నాయి. 'బడ్డీ' సినిమాకు మరింత ఎక్కువ మంది ఆడియెన్స్‌ను ఆకర్షించేందుకు మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఒక కొత్త అటెంప్ట్‌గా 'బడ్డీ' సినిమా ఉండబోతోంది. ఈ సినిమాకు హిప్ హాప్ తమిళ అందించిన సాంగ్స్ ఇప్పటికే రిలీజై ఛాట్ బస్టర్ అయ్యాయి. 'బడ్డీ' సినిమా ట్రైలర్ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఆగస్టు 2న రిలీజ్ కాబోతున్న 'బడ్డీ' సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.

నటీనటులు: అల్లుశిరీష్, గాయత్రి భరద్వాజ్, అజ్మల్‌అమీర్, ప్రిషారాజేష్‌సింగ్, ముఖేష్‌కుమార్, అలీ.



# 'డబుల్ ఇస్మార్ట్' 'లప్డా సాంగ్' రిలీజ్

డబుల్ ఇస్మార్ట్ నుంచి మొదటి రెండు సింగిల్స్ ఆడియన్స్‌ని అద్భుతంగా అలరించి వైరల్ హిట్స్ అయ్యాయి. లీడ్ పెయిర్ రామ్ పోతినేని, కావ్యథాపర్‌ల థర్డ్ సింగిల్ క్యా లప్డా విడుదలతో ఈ మాన్ సూన్ మరింత రొమాంటిక్‌గా మారింది. క్యాలప్డా ఒక అద్భుతమైన ట్రాక్, డిఫరెంట్ అండ్ యూనిక్ కంపోజిషన్‌తో ఇన్స్టంట్ ఇంపాక్ట్ చూపిస్తుంది. డైనమిక్ వోకల్స్‌తో పెర్ఫార్మెన్స్ టెక్నో బీట్‌లను అద్భుతంగా బ్లెండ్ చేశారు. సంగీత దర్శకుడు మణిశర్మ. ఈ పాట ఇన్స్టంట్‌గా లిజినర్స్‌కు ఎనర్జీ ఇస్తుంది. వెరీ లైవ్లీ మూడ్‌లో అలరించింది. ట్రాక్ బ్యాలెన్స్ హుక్ లైన్‌ను కలిగి వుంది, ప్రోగ్రామింగ్ సూపర్ కూల్ ప్లెయిర్‌తో వుంది. మొత్తం చార్మ్‌ని యాడ్ చేసింది. క్యాలప్డా ఎంజాయ్ బుల్ మాత్రమే కాకుండా మెమరబుల్ ఎక్స్ పీరియన్స్ అందిస్తోంది. ధనంజయ్ సీపాన, సింధూజ శ్రీనివాసన్ రొమాంటిక్ టచ్‌తో తమ వోకల్స్ అందించారు. శ్రీహర్ష ఈ మాని సాహిత్యం కూడా అంతే ఆకట్టుకుంది. ఈ సీజన్‌లో రొమాంటిక్ మెలోడీగా 'క్యాలప్డా' రామ్, కావ్యాథాపన్ మధ్య అద్భుతమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది. వారి కెమిస్ట్రీ పాటకు విజువల్ ఎట్రాక్షన్ యాడ్ చేసింది. టీజర్‌కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి, విడుదల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ, మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లు,ప్రమోషన్‌లతో దూకుడు పెంచారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించిన ఈమోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రంలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి సామ్ కెనాయుడు, జియాని జియాన్నెలి ఆకట్టుకునే సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్యథాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్ : పూరి కనెక్ట్స్, వరల్డ్‌వైడ్ రిలీజ్: ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ (నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి), సీఈవో: విష్ణురెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కెనాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.



# 'ఓదెల 2' క్లైమాక్స్ షూటింగ్ షురూ

తమన్నా భాటియా మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ ఒదెల-2 కోసం మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్‌తో కలిసి ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ ఒదెల రైల్వే స్టేషన్ సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీని విజనరీ అశోక్ అశోక్‌తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. సీక్వెల్ ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. ప్రస్తుతం, ఈ హైబడ్జెట్ మల్టీ లింగ్వల్ మూవీ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలోని ఓదెల మల్లన్న టెంపుల్‌లో ఇంటెన్స్ క్లైమాక్స్ షూటింగ్‌తో జరుగుతోంది. అత్యంత కీలకమైన మ్యాసీవ్ టెంపుల్ సెట్‌ని హై బడ్జెట్‌తో నిర్మించారు. తమన్నా, ఇతర నటీనటులతో పాటు 800 మంది జూనియర్ ఆర్టిస్టులు కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హైదరాబాద్ బోనాలు ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. చీర కట్టుకుని, తమన్నా భాటియా తలపై బోనం మోస్తూ అద్భుతంగా కనిపించింది. కో ఇన్సిడెంట్‌గా, బోనాల సంబరాలు జరుగుతున్నప్పుడు బోనాల ఎపిసోడ్‌ను షూట్ చేస్తున్నారు. తమన్నాభాటియా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ అందించడానికి ఇంటెన్స్ ట్రైనింగ్, రిహార్సల్స్ తీసుకున్నారు. యాక్షన్ సన్నివేశాలను పర్ఫెక్ట్‌గా చేయడంలో ఆమె డెడికేషన్ ప్రేక్షకులను సీట్ ఎడ్జ్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తాయి. ఆకట్టుకునే కథాంశంతో ఇంటెన్స్ యాక్షన్‌ని బ్లెండ్ చేయడంలో పేరున్న దర్శకుడు సంపద్ నంది ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని సూపర్ విజన్ చేస్తున్నారు. అతని గైడెన్స్‌లో, 'ఓదెల 2' ఎమోషన్స్, థ్రిల్స్, అడ్రినలిన్ - పంపింగ్ యాక్షన్ సన్నివేశాల రోలర్ - కోస్టర్ రైడ్‌ను అందించడానికి రెడీ అవుతోంది. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్ డీవోపీ కాగా రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్.

నటీనటులు : తమన్నాభాటియా, హెబ్బా పటేల్, వశిష్టఎన్‌సింహా, యువ, నాగమహేష్, వంశీ, గగన్‌విహారి, సురేందర్‌రెడ్డి, భూపాల్, పూజారెడ్డి. నిర్మాత: డి మధు, క్రియేటెడ్ బై: సంపత్‌నంది, బ్యానర్లు: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్‌వర్క్స్, దర్శకత్వం: అశోక్‌తేజ, డీవోపీ: సౌందర్‌రాజన్, ఎస్, సంగీతం: అజనీష్‌లోక్‌నాథ్, ఆర్ట్ డైరెక్టర్: రాజీవ్‌నాయర్, పీఆర్వో: వంశీ-శేఖర్.



# ప్రెగ్నెన్సీలో పిగ్మెంటేషన్ తగ్గాలంటే..



గర్భం ధరించడం ప్రతి మహిళకూ ఓ వరం. అయితే ఆ సమయంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళనల వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యం, ఎక్కువ మొత్తంలో హార్మోన్లు ఉత్తపత్తవడం వంటివి సహజం. తద్వారా పలు శారీరక మార్పులు జరగడంతో పాటు కొన్ని సమస్యలు కూడా ఎదురవుతుంటాయి. వీటిలో పిగెనమంటేషన్ కూడా ఒకటి. నుదురు, బుగ్గలపై నల్లటి మచ్చల్లాగా వచ్చే ఈ సమస్యవల్ల ముఖం నిర్జీవమైపోయినట్లుగా, అందవిహీనంగా కనిపిస్తుంది. మరి, ఈ సమస్య నుంచి బయటపడడానికి ఏవైనా సౌందర్య సాధనాలు వాడదామా అంటే వాటిలో ఉండే రసాయానాలు కడుపులో పెరిగే బిడ్డపై ఎక్కడ ప్రతికూల ప్రభావం చూపుతాయో అన్న భయంకాబోయే తల్లుల్ని వెంటాడుతుంది. ఈ క్రమంలో ఈ సమస్య నుంచి విముక్తి పొందడానికి ఇంట్లో లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలు ఉపయోగపడతాయంటున్నారు సౌందర్య నిపుణులు. వాటిని ఎలా ఉపయోగిచాలో తెలుసుకొని డాక్టర్ సలహా మేరక వాటిని వాడితే ఈ సమస్య నుంచి ఇట్టే ఉపశమనం కలుగుతుంది.

- ఒక టేబుల్‌స్పూన్ నిమ్మరసంలో చిటికెడు పసుపు వేసి ఆ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసి ఐదు నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల కొన్ని రోజులకు సమస్య తగ్గిపోతుంది.
- టొమాటో రసం, కీరా రసం సమపాళ్లలో తీసుకొని దానికి కొద్దిగా పాలు కలిపి ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపోతుంది.
- ఎలాంటి చర్మ సమస్యనైనా తగ్గించే శక్తి కలబందకు ఉందనడంలో సందేహం లేదు. ఇది ప్రెగ్నెన్సీ సమయంలోవచ్చే పిగ్మెంటేషన్‌ను కూడా సమూలంగా తొలగిస్తుంది. ఇందుకోసం కలబంద



గుజ్జును సమస్య ఉన్న చోట రాసి ఇరవై నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడిగేయాలి. ఇలా రోజూ చేయడం వల్ల వారం రోజుల్లోనే మీ ముఖంలో తేడా గమనించచ్చు.

- పిగ్మెంటేషన్‌తో నిర్జీవమైపోయిన చర్మాన్ని విటమిన్-ఇ నూనెతో కూడా మెరిపించవచ్చు. సమస్య ఉన్న చోట ఈ నూనెను అప్లై చేసి అరగంట



తర్వాత కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల కొన్ని రోజులకు పిగ్మెంటేషన్ కనుమరుగవుతుంది.

- రెండు బాదం పప్పులు, టీస్పూన్ తేనె.. ఈ రెండూ కలిపి మెత్తటి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట రాసి పావుగంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఆపై కడిగేసుకుంటే పిగ్మెంటేషన్ తగ్గడమే కాదు..దాని వల్ల అక్కడ నిర్జీవమైన చర్మం కూడా కాంతివంతంగా మారుతుంది.
- గంధం, పసుపు సమపాళ్లలో తీసుకొని దానికి పాలను కలుపుతూ పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని పిగ్మెంటేషన్‌తో నిర్జీవమైన చర్మంపై రాసి అరగంట పాటు అలాగే ఉంచుకొని ఆ తర్వాత కడిగేసుకోవాలి తద్వారా చక్కటి ఫలితం కనబడుతుంది.
- సన్నగా తురిమిన బంగాళాదుంప గుజ్జుకు కాస్తంత నిమ్మరసం కలిపి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఈ పేస్ట్‌ను రోజూ సమస్య ఉన్న చోట అప్లై చేసుకొని అరగంట పాటు ఆరనివ్వాలి. ఆపై చల్లటి నీటితో కడిగేసుకుంటే క్రమంఆ సమస్య తగ్గుముఖం పడుతుంది. □

# ఒలింపిక్స్‌లో అమ్మల కోసం నర్సరీ..



ఈసారి ప్యారిస్ ఒలింపిక్స్ లింగ సమానత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. అంటే ఈ క్రీడల్లో పాల్గొనే వారిలో సగం మంది మహిళలే అన్నమాట! మరి, వీరిలో పెళ్లై పిల్లలున్న అమ్మలూ ఉన్నారు. అలాగని వాళ్లు తమ పిల్లల్ని వారాల తరబడి ఇంట్లోనే వదిలిపెట్టి రాలేరు. పిల్లలూ అన్ని రోజులు తల్లిలని వదిలి ఉండలేరు. అలాంటి అథ్లెటిక్ అమ్మల కోసం ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐవోసి)' ఈసారి ప్రత్యేకంగా ఓ నర్సరీని సిద్ధంచేసింది. మరోవైపు పాలిచ్చే తల్లుల కోసం ఇందులోనే సకల సదుపాయాలూ సమకూర్చింది. ఒలింపిక్స్ చరిత్రలో అమ్మల కోసం ఇలా నర్సరీని ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం! దీని వెనుక ఓ మహిళా అథ్లెట్ ఏళ్ల నాటి కృషి దాగుంది.

**ఆమె పోరాట ఫలితమే.....**

ఒలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారురల కోసం.. అక్కడికి దగ్గర్లో ఒలింపిక్ విలేజ్‌ని ఏర్పాటు చేస్తుంటుంది సారి ప్యారిస్ ఒలింపిక్స్‌లోనూ స్టేడియంలకు దగ్గరగా క్రీడాకారుల కోసం వసతి సౌకర్యాలు సమకూర్చింది. అయితే ఇక్కడికి ప్లేయర్స్ తమ కుటుంబ సభ్యులు, వాళ్ల పిల్లల్ని తీసుకురావడం నిషిద్ధం! ఒకవేళ తమతో పాటు తీసుకురావాలనుకుంటే.. విలేజ్ బయటే ప్రైవేట్ హోటల్‌లో వారిని ఉంచి పోటీలకు రావాల్సి ఉంటుంది. ఇలాంటి కఠినమైన ఆంక్షలతో చిన్న పిల్లల తల్లులు పలు ఇబ్బందుల్ని ఎదుర్కొనే వారు. ఇక పాలు తాగే చిన్నారులున్న తల్లుల పరిస్థితి మరింత దయనీయంగా ఉండేది. స్వయంగా ఈ పరిస్థితిని ఎదుర్కొన్న అమెరికన్ మాజీ స్ప్రింటర్ అలిసన్ ఫెలిక్స్.. ఈ నిబంధనల్ని సడలించాలంటూ ఏళ్లుగా పోరాటం చేసింది. 2022లో రిటైరయ్యాక ఐవోసీలోని 'అథెటిక్స్ కమిషన్'లో చేరిన ఆమె.. తన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసింది. ఈనక్రమంలోనే క్రీడల్లో పాల్గొనే అమ్మల గొంతుకై.. సందర్భం వచ్చినప్పుడల్లా వాళ్ల అవసరాల్ని ఐవోసికి విన్నవించుకునేది. అయితే దీనిపై ఇటీవలే దృష్టి సారించిన ఒలింపిక్ కమిటీ ఫెలిక్స్ ప్రతిపాదనల్ని పరిగణనలోకి తీసుకొని.. ఈ సారి తల్లీపిల్లల కోసం ప్యారిస్ ఒలింపిక్ విలేజ్‌లోనే ఓ నర్సరీని ఏర్పాటుచేసింది. ఒలింపిక్స్ చరిత్రలోనే ఇలాంటి నర్సరీని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

**అదెంత కష్టమో నాకు తెలుసు....** ఇద్దరు పిల్లల తల్లైన అలిసన్‌కు స్ప్రింటర్‌గా అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. 20 ప్రపంచ ఛాంపియన్‌షిప్ మెడల్స్ గెలిచిన ఆమె.. 11 ఒలింపిక్ పతకాల్ని తన ఖాతాలో వేసుకుంది. వీటిలో ఏడు స్వర్ణ పతకాలున్నాయి. ఇలా తన ఆటతీరుతో ప్రపంచవ్యాప్త గుర్తింపు సంపాదించుకున్న ఆమె.. 2022లో క్రీడల నుంచి పదవీ విరమణ పొందింది. అయితే గతంలో ఒలింపిక్స్‌లో పాల్గొనే సమయంలో కమిటీ నియమనిబంధనల ప్రకారం తన కూతురిని పోటీలకు తీసుకురాలేక పోయిందామె. ఈ క్రమంలో వారాల తరబడి తన చిన్నారికి దూరంగా ఉండడం మనసుకు ఎంతో కష్టంగా అనిపించేదంటోంది. ప్రతి మహిళకు ఇటు కెరీర్, అటు ఇల్లు పిల్లలు.. రెండూ రెండు కళ్లు. ఒక దాని కోసం మరొకటి త్యాగం చేయలేం. ఒక ఉన్నత స్థాయి క్రీడాకారిణిగా నా కూతురికి దూరంగా ఉంటూ పోటీల్లో పాల్గొనడం ఎంత కష్టమో నాకు తెలుసు! కొన్ని విషయాల్ని ప్రయోగాత్మకంగా ఆచరణలో పెట్టడం సవాలే! అందుకే కొత్తగా తల్లైన క్రీడాకారిణులు, చిన్న పిల్లలున్న మహిళా అథ్లెట్ల సమస్యలపై గళమెత్తా. ఐవోసీ అథెటిక్ కమిషన్‌లో చేరాక ఇలాంటి తల్లులందరి గొంతుకనయ్యా.. అంటోంది ఫెలిక్స్. సాధారణంగా పోటీ అంటే ఒత్తిడితో కూడుకున్నది.. అలాంటిది తమ పిల్లలు దూరంగా ఉన్నారన్న చింతను దూరం చేయడానికే ఈ పోరాటాన్ని కొనసాగించానంటోందామె.



**ఆడుకోవచ్చు.. పాలివ్వచ్చు....** మొత్తానికి ఫెలిక్స్ పోరాటం ఫలించి.. ప్యారిస్ ఒలింపిక్స్ విలేజ్‌లోనే అథ్లెటిక్ మామ్స్ కోసం ప్రత్యేక నర్సరీని ఏర్పాటుచేసింది ఐవోసి. విలేజ్ మధ్యభాగంలోని 'అథ్లెట్ విలేజ్ ప్లాజా'లో కొలువుదీరిన ఈ నర్సరీలో పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక ఆటస్థలాల్ని ఏర్పాటుచేశారు. అలాగే కొత్తగా తల్లైన వారు తమ చిన్నారులకు పాలివ్వడానికి వీలుగా ఆధునిక వసతి సౌకర్యాలతో బ్రెస్ట్‌ఫీడింగ్ రూమ్స్ నిర్మించారు. రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు అందుబాటులో ఉండే ఈ నర్సరీలో తల్లీపిల్లలు సరదాగా గడపచ్చు. తద్వారా తమ చిన్నారుల్ని మిస్సవకుండా.. అనుబంధాన్నీ పెంపొందించుకోవచ్చు. ఇలా కేవలం ఒలింపిక్స్‌లో పాల్గొనే అమ్మలకే కాదు.. ఆ తర్వాత ప్రారంభం కానున్న పారాలింపిక్స్‌లో పాల్గొనే అమ్మలకూ ఈ నర్సరీ సేవలు అందనున్నాయి. ఇలాంటి సౌకర్యాలతో ఇటు తల్లులు తమ చిన్నారుల్ని మిస్సవకుండా, ఒత్తిడికి గురికాకుండా. పోటీల్లో తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం దొరుకుతుందని.. ఐవోసి తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్ష వ్యకమవుతోంది. మరోవైపు ఫెలిక్స్ పోరాటం పైనా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. □

**చెలి చిట్కా**

పలు రకాల గృహోపకరణ వస్తువులను కొంటుంటాం. వీటిలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు వుంటాయి. ఇటువంటి వస్తువులకు గ్యారంటీ కార్డులు తప్పనిసరిగా ఉంటాయి. □

# నిప్పట్టు



**కావలసినవి :** పల్లీలు, శనగపప్పు-అర కప్పు చొప్పున, బియ్యప్పిండి-2 కప్పులు, మైదాపిండి-అర కప్పు, ఉప్మారవ్వ-పావు కప్పు, వేడి నూనె-3 టేబుల్ స్పూన్లు, కారం, ఉప్పు, జీలకర్ర- చెంచా చొప్పున, నువ్వులు-2 చెంచాలు, కరివేపాకు-2 రెబ్బలు, ఇంగువ-చిటికెడు, నూనె-తగినంత.

**తయారీ :** ముందుగా పల్లీలు, శనగ పప్పులను వేయించి..చల్లారాక కచ్చాపచ్చా దంచుకోవలి. ఆ పొడిని ఒక పెద్ద పాత్రలోకి తీసుకుని.. బియ్యప్పిండి, మైదాపిండి, రవ్వ,కొన్ని నీళ్లు,కారం, నువ్వులు, జీలకర్ర, తుంచిన కరివేపాకు, ఇంగువ, ఉప్పు వేసి బాగా కలపాలి. తర్వాత వేడి నూనె వేసి మళ్లీ కలపాలి. మెత్తగా, చేతికి అంటుకోకుండా తయారైన మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. పాలిథిన్ పేపరు మీద ఒత్తుకోవాలి. అన్నీ ఒకే మందంలో సైజులో ఉండేలా చూడాలి. నూనె కాగిన తర్వాత.. నిప్పట్లను రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి. □

# రంగుల మిరియాలు

జలుబు, దగ్గు, జ్వరం వంటివి ఈ కాలంలో సర్వ సాధారణంగా వేధించే సమస్యలు. వాటి బారినపడకుండా చేయడానికి మిరియాలు భలేగా ఉపకరిస్తాయని తెలుసు కదా! అయితే మిరియాలంటే నల్ల మిరియాలు మాత్రమే కాదు వీటిల్లోనూ బోలెడు రకాలుంటాయి. రకాల్నిబట్టి ప్రయోజనాలూ ఉంటాయి. ఏ రకం మిరియాలు ఏ ప్రయోజ నాలు అందిస్తాయో చూద్దాం.



**లాంగ్‌పెప్పర్ :** చూడ్డానికి పొడవుగా ఉంటాయి. ఇవి మనదేశం, నేపాల్, మలేషి యాల్లో ఎక్కువగా పండుతాయి. శ్వాస ఇబ్బందుల్ని తొలగిస్తాయి. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. నెల సరికి ముందు వీటిని ఆహారంలో చేర్చుకుంటే ఆ చికాకుల నంఉచి ఉపశమనం దొరుకుతుంది.



**పింక్ మిరియాలు:** గులాబీరంగులో ఉండే ఈ మిరియాలని సాస్‌ల తయారీలో వాడతారు. సలాడ్లు, కూరలు పూర్తయ్యాక ఫినిసింగ్ టచ్‌గా వాడే ఈ మిరియాలు వంటకానికి అదనపు అందాన్ని తెస్తాయి. రుచిగానూ ఉంటాయి. ఇవి ఉత్తర అమెరికాలో ఎక్కువగా పండుతాయి.




**నల్ల మిరియాలు :** మనం ఎక్కువగా వాడేవి ఇవే. దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి, చర్మం నిగారింపుని సంతరించు కోవడానికీ, చురుగ్గా నిర్ణయాలు తీసుకోవడానికీ ఈ నల్ల మిరియాలు సహకరిస్తాయి. మనం తీసుకున్న ఆహారం నుంచి పోషకాలు గ్రహించే శక్తి ఈ మిరియాలకు ఎక్కువ ఉంటుంది. అందుకే సలాడ్లు, సూపుల్లో మిర్చికి బదులుగా మిరియాలపొడికి ప్రాధాన్యం ఇచ్చి చూడండి. రెట్టింపు ఆరోగ్య ప్రయోజనాలని పొందొచ్చు.



**తెల్ల మిరియాలు :** నల్ల మిరియాలపై ఉండే పొట్టు తొలగించి వీటిని తయారుచేస్తారు. వాటితో పోలిస్తే ఘాటుగా ఉంటాయి. ఎక్కువగా సాస్‌ల తయారీలో ఉపయోగిస్తారు. కొన్ని కూరల్లో నల్లగా కనిపించ కూడదనుకుంటే వీటిని వాడుతుంటారు.

రుచికి రుచి అవే ఆరోగ్యం ప్రయోజనాలు.



**పచ్చ మిరియాలు :** పిందె దశలో ఉండగా మిరియాలని కోసి, నీడపట్టున ఆరబెట్టి.. డీ హైడ్రేట్ చేసి ఈ పచ్చ మిరియాల్ని తయారుచేస్తారు. ఇవి అంత ఘాటుగా ఉండవు కానీ.. ప్రత్యేకమైన సువాసనతో ఉంటాయి. కూర్గ్ వంటి ప్రాంతాల్లో వీటితో పచ్చడి పెడుతుంటారు. చాలా రుచిగా ఉంటుంది. కూరల్లో కారానికి బదులుగా వీటిని వాడటం వల్ల కాయగూర ముక్కలు భిన్నమైన రంగుల్లో కనిపిస్తూ చూడ్డానికి బాగుంటాయి.



**షెజువాన్ పెప్పర్‌కార్న్:** చైనాలో ప్రత్యేమైన ప్రాంతంలో పండే ఈ మిరియాలకి ఘాటు రుచే కాదు ఘాటు వాసన కూడా ఉంటుంది. సలాడ్లు, సాస్‌లలో వాడతారు. □

# ఆషాడంలో మునగాకు తింటే.

ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోవడమే కాదు. మునగాకు తప్పక తింటారు. వర్షాకాలంలో ఈ నియమం పెట్టడానికి, ఇది సంప్రదాయంగా మారడానికి ఆరోగ్య ప్రయోజనాలే ప్రధాన కారణమంటారు పెద్దలు. మరి అవేంటో తెలుసుకుందామా!




❖ వానాకాలంలో బయటి ఉష్ణోగ్రతలు చల్లగా ఉంటాయి. దీంతో అనేక అనారోగ్యాలూ పొంచి ఉంటాయి. అందుకే, వాటితో పోరాడే శక్తినీ, ఒంట్లో వేడినీ పెంచేందుకు మునగాకు తినాలట. వీటిల్లో విటమిన్, ఎ, సిలు ఎక్కువగా ఉండటం వల్ల వ్యాధినిరోధకశక్తి మెరుగవుతుంది.

❖ ఈ ఆకుల్లో పుష్కలంగా దొరికే ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు.. పోషకాలలేమిని తీరుస్తాయి. ముఖ్యంగా ఇందులోని ఐరన్, కాల్షియం రక్తహీనతను తగ్గించి, ఎముకలను దృఢంగా మారుస్తాయి. బాలింతల్లో పాలు పడేలా చేస్తుంది.

❖ మునగ.. రక్తంలోని చక్కెర, కొవ్వుల్ని నియంత్రించి గుండె పనితీరుని సరి చేస్తుంది. గర్భాశయ, అండాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే కణాలను నియంత్రించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది. అలానే, ఫైటో కెమికల్స్, పాలీఫినాల్స్ ఒంట్లోని మలినాలను బయటకు పంపించడంతో పాటు రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ని నిర్మూలిస్తాయి.

❖ బీటా కెరొటిన్ దండిగా ఉండే మునగాకుని తినడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగుపడుతుంది. వీటిల్లోని పీచు ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. పొటాషియం అధిక రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. □

# నలుగురిలో ఇబ్బందిగా ఉందా?



కొన్ని సమస్యల్ని పైకి చెప్పలేం! అలాగని డాక్టర్ దగ్గరకు వెళ్లి చూపించుకొనేంత పెద్ద సమస్య కాదులే అనిపిస్తుంది. కానీ ఆ ఇబ్బంది మాత్రం మనల్ని నిలవనీయదు. మూత్రంపై నియంత్రణ లేకపోవడం ఇటువంటి సమస్య కిందకే వస్తుంది. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే ఈ సమస్య నడివయసు నుంచి మొదలవుతుంది. మరి దీనికి పరిష్కారం ఉందా?

ఈ సమస్యని యూరినరీ ఇన్‌కాంటినెన్స్ అంటారు. దీనికి పరిష్కారంగా ప్రముఖ యూరాలజిస్ట్ జాసన్ కిమ్ చెప్పిన చిట్కాలివి. పెల్విక్ మజిల్ బలహీనంగా ఉండటం వల్ల అతిగా నవ్వినా, వ్యాయామం చేసినా ఇలా మూత్రం లీక్ అవుతూ ఉంటంఉది. అటువంటప్పుడు కెగెల్స్ వ్యాయామం మంచి చిట్కా అంటారు జాసన్. మూత్రాశయ కండరాల్ని వెనక్కిలాగి పెట్టి ఉంచి మూడు సెకన్ల తర్వాత రిలాక్స్ చేయడమే కెగెల్స్ వ్యాయామం. ఇలా వెంటవెంటనే పది, పదిహేను సార్లు చేయాలి. రోజులో ఈ సెట్‌ని రెండుసార్లు చేసినా కండరాలు పూర్వపు స్థితికి వచ్చి మూత్రంపై నియంత్రణ ఉంటుంది. కొందరిలో వాష్‌రూమ్‌కి వెళ్లాలనే ఆలోచన రాగానే వెళ్లిపోతుంటారు. అలాకాకుండా పూర్తిగా అవసరం అనుకున్నప్పుడే వెళ్లాలి. ఇదొకరకంగా బిహేవియరల్ థెరపీ లాంటిదే. అలాగని సుదీర్ఘ సమయం బలవంతంగా ఆపి ఉంచకూడదు. యూరినరీ ఇన్‌కాంటినెన్స్ అనేది తేలిగ్గా తీసుకొనే సమస్యేం కాదు. ఈ సమస్య మిమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టి, ఆందోళన పెంచుతుంటే కచ్చితంగా వైద్యుల్ని కలవాల్సిందే. □

# అన్నమయ్య



నారాయణ సూరి, లక్కమాంబ దంపతులకు వేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో వైశాఖ పూర్ణిమినాడు కడపి జిల్లా తాళ్లపాకలో జన్మించాడు అన్నమయ్య. ఎనిమిదేళ్లకే ఎవరికీ చెప్పకుండా తిరుమలకు బయల్దేరాడు. ఆ యాత్రలో ఆకలిగొన్న అన్నమయ్యకు అలమేలు మంగమ్మ వృద్ధురాలిగా కనిపించి పాయసం అందించింది. తిరుమల చేరి స్వామిని దర్శించుకున్నాక.. అలమేలు మంగమ్మను కీర్తిస్తూ శ్రీ వేంకటేశ్వర శతకం రచించాడు. ఆ మహాక్షేత్రంలోనే ఉంటూ స్వామిని దర్శించుకుంటూ కాలం గడపసాగాడు. అన్నమయ్య ఆచూకీ తెలిసిన తల్లిదండ్రులు తిరుమల వెళ్లి అన్నమయ్యను తాళ్లపాకకు తెచ్చుకోగలిగారు. కానీ ఆయనలో స్వామి ధ్యాస తగ్గలేదు. భార్యవల్ల దారికి వస్తాడని వివాహం చేశారు. ఒకటి కాదు రెండు పెళ్లిళ్లు చేసుకున్నా.. శ్రీ వేంకటేశునిపై అపార భక్తి తగ్గలేదు. కనుకనే.. తిరుమల వెంకన్నను స్వామీ నీకు తిరుమల లడ్డూ కావాలా? అన్నమయ్య పాట కావాలా? అనడిగితే ఆ కోనేటిరాయడు రెండోదే కోరుకుంటాడు. ఆయన పాట స్వామికి అంత ఇష్టం మరి. దక్షిణాదిన పదకవితాశైలి, భజన సంప్రదాయాలకు ఆద్యుడు అన్నమయ్య. తన జీవితకాలంలో వేలాది కీర్తనలు రచించాడు. వియజనగర సామ్రాజ్య ప్రతినిధి అయిన సాళువ నరసింగ రాయలు..తనపై కూడా కీర్తనలు రచించమని కోరగా తిరస్కరించాడు అన్నమయ్య. శ్రీహరిని సుత్తించిన ఈ నోరు మానవమాత్రులను కీర్తించదు అన్నాడు. ఆ మాటలకు ఆగ్రహించిన నరసింగరాయలు అన్నమయ్యను చెరసాలలో బంధించాడు. స్వామి అనుగ్రహంతో రాజుకు జ్ఞానోదయమై అన్నమయ్యను విడుదల చేయడమే కాదు, క్షమించమని ప్రాధేయపడ్డాడు. అన్నమయ్య సంకీర్తనల ప్రవాహం సెలయేరులా ప్రవహించింది. తిరుమల హుండీకి ఎదురుగా ఉన్న రాతి పలకల గదిలో సంకీర్తనల భాండాగారం బయటపడింది. అలా వేలాది అన్నమయ్య కీర్తనలు, మరెన్నో అమూల్య సంకీర్తనల సంపద అందుకోగలిగాం. బ్రహ్మమొక్కటే పరబ్రహ్మ మొక్కటే.. కీర్తనలో సమాజంలోని అసమానతలను చీల్చి చెండాడాడు అన్నమయ్య నిండార రాజు నిదురించే నిద్రయు ఒక్కటే. అంటూ రాజు, బంటులకు తేడా ఏముందని ప్రశ్నించాడు. ఏనుగు మీద అయినా, శునకం మీద అయినా సూర్యకిరణాలు ఒకేరీతిలో పడతాయి అన్నాడు. పంచభూతాలకు లేని ఈ పట్టింపులు నీకెందుకు? అంటూ ఆనాడే చురక పెట్టాడాయన. అన్నమయ్య పరమ భక్తుడే కాదు గొప్ప సంఘసంస్కర్త ఆధ్యాత్మిక విప్లవ చైతన్యమూర్తి. □

ఆధ్యాత్మికం

# పిల్లలను కొట్టడమే మార్గమా?

చిన్నారులు చెప్పిన పని చేయకపోతే చాలు.. మనకు కోసం వచ్చేస్తుంది. దీంతో ఓ దెబ్బ వేస్తాం. అప్పుడు భయం కొద్దీ మాట వినేస్తారు. మనమూ శాంతిస్తాం. కానీ దీనివల్ల పిల్లలు దూరమవుతారంటూన్నరు నిపుణులు.. ఎందుకంటే.. దెబ్బ కొట్టగానే పిల్లలను బాధించేది దాని తాలూకూ నొప్పికాదు. అమ్మానాన్నలు ప్రేమించరు అన్న భయమే. దీంతో నచ్చకపోయినా ఆ క్షణం మాట వింటారు. అది చూసి దారికి వచ్చారని మనం అనుకుంటాం. ఇక, ఎప్పుడు కోపం కట్టలు తెంచుకున్నా దండనే దివ్యౌషధం అని భావిస్తాం. కానీ అది ఆ చిన్న మనసులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దాంతో వాళ్లు తమ ఇష్టాలను పక్కనపెట్టి, ఏపనా చేస్తున్నా అమ్మానాన్నలకు నచ్చుతుందా అని ఆలోచిస్తుంటారు. ఇలా చేస్తుంటే క్రమంగా వారిలోని సృజనాత్మకత దెబ్బతింటుంది. సున్నిత మనస్కులుగా తయారవుతారు. ఇది ఒక కోణం కొందరైతే దెబ్బలు తినీ తినీ



వాళ్లల్లో ద్వేషం నిండుతుంది. మనకు నచ్చనిదే చేసి, మన కోపంలో వారు ఆనందాన్ని వెతుక్కుంటారు లేదా మరింత మొండిగా తయారవుతారు. ఇంకొందరైతే వాళ్ల ఆలోచనలు, బాధ, సంతోషం.. దేన్నీ తల్లిదండ్రులు అర్థం చేసుకోరన్న భావనకి వచ్చేస్తారు. దాంతో క్రమంగా మనకు దూరమవుతారు. అలాగని వాళ్లేం చేసినా ఊరుకోవాలా.. అంటారా? అక్కర్లేదు.. సున్నితంగా మాట్లాడుతూనే సూటిగా చెప్పండి. వాళ్లలా చేయడం వల్ల ఇతరులు ఎలా ఇబ్బంది పడతారో వివరించండి. చాలాసార్లు ఎందుకు చేయకూడదు అనేది వాళ్లకి తెలియదు. మనమూ చెప్పే ప్రయత్నం చేయం. కాబట్టే వద్దన్నా చేస్తారు. చిన్నవయసు, అంతకాన్న సున్నితమైన మనసులు వాళ్లవి. మీరు కొట్టేది ఒక్క దెబ్బే కానీ, మనసుకి పెద్ద గాయమే చేస్తుంది. అందుకే, మనమే కోపాన్ని అదుపు చేసుకుని పరిస్థితికి అనుగుణంగా వారికి నచ్చజెప్పాలి. ప్రయత్నిస్తే మార్పు సాధ్యమే. □



# భారత్‌కు మరో పతకం

## మనూ స్టన్నింగ్ షో

### మనూ-సరబ్‌జోత్ జోడీకి కాంస్యం

### ఒకే ఒలింపిక్స్‌లో 2 మెడల్స్‌తో రికార్డు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లోపతకాల వేటలో భాగంగా భారత్ ఖాతలో మరో కాంస్య పతకం జమ అయింది. పారిస్ ఒలిపిక్స్-2024లో ఇండియా రెండో మెడల్ కొట్టింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో మంగళవారం జరిగిన ఆటలో భారత్‌కు కాంస్య పతకం లభించింది. షూటర్ మనూ భాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీ ఖాతాలో మెడల్ పడింది. మిక్స్‌డ్ టీమ్‌లో మనూతో పాటు, సరబ్‌జోత్ జోడీ దక్షిణ కొరియా జంటపై మేటి ఆటను ప్రదర్శించింది. మనూ జోడీ ఆరంభంలో తడబడ్డా, రెండో సిరీస్ నుండి అద్భుత ఆటను ప్రదర్శించారు. దాదాపు ప్రతీ రౌండ్‌లోనూ ఆధిపత్యాన్ని చాటారు వాస్తవానికి దక్షిణ కొరియా చాలా బలమైన ప్రత్యర్థి అయినా మనూ జోడీ ప్రతీ రౌండ్‌లోనూ కీలకైన పాయింట్లను సాధించారు. 16-10 పాయింట్లతో మనూ భాకర్ టీమ్ కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఇప్పటికే ఇదే ఒలింపిక్స్‌లో మహిళల సింగిల్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో 22 ఏళ్ల మనూ బాకర్ ఇప్పటికే ఒక కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

**ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన రికార్డు**

భారత్ షూటర్ మనూ భాకర్ స్వాతంత్ర్యయం తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే మను కన్నా ముందు సింగిల్ ఎడిషన్‌లోనే రెండు ఒలింపిక్స్ పతకాలు సాధించిన తొలి భారత్ అథ్లెట్ నార్మన్ ప్రిచార్డ్. ఆయన 1900 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఆ సమయంలో ఇండియాలో బ్రిటీష్ కొలోనియల్ రూల్ ఉండేది.

అప్పుడు ఆయన 200 మీటర్లు, 200 మీటర్ల హర్డిల్స్‌లో రెండు రజత పతకాలను ముద్దాడాదు. అయితే ఆయన సాధించిన మెడల్స్‌ను భారత్ ఖాతాలోనే లెక్కించారు. అలా ఆయన ఒకే ఎడిషనల్ రెండు ఒలింపిక్ మెడల్స్ సాధించిన తొలి భారత్ అథ్లెట్‌గా నిలిచారు. ఇక మహిళల విభాగంలో రెండు మెడల్స్‌ను యూకెకు చెందిన ఫిగల్ స్కేటర్ మాడ్జ్ సీయర్స్ రికార్డు కెక్కారు. ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి మహిళగా నిలిచింది. 1908లో జరిగిన లండన్ ఒలింపిక్స్‌లో ఈమె మహిళల ఫిగర్ స్కేటింగ్‌లోనూ బ్రాంజ్ మెడల్‌ను అందుకుంది.

# ఒలింపిక్స్‌లో అదరగొడుతున్న భారత్ అథ్లెట్లు

**హాకీలో కొనసాగుతున్న విజయపరంపర**

**బ్యాడ్మింటన్‌లో ఫైనల్స్‌కు చేరిన జోడీ**

**టేబుల టెన్నిస్‌లోనూ దూసుకుపోతున్న మనిక**

**రోవర్‌లో టోర్నీ నుండి వైదొలగిన బాల్‌రాజ్**



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరిన్ని పతకాలు దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. మంగళవారం జరిగిన షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మను బాకర్, సరబ్జ్యోతి సింగ్ జట్టు కాంస్య పతాకంతో మువ్వన్నెల జెండాను రెపరెప లాడించగా, మరోవైపు భారత్ హాకీ టీమ్, బ్యాడ్మింటన్ మెన్స్ డబుల్స్, టేబుల్ టెన్నిస్‌లో భారత్ అథ్లెట్లు దూసుకుపోతున్నారు. అయితే ఇదే సమయంలో రోవింగ్‌లో బల్‌రాజ్ పన్వర్ గటి ప్రయత్నం చేసినా ఒలింపిక్స్ నుండి వైదొలగక తప్ప లేదు. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ హాకీ టీమ్ అదరగొడుతోంది. న్యూజిలాండ్‌పై విజయంతో టోర్నీని ప్రారంభించిన భారత్ మంగళవారం ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హర్మన్‌ప్రీత్ సేన మ్యాచ్‌లో ఏరియల్స్‌ను అద్భుతంగా ఉపయోగించుకుంది. షార్ట్ పాసెస్‌పైనే ఎక్కువ ఆధారపడింది. వేగంగా పాస్‌లు చేస్తూ ప్రత్యర్థులను సులువగానే ట్రాప్ చేశారు. ఐర్లాండ్ కొన్నిసార్లు ఎదరు దాడి చేసినా, కానీ ఏదీ గోల్ సాధించేంత ప్రమాదకరంగా లేవు. 11వ నిముషంలో పెనాల్టీ స్ట్రోక్ ద్వారా భారత్‌కు తొలి గోల్ వచ్చింది. అలాగే మరొకటి 19వ నిముషంలో పెనాల్టీ కార్నర్ నుండి వచ్చింది. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను బురిడీ కొట్టిస్తూ 2 గోల్స్ సాధించారు. తద్వారా 2-0 తేడాతో విజం సాధించి గ్రూప్-బి నుండి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అంతకు ముందు భారత్ తమ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 3-2తో విజయం సాధించింది. అనంతరం అర్జెంటీనాతో జరిగిన తమ రెండో మ్యాచ్‌ను 1-1తో డ్రాగా ముగించారు.

**బ్యాడ్మింటన్‌లో ఫైనల్స్‌కు భారత్ జోడీ**

బ్యాడ్మింటన్ మెన్స్ డబుల్స్ గ్రూప్ స్టేజిలో భారత్ షట్లర్లు తమ విశ్వరూపాన్ని చూపుతున్నారు. ఇందులో భాగంగా సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ జోడీ ప్రత్యర్థులపై విరుచుకు పడుతున్నారు. ప్రత్యర్థి జట్టును ఉక్కిరిబిక్కిరి చేస్తూ గందరగోళానికి గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాత్విక్, చిరాగ్ జోడీ బ్యాడ్మింటన్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో దాదాపు చోటు సంపాదించింది.

**ఒలింపిక్స్‌లో కొత్త చరిత్రను లిచంచిన మనిక**

భారత్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనిక బాత్రా అద్భుత ప్రదర్శనతో దూసుకు పోతోంది. అన్నా హార్సీపై విజయంతో ఆరంభించిన మనికా మహిళల సింగిల్స్ టేబుల్ టెన్నిస్ మ్యాచ్‌లో మూడో రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ 18వ ర్యాంకర్ ప్రతికా పవాడేపై గెలుపు సాధించింది. దీంతో మనిక బాత్రా ప్రీక్వార్టర్స్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. దీంతో పాటు ఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. అత్యుత్తమ పోటీకి సాక్షిగా నిలిచిన ఈ మ్యాచ్‌లో 11-9 స్కోరుతో మనికా తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో భారత్ స్టార్ పూర్తి నియంత్రణ సాధించి 11-6తో సులభంగా గెలిచింది. మూడో సెట్‌లో ప్రీతికా పవాడే నుండి మంచి గట్టి పోరాటం ఎదురైంది. అయితే 11-9 స్కోరుతో మనిక సెట్‌ను సాధించింది. అలాగే చివరి సెట్‌లో ప్రితిక 7 పాయింట్లు సాధించగా, భారత్ స్టార్ 11 పాయింట్లు సాధించి గెలుపొందింది. దీంతో మనికా 4-0తో విజయం సాధిం ప్రిక్వార్టర్స్ ఫైనల్ రౌండ్‌లోకి ప్రవేశించింది. దీంతో ఒలింపిక్ క్రీడల చరిత్రలో సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన తొలి భారతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిగా మనికా నిలిచింది.

**క్వార్టర్స్‌లో నిష్క్రమించిన రోవర్ బాల్‌రాజ్**

రోవింగ్‌లో బాల్‌రాజ్ పన్వర్ మాత్రం నిరాశ పరిచాడు. పారిస్ వేదికగా హోరాహోరీగా జరిగిన క్వార్టర్స్ ఫైనల్స్ పోటీల్లో బాల్‌రాజ్ 5వ స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో తొలి రౌండ్ నుండి అద్భుతంగా రాణించిన బాల్‌రాజ్ భారీ అంచనాలతో క్వార్టర్స్‌లో పోటీ పడ్డాడు. అయితే శక్తినంతా కూడదీసికొని మరీ ప్రయత్నించినా సరే బెర్త్ సాధించ లేకపోయాడు. ఈ పోటీలో 7:05.10 నిముషాల్లో రేసు పూర్తి చేసి క్వార్టర్స్‌లోనే నిష్క్రమించాడు. దాంతో ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్‌లో అడుగు పెట్టిన తొలి రోవర్‌గా రికార్డును కొద్దిలో మిస్ అయ్యాడు. క్వార్టర్స్‌లో ప్రతీ గ్రూప్ నుండి టాప్-3లో నిలిచిన వాళ్లు సెమీస్‌కు అర్హత సాధించారు.



# ఆసియా కప్ టోర్నీకి ప్లాన్

### ఈ సారి భారత్ ఆతిథ్యం

**ఢిల్లీ:** ఆసియాకప్-2025టోర్నీలో మార్పులు, చేర్పులు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండగా, ఈ సారి టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈమేరకుదీనికి సంబంధించిన షెడ్యూల్‌ను రూపొందించే పనిలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిమగ్న మైంది. గతంలోనూ 2016, 2022లలోన రెండు సార్లు నిర్వహించిన ఆసియా కప్ టోర్నమెంట్‌ను టీ20 ఫార్మాట్‌లోనే జరిగింది. అయితే గత ఏడాది 2023లో మాత్రం వన్డే ఫార్మాట్‌లో జరిగింది. ఆ ఎడిషన్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈసారి కూడాటీ20 ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. అయితే ఆసియా కప్-2027 మాత్రం మళ్లీ వన్డే ఫార్మాట్‌లోకే మారిపోనుంది. ఆ ఏడాది ఎడిషన్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక వచ్చే 2025 ఆసియా కప్ టోర్నీలో ఆరు జట్లుపాల్గొననున్నాయి. భారత్‌తోసహా,పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ నేరుగా అర్హత సాధిస్తాయి. ఇక ఆరో జట్టు క్వాలిఫయర్ రౌండ్ ద్వారా ఎంపిక అవుతుంది. ఇందులో నేపాల్, హాంకాంగ్, యునైటెడ్ అరబిక్ఎమిరేట్స్ మధ్యలో క్వాలిఫయర్ రౌండ్ ఉండనుంది. ఇక ఏసీసీ, వచ్చే ఎడిషన్ కోసం స్పాన్సర్లు, బ్రాడ్ కాస్టర్ పార్టనర్లను ఇప్పటికే అహ్వానించింది. కాగా మ్యాచ్‌ల నిర్వహణ కోసం స్టేడియాలపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఓ క్లారిటీ ఇస్తే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అందుకు తగినట్లుగా ఆసియా కప్ షెడ్యూల్‌ను ప్లాన్ చేయనుంది. ఇక వచ్చే ఏడాది టీమిండియా వరుస షెడ్యూల్‌తో బిజీగా ఉండనుంది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్, ఫిబ్రవరి, మార్చిలో ఛాంపియన్స్‌ట్రోఫీ, ఆ తర్వాత ఏప్రిల్, మే నెలలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఉండనుంది. మరోపక్క టీమిండియా జూన్, అగస్టులో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది తర్వాత సెప్టెంబరులో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఉంది. వీటన్నింటి దృష్ట్యా ఆసియా కప్-2025ను అక్టోబరు నెలలో నిర్వహించేందుకు క్రికెట్ కౌన్సిల్ ఏర్పాట్లు చేస్తోంది.

# రికార్డుల వర్షంతో రెచ్చిపోయిన ట్రావిస్

### సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ప్లేయర్‌గా గుర్తింపు

**ఢిల్లీ:** టీ20 క్రికెట్ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ట్రావిస్ హెడ్ సరికొత్త రికార్డు సృష్టించాడు. అదికూడా బ్యాక్‌టుబ్యాక్ 5అర్థ సెంచరీలు చేయడం విశేషం. అయితే ఈ రికార్డుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది భారత్ క్రికెటర్ కావడం విశేషం. పైగా కావ్య మారన్ సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అమెరికాలో తాజాగా జరిగిన మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ వరుసగా 5 అర్థ సెంచరీలు సాధించి కొత్త చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ తరపున ఆడిన హెడ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 బంతుల్లో 54 పరుగులు చేసిన ట్రావిస్ హెడ్, ఆ తర్వాత ఎంఐ న్యూయార్క్‌తో జరిగిన మ్యాచ్‌లో 33 బంతుల్లో 54 పరుగులు చేశాడు. టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 22 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అలాగే శాన్ ఫ్రాన్సిస్కోయూనికార్న్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 56,77పరుగులు చేశాడు. దీంతో వరుసగా 5 ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు గతంలో ఈ ఘనత సాధించిన ఆటగాడిగా డేవిడ్‌వార్నర్ నిలిచాడు. ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2019 లో డేవిడ్ వార్నర్ వరుసగా 5 అర్థ సెంచరీలు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన వార్నర్ పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లతో జరిగిన మ్యాచ్‌లలో హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు అమెరికన్ టీ 20 లీగ్‌లో ట్రావిస్ హెడ్, డేవిడ్ వార్నర్‌ల పేరిట వరుసగా 5 అర్థ సెంచరీల ప్రత్యేక రికార్డును సమం చేశాడు. దీంతో ఈ ఘనత సాధించిన 2వ ఆస్ట్రేలియన్‌గా నిలిచాడు.

# పెట్టుబడులకు మద్దతిచ్చే ప్రసక్తే లేదు

### పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, జూలై 30:** పొరుగు దేశం నుంచి పెట్టుబడుల విషయంలో కేంద్రం తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. ఆ దేశం నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో పునరాలోచించే ఉద్దేశమేదీ లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. బడ్జెట్‌కు ముందు ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల గురించి ప్రస్తావించిన నేపథ్యంలో గోయల్ ఈ విధంగా స్పందించారు. ఆర్థిక సర్వే తన కొత్త ఆలోచనలను, సొంత అభిప్రాయాలను ప్రస్తావిస్తుందని పేర్కొన్నారు. దానికి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టుబడబోదని, చైనా పెట్టుబడులను ప్రోత్సహించే ఆలోచన లేదని మంత్రి వెల్లడించారు. గల్వాన్ లోయలో 2020లో భారత్-చైనా సైనికుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ కారణంగా ఆ దేశంతో సంబంధాలుక్షీణించాయి. దీంతో టిక్‌టాక్, వియ్‌చాట్ వంటి 200 యాప్‌లను భారత్ నిషేధించింది. ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బివైడి నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలనూ భారత్ తిరస్కరించింది. ఆ దేశం నుంచి ఎఫ్‌డిఐ నిబంధనలనూ కఠినతరం చేసింది. చైనాతో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డిఐలకు ప్రభుత్వ అనుమతిని తప్పనిసరి చేసింది. ఈ క్రమంలోనే ఎంజి మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ 38 శాతం వాటా కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఓ వైపు చైనాతో ఘర్షణపూరిత వాతావరణం ఉన్నా, భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి చైనానే. 2023-24 ఆర్థికసంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విలువ



118.4 బిలియన్ డాలర్లు కావడం విశేషం. ఇందులో దిగుమతుల విలువ సుమారు 101.7 బిలియన్ డాలర్లు. దీంతో రోజురోజుకూ ఆ దేశంతో వాణిజ్య లోటు పెరుగుతూ వస్తోంది. ఇదే అంశాన్ని ఆర్థిక సర్వే ప్రస్తావించింది. అయితే సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీల తయారీ విషయాల్లో చైనా పెట్టుబడి నిబంధనలను ప్రభుత్వం సరళీకరించొచ్చంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పీయూష్ గోయల్ తన స్పందనను తెలియ చేయడం విశేషం.


# అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ



**ముంబై, జూలై 30:** దేశీయ స్టాక్ మార్కెట్లలో దాదాపు దశాబ్ద కాలం తర్వాత తిరిగి లైమ్ లైట్‌లోకి వచ్చిన అనిల్‌అంబానీ తన సోదరుడితో సమానంగా సంపద ఉన్న స్థాయి నుంచి దివాలా స్థాయికి చేరుకున్నారు. వాస్తవానికిఆయన పెట్టిన కంపెనీలకు చెందిన రంగాలు ప్రస్తుతం దేశంలో ప్రధానరంగాలుగా మారాయి. అయితే భారీఅప్పులు కంపెనీలకు చేటు చేశాయి. ఈ క్రమంలో అనిల్ వ్యాపారాలు ప్రస్తుతం వరకు కొనసాగి ఉంటే అదానీ స్థానంలో ఉండేవారేమో. అయితే అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు గత కొన్ని రోజులుగా భారీ పతనం తర్వాత బుల్ ర్యాలీలో చేరాయి. దీంతో షేర్ ధర మళ్లీ రూ.200 మార్కును దాటింది. మంగళవారం ఇంట్రాడేలో స్టాక్ 3 శాతం పెరిగి రూ.205.70 స్థాయిలకు చేరింది. గడచిన నాలుగేళ్లలో స్టాక్‌తన పెట్టుబడిదారులకు ఏకంగా 2100 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించింది. ఈ క్రమంలో స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.308 వద్ద ఉండగా, కనిష్ట ధర రూ.143.70గా ఉంది. స్టాక్ ధర జనవరి 4, 2008లో అత్యధికంగా రూ.2510.35 వద్ద ఉంది. అక్కడి నుంచి అనిల్ అంబానీ స్టాక్ 99శాతం పడిపోయి మార్చి 27, 2020 లో రూ.9.20కి పడిపోయింది. ఇక మూడేళ్ల కాలాన్ని పరిశీలిస్తే, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు 167శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. జులై 30, 2021న అనిల్ అంబానీకి చెందిన కంపెనీ షేర్లు రూ.76.45 రేటు నుంచి జులై 30, 2024న కంపెనీ షేర్లు రూ.205.70 పెరిగాయి. 2024లో కంపెనీషేర్ల ధర జూన్‌5న కనిష్టమైనరూ.143.70కి దిగజారింది. అక్కడి నుంచి తిరిగి బుల్స్ జోరులో చేరిన రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ షేర్లు దాదాపు 40శాతానికిపైగా ఎగబాకాయి. అలాగే 6 నెలల కాలంలో స్టాక్ దాదాపు 12శాతం పడిపోయాయి. మంగళవారం ఎన్ఎస్‌ఇలోస్టాక్‌ధర ఒక్కోటి రూ.202 వద్దకొనసాగింది. ప్రస్తుతంకంపెనీ మార్కెట్ విలువ రూ. 7,984గా ఉంది.

# ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మా ఐపిఒ షురూ..

**ముంబై, జులై 30:** ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపిఒ ప్రారంభమైంది. ఆగస్టు 1 వరకు ఇన్వెస్టర్లు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒ షేరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. రూ.680 కోట్ల విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచింది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని పేర్కొంది. పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేశాయి. ఐపిఒ పరిమాణంలో



75శాతం అర్హత గత సంస్థాగత ఇన్వెస్టర్లు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లు, మిగిలిన 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇన్వెస్టర్లు రూ.14,938తో కనీసం 22 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, యాంబిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కంపెనీ ఐపిఒకి లీడ్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా ఫ్లాట్‌గానే ముగిసాయి. గరిష్టాల వద్ద మరోసారి అమ్మకాల ఒత్తిడి ఎదురవడంతో ఉదయం లాభాల్లోకి వెళ్లిన సూచీలు, స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు దీనికి తోడయ్యాయి. ముఖ్యంగా అమెరికా ఫెడ్ సమావేశం వేళ వడ్డీరేట్లపై ఫెడ్ ఏం నిర్ణయం తీసుకుంటుదనేది అంతర్జాతీయ మార్కెట్లు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ సారికి వడ్డీరేట్లలో కోత ఉండకపోవచ్చన్నది మార్కెట్ విశ్లేషకుల అంచనా. చివరికి సెన్సెక్స్ 99.56 పాయింట్లు పెరిగి 81,45540 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 21.20 పాయింట్లు పెరిగి 24,857.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో చమురు ధర కాస్త దిగొచ్చింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 79.73 డాలర్లు పలుకుతోంది. బంగారం ఔన్సు 2388 డాలర్ల వద్ద ట్రేడయింది.



## వాణిజ్యం


# ఇన్వెస్టర్ల ప్రశ్నలకు సెబి ఎఐతో జవాబులు

**ముంబై, జులై 30:** దేశంలో రిటైల్ ఇన్వెస్టర్ల పార్టిసిపేషన్ పెరుగుతున్న వేళ దానికి తగినట్లుగా వారి కోసం మార్కెట్ రెగ్యులేటర్ సాంకేతికతను ప్రవేశపెడుతోంది. ప్రజలకు ఉండే అనేక అనుమానాలను నివృత్తి చేసేందుకు తాజాగా ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకుంది. వివరాల్లోకి వెళితే మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) పెట్టుబడిదారుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌బాట్ ప్లాట్‌పామ్ 'సేవా'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన బీటా వెర్షన్ ఇటీవలే ప్రారంభించబడింది. ఇన్వెస్టర్ల భద్రత ను దృష్టిలో పెట్టుకుని దీనిని సెబి రూపొందించింది. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు తమకు ఉన్న అనుమానాలు, ప్రశ్నలకు ఈ చాట్‌బాట్ సమాధానాలను క్షణాల్లో అందిస్తోంది. మోసాల గురించి నివేదించడం, వాటా పరిష్కారాలకు సంబంధించిన ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ ఇన్వెస్టర్లకు తన సమాధానాల ద్వారా గైడ్ చేయనుంది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన 'సేవా' చాట్‌బాట్‌ను వినియోగదారులు సెబి వెబ్‌సైట్‌లో ఉపయోగించవచ్చు. సెబి జూన్‌లో సారథి యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్‌లో ఫైనాన్షియల్ కాలిక్యులేటర్ కూడా ఉంది. వీటిలో కెవైసి విధానాలు, మ్యూచువల్ ఫండ్స్, ఇటిఎఫ్‌లు, స్టాక్ మార్కెట్‌లో షేర్ల కొనుగోలు అమ్మకం, పెట్టుబడిదారుల ఫిర్యాదలు పరిష్కార విధానం, ఆన్‌లైన్ వివాద పరిష్కారం మొదలైనవి ఉన్నాయి. అలాగే ఇన్వెస్టర్లకు పర్సనల్ ఫైనాన్స్ ప్లానింగ్‌లో సహాయంచేయడానికిరూపొందించబడిన యాప్‌లో అనేక విడియోలు కూడా అందుబాటులో ఉన్నాయి.



# విస్తారా ఉద్యోగులకు వీఆర్ఎస్

**న్యూఢిల్లీ, జులై 30:** టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్ లైన్స్ జాయింట్ వెంచర్‌అయిన విస్తారా విమానయాన సంస్థ ఉద్యోగులకు వాలెంటరీ రిటైర్మెంట్ స్కీమ్‌ను (వీఆర్ఎస్) ప్రకటించింది. దీంతో పాటు వాలెంటరీ సెపరేషన్ స్కీమ్‌నూ తీసుకొచ్చింది. నాన్ ఫ్లయింగ్ స్టాఫ్‌కు దీన్ని వర్తింపచేయనుంది. ఎయిరిండియాతో విలీనం వేళ ఈ స్కీమ్‌లను ప్రకటించడం విశేషం. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 23 వరకు ఉద్యోగులకు అవ కాశం ఇచ్చింది. విస్తారాలో పర్మి నెంట్, కాంట్రాక్ట్ ఉద్యో గులు కలుపుకొని 6,500 మంది వరకు ఉంటా రు. వీరిలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న నాన్ ఫ్లయింగ్ పర్మినెంట్ స్టాఫ్‌కు వీఆర్ఎస్‌ను ప్రకటించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బందిని మినహాయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై విస్తారా అధికారికంగా స్పందించలేదు. విలీనంవేళ ఎయిరిండియా ఈ నెలలోనే ఈతరహా వీఆర్ఎస్‌ను ప్రకటించగా, తాజాగా విస్తారా కూడా ఈ స్కీమ్‌ను ప్రకటించడం విశేషం. ఎయిరిండియా, విస్తారాలో కలిపి 23 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ రెండు సంస్థల విలీనం సుమారు 600 మంది నాన్ ఫ్లయింగ్‌స్టాఫ్‌పై ప్రభావం పడనుందని తెలుస్తోంది. ఇలా ఉద్యోగం కోల్పోయిన వారికి ఎయిరిండియా గ్రూప్, టాటా కంపెనీల్లో ఉద్యోగా వకాశాలు కల్పిస్తారు. మరో వైపు విలీనం అనంతరం ఎయిరిండియా అతిపెద్ద విమానయాన సంస్థగా అవతరించనుంది. అందులో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు 25.1 శాతం వాటా దఖలుపడనుంది. ఇప్పటికే ఈ విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.